సూర్య
18వ వసంతంలోకి ...
www.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
గురువారం | 14 ఆగస్టు 2025 | విజయవాడ
సంపుటి 18 | సంచిక 294
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం శ్రావణ మాసం బహుల పంచమి ఉ.6.10 వరకు, షష్ఠి తె.3.48 వరకు వర్జ్యం లేదు
రాహుకాలం ఉ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.58 నుంచి 10.49 వరకు తిరిగి మ.3.04 నుంచి 3.55 వరకు

## వాణిజ్య ఉద్రిక్తతల వేళ
# అమెరికాకు మోడీ!

● ట్రంప్‌తో మోడి భేటీ అయ్యే అవకాశం ● షెడ్యూల్‌ను అధికారికంగా ఫిక్స్ చేయించేందుకు భారత విదేశాంగ శాఖ కసరత్తు ● సెప్టెంబర్ 26న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ప్రసంగించనున్న ప్రధాని ● అక్టోబరులో భారత్‌లో జరిగే క్వాడ్ సదస్సుకు ట్రంప్‌ను ఆహ్వానించే ఆస్కారం ● భారత్ - అమెరికా మధ్య జరగాల్సిన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం ఉండే చాన్స్

ఒకవైపు అమెరికా – భారత్ నడుమ వాణిజ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. మరోవైపు పాకిస్థాన్‌కు అనుకూలంగా అమెరికా వరుస నిర్ణయాలు తీసుకుంటోంది. ఇంకొక వైపు పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ అమెరికా గడ్డపై నుంచి భారత్కు అణు హెచ్చరికలు చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో సెప్టెంబరు చివరి వారంలో అమెరికా పర్యటనకు భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ వెళ్తారని తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు మొదలైనట్లు సమాచారం.


6 లో

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు


5 లో

● 8 ఏళ్ల కనిష్ఠానికి రిటైల్ ద్రవ్యోల్బణం ● సెన్సెక్స్, నిఫ్టీ లాభాల జోరు ● పడిపోయిన రిటైల్ ద్రవ్యోల్బణం ● 304 పాయింట్లు లాభపడిన సెన్సెక్స్, 132 పాయింట్లు పెరిగిన నిఫ్టీ

## బిహార్ బీజేపీ నేతలందరికీ రెండు ఓట్లు


6 లో

● కాషాయ పార్టీతో ఈసీ కుమ్మక్కు ● ఇద్దరూ కలిసి ఓటరు జాబితాల తారుమారు ● ఈసీపై ఆర్జేడీ నాయకుడు తేజస్వి సంచలన వ్యాఖ్యలు

కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ)పై రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) అగ్రనేత తేజస్వి యాదవ్ మరోసారి సంచలన ఆరోపణలు చేశారు.

## హైకోర్టు నూతన న్యాయమూర్తుల ప్రమాణం

రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానంలో నలుగురు అదనపు న్యాయ మూర్తులు న్యాయమూర్తులుగా ప్రమాణం చేశారు. రాష్ట్ర హైకోర్టులో ఇప్పటి వరకూ అదనపు న్యాయమూర్తులుగా పని చేస్తున్న జస్టిస్ హరినాథ్ నూనెపల్లి, జస్టిస్ కిరణ్మయి మండవ (కిరణ్మయి కనపర్తి),జస్టిస్ సుమతి జగడం,జస్టిస్ న్యాపతి విజయ్ లను న్యాయమూర్తులుగా నియమిస్తూ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆదేశాలు జారీ చేశారు.


2 లో

## గ్రీన్ ఎనర్జీ కారిడార్‌గా
# ఆంధ్రప్రదేశ్

● విద్యుత్ రంగంలో స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు ● రెన్యువబుల్ ఎనర్జీలో వ్యయం తగ్గింపే కీలకం ● వినియోగదారులపై టారిఫ్ భారం లేకుండా ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలు ● విద్యుత్ సరఫరా, పెట్టుబడులు, ఛార్జీల భారం తగ్గింపు తదితర అంశాలపై సీఎం చంద్రబాబు సమీక్ష

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. బుధవారం సీఎం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ సమీక్షకు మంత్రులు వంగలపూడి అనిత, నిమ్మల రామానాయుడు, సీఎస్ విజయానంద్ తదితరులు హాజరయ్యారు.


2 లో

## ఇకపై ఒక్క రోజులోనే వీసా జారీ

● అక్రమ వలసదారుల పర్యవేక్షణపై ప్రత్యేక దృష్టి ● విదేశీ విభాగం ఉన్నతాధికారులతో కేంద్ర హోమ్‌శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సమావేశం ● వీసా విధానం సులభతరం, అక్రమ వలసదారుల నియంత్రణపై సమీక్ష



6 లో

ఇప్పటి వరకు వీసా జారీ చేయడానికి కొన్ని వారాల సమయం పట్టేది. అన్ని పత్రాలు సమర్పిస్తే ఇకపై ఒక్క రోజులోనే వీసాను పొందే అవకాశాన్ని కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం నిబంధనల్లో వెసులు బాటు తీసుకొచ్చింది. విదేశీయులపై పర్యవేక్షణను మరింత బలోపేతం చేసేందుకు డిస్ట్రిక్ట్ పోలీస్ మాడ్యూల్, ఫారినర్స్ ఐడెంటిఫికేషన్ పోర్టల్ అనే రెండు కొత్త పోర్టల్స్ ను ప్రారంభించింది.

## యూపీలో ఊపందుకున్న కుల రాజకీయాలు

● 40 మంది ఠాకూర్ ఎమ్మెల్యేల సమావేశం ● ఇందులో అధికార, ప్రతిపక్ష నేతలుండటం గమనార్హం

## రాజకీయ అక్కసుతోనే తెలంగాణకు అన్యాయం


3 లో

పారిశ్రామికాభివృద్ధిలో ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలుస్తున్న తెలంగాణకు రాజకీయ అక్కసుతోనే కేంద్రం అన్యాయం చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. సెమీకండక్టర్ ప్రాజెక్టు కేటాయింపులో వివక్ష చూపించి, రాష్ట్రంపై సవతి తల్లి ప్రేమను చూపిస్తుందంటూ బుధవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో మండిపడ్డారు.

సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్

## పర్యావరణాన్ని రక్షించే ప్రతిపాదనతో రండి

● తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీం ధర్మాసనం సూచన ● కంచ గచ్చిబౌలి భూములపై సుప్రీంలో విచారణ ● అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదన్న చీఫ్ జస్టిస్ ● ఆరు వారాలకు కేసు వాయిదా


3 లో

కంచ గచ్చిబౌలి అడవుల నరికివేతపై సుప్రీం కోర్టులో విచారణ. సెంట్రల్ యూనివర్సిటీ భూముల్లో అడవుల నరికివేతను సుమోటోగా విచారించిన సుప్రీం కోర్ట్. పర్యావరణాన్ని, వన్య ప్రాణులను రక్షించేలా ప్రతిపాదనలు రెడీ చెయ్యాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించారు. గతంలో కంచ గచ్చిబౌలి వ్యవహారంలో సుప్రీం కోర్ట్ కీలక వ్యాఖ్యలు చేసింది. అభివృద్ధి కోసం రాత్రికి రాత్ర వందల బుల్డోజర్లతో అడవులను నాశనం చేస్తారా అంటూ సుప్రీం కోర్ట్ మండిపడింది.

## బాల భవన్ ఆకస్మికంగా తనిఖీ


2 లో

● సదుపాయాలు, వసతులపై ఆరా తీసిన మంత్రి ● సమస్యలు పరిష్కరించాలని అధికారులకు మంత్రి సీతక్క ఆదేశం

నాంపల్లి పబ్లిక్ గార్డెన్ వద్ద ఉన్న రాష్ట్ర జవహార్ బాలభవన్ను ఆకస్మికంగా సందర్శించి చైల్డ్ రైట్స్ కమిషన్ తనిఖీ నిర్వహించింది. జవహార్ బాలభవన్ పబ్లిక్ గార్డెన్ ఆవరణలో 5 సంవత్సరాల నుండి 16 సంవత్సరాల పిల్లలకు లలిత కళలు, సంగీత వాయిద్యాల శిక్షణ మరియు అవగాహన కల్పించే ఉద్దేశంతో నెలకొనింది.

## బహుజన వీరుడు సర్వాయి పాపన్న

● సామాజిక న్యాయంతో గోల్కొండ ఖిల్లా జయించిన వీరుడు ● సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తాం ● మంత్రి పొన్నం ప్రభాకర్

సామాజిక న్యాయంతో గోల్కొండ కిల్లాను జయించిన గొప్ప వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.


2 లో

## జనజీవనానికి ఆటంకాలు
# లేకుండా తక్షణ చర్యలు

● రెవెన్యూ యంత్రాంగానికి ఆదేశాలు ● భారీ వర్షాలపై ఆయా కలెక్టర్లతో మాట్లాడిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



భారీ వర్షాల వలన జనజీవనానికి ఆటంకం లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని రెవెన్యూ విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు మరో నాలుగు రోజుల పాటు కొనసాగుతాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రెవెన్యూ యంత్రాంగం పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనలకు అనుగుణంగా భారీ వర్షాల వలన ప్రజలకు ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.

## అంతా ఇంతే!




స్త్రీ శక్తి పథకం చూసి అలా అంటున్నారేమో సార్

## ఆక్వాకల్చర్ రంగాన్ని ప్రపంచ స్థాయిలో నిలుపుతాం


2 లో

● ఆక్వా రైతుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు ● వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడి ● సచివాలయంలో ఆక్వాకల్చర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ తొలి సమావేశం నిర్వహణ ● రిజర్వాయర్లలో కేజ్ కల్చర్ ద్వారా 5 లక్షల టన్నుల చేపల ఉత్పత్తి ● సుంకాల భారంపై సీఎం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు : మంత్రి అచ్చెన్న

## నేడే ఉప ఎన్నికల ఫలితాలు

● ధీమాతో తెలుగుదేశం నేతలు ● అప్రజాస్వామికంగా ఎన్నికలు జరిగాయంటూ వైసీపీ ● ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు


2 లో

నెలరోజుల ఉత్కంఠ పరిస్థితికి నేడు తెరపడనున్నది. తెలుగుదేశం, వైసీపీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎన్నికలు ప్రశాం తంగా ముగియడం కొంత వరకు సంతోషించదగిన విషయమే. పోలింగ్ తేదీన అనేక ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

## పూరీ ఆలయానికి భద్రతా ముప్పు

● గోడలపై హెచ్చరిక రాతలు ● రాతల్లో ప్రధాని మోడీ పేరు ● ఆలయాన్ని ఉగ్రవాదులు ధ్వసం చేయనున్నట్లు హెచ్చరికలు ● కాల్‌మి అంటూ ఫోన్ నెంబర్లు


6 లో

## అల్పపీడన ప్రభావంతో
# ఏపీలో భారీవర్షాలు


2 లో

● నేడు ఉత్తరాంధ్ర, మధ్యకోస్తా జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్ష సూచన ● ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కునేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలి ● కలెక్టర్లు, ప్రభుత్వ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హోమ్, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత సమీక్ష



## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండండి : సీఎం చంద్రబాబు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. బుధవారం సీఎం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ సమీక్షకు మంత్రులు వంగలపూడి అనిత, నిమ్మల రామానాయుడు, సీఎస్ విజయానంద్ తదితరులు హాజరయ్యారు. విపత్తు నిర్వహణ, వ్యవసాయం, జలవనరుల శాఖ ఉన్నతాధికారులు కూడా ఈ అత్యవసర సమీక్షలో పాల్గొన్నారు. వాతావరణ శాఖ సూచనల మేరకు రాగల రెండు మూడు రోజుల పాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అప్రమత్తత చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో వాగులు వంకల నుంచి వచ్చే ఆకస్మిక వరద ప్రవాహాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ దిగువన ఉన్న ప్రాంతాలకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం కృష్ణా నదిలో రేపటికల్లా 5 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చే అవకాశం ఉందని అధికారులు సీఎంకు వివరించారు. ప్రస్తుతం ప్రకాశం బ్యారేజీ నుంచి 3.09 లక్షల క్యూసెక్కుల నీరు 35 గేట్లు ఎత్తి దిగువకు విడుదల చేస్తున్నామని తెలిపారు. కాలువలకు 5 వేల క్యూసెక్కుల మేర నీరు విడిచిపెట్టినట్టు అధికారులు సీఎంకు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం ప్రకాశం బ్యారేజికి దిగువన ఉన్న ప్రాంతాల ప్రజల్ని అప్రమత్తం చేయాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. మరోవైపు ఎగువన నాగార్జునసాగర్, పులిచింతల గేట్లను కూడా ఎత్తినట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో రోడ్లు, లోతట్టు ప్రాంతాల్లో నిలిచిన నీటిని తక్షణం తొలగించేందుకు చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు.

# గ్రీన్ ఎనర్జీ కారిడార్‌గా ఆంధ్రప్రదేశ్

- విద్యుత్ రంగంలో స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు
- రెన్యువబుల్ ఎనర్జీలో వ్యయం తగ్గింపే కీలకం
- వినియోగదారులపై టారిఫ్ భారం లేకుండా ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలు
- విద్యుత్ సరఫరా, పెట్టుబడులు, ఛార్జీల భారం తగ్గింపు తదితర అంశాలపై సీఎం బాబు సమీక్ష



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గ్రీన్ ఎనర్జీ కారిడార్ గా ఏపీని తీర్చిద్దిద్దేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ప్రపంచవ్యాప్తంగా రోజురోజుకీ మారుతున్న డైనమిక్స్ కు అనుగుణంగా స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు ఉండాలని సీఎం స్పష్టం చేశారు. బుధవారం సీఎం క్యాంపు కార్యాలయంలో విద్యుత్ సరఫరా పరిస్థితి, విద్యుత్ ప్రాజెక్టులు, పెట్టుబడులు, విద్యుత్ ఛార్జీల భారం తగ్గింపు తదితర అంశాలపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు ఆ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సీఎస్ కే.విజయానంద్, ఏపీ ట్రాన్స్ కో, జెన్ కో అధికారులు హాజరయ్యారు. ప్రస్తుతం పునరుత్పాదక విద్యుత్ వేగంగా విస్తరించి జన జీవనంలోకి వచ్చేసిందని.. ఇక భవిష్యత్ అంతా గ్రీన్ ఎనర్జీదేనని సీఎం స్పష్టం చేశారు. పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిలో వ్యయం ఎలా తగ్గించాలన్న అంశంపై అధ్యయనం చేసి ప్రజలకు ఆ ప్రయోజనాలను అందించాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వచ్చే రెండు మూడేళ్లలో రాష్ట్రంలో విద్యుత్ వినియోగం మరో 8.9 శాతం మేర పెరిగే అవకాశముందన్న సీఎం అందుకు అనుగుణంగా గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేసేలా ప్రణాళికలు చేసుకోవాలన్నారు.

అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లాంటి సాంకేతికతను వినియోగించి గ్రీన్ ఎనర్జీలో అతితక్కువ వ్యయంతో విద్యుత్ ఉత్పత్తి చేసే మార్గాలను అన్వేషించాలని అన్నారు. మరోవైపు రాష్ట్రంలోని వినియోగదారులపై విద్యుత్ ఛార్జీల భారం మోపేందుకు వీల్లేదని సీఎం అధికారులకు తేల్చి చెప్పారు. నాన్ టారిఫ్ ఆదాయ మార్గాలను అన్వేషించాలని సూచించారు. ప్రస్తుతం ఏపీ ట్రాన్స్ కో వేసిన ఫైబర్ ఆప్టిక్ నెట్వర్క్ ను లీజుకు ఇవ్వటం ద్వారా అదనపు ఆదాయాన్ని సాధించాలని సూచించారు. ఈ మార్గం ద్వారా దాదాపు రూ.7 వేల కోట్ల వరకూ ఆదాయం వచ్చే అవకాశముందని సీఎం అన్నారు.

**బహిరంగ మార్కెట్ లో విద్యుత్ కొనుగోళ్లు తగ్గించాలి**

రాష్ట్రంలో 9 శాతంగా ఉన్న విద్యుత్ పంపిణీ నష్టాలు గణనీయంగా తగ్గాల్సి ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వీటిని తగ్గించేందుకు ఫీడర్లను సమర్థంగా నిర్వహించటంతో పాటు ఆయా కేటగిరీల వారిగా విభజించుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఉత్పత్తి అవుతున్న విద్యుత్ ను స్థానికంగానే వినియోగించుకునేలా చేయటం ద్వారా ట్రాన్స్ మిషన్ నష్టాలను తగ్గించుకునేందుకు ఆస్కారం ఉంటుందని ముఖ్యమంత్రి సూచించారు. ట్రాన్స్ మిషన్ లైన్లను ఆధునీకరించి సరైన నిర్వహణ చేపడితే పంపిణీ నష్టాలు గణనీయంగా తగ్గించుకోవచ్చని అన్నారు. గతంలో ఎనర్జీ ఆడిటింగ్ ద్వారా విద్యుత్ చౌర్యం, పంపిణీ నష్టాలను వెలుగులోకి తెచ్చామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

విద్యుత్ ఆడిటింగ్ చేపట్టిన తర్వాతే ఉత్పత్తి, సరఫరా, పంపిణీలను సమర్థంగా నిర్వహించగలిగామని వెల్లడించారు. ప్రస్తుతం విద్యుత్ వినియోగంపై లోతైన అధ్యయనం చేయాలని సీఎం ఆదేశించారు. అలాగే బహిరంగ మార్కెట్ లో విద్యుత్ కొనుగోళ్లను గణనీయంగా తగ్గించాలని సీఎం అధికారులకు సూచించారు. ప్రతీ యూనిట్ కొనుగోలు వ్యయాన్ని రూ.4.80 పైసలకు తగ్గించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని సీఎస్ విజయానంద్ ముఖ్యమంత్రికి వివరించారు. మరోవైపు సెన్సార్లు, డ్రోన్లు ఇతర సాంకేతిక పరికరాల సాయంతో ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితుల్ని అంచనా వేసి అవసరమైన మేరకు విద్యుత్ ఉత్పత్తిని పెంచుకునేందుకు ఆస్కారం ఉందని సీఎం స్పష్టం చేశారు. ఈ ఏడాది మార్చి- ఏప్రిల్ నెలల్లో విద్యుత్ వినియోగం 270 మిలియన్ యూనిట్ల వరకూ పెరిగిందని.. వ్యవసాయానికి కూడా విద్యుత్ వినియోగం పెరిగినట్టు అధికారులు సీఎంకు వివరించారు. ఈ ఏడాది సెప్టెంబరు నుంచి 2026 మార్చి నెలల మధ్య కూడా 12,700 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ పెరుగుతుందని అంచనా వేస్తున్నట్టు వెల్లడించారు. దీనిపై స్పందించిన సీఎం విద్యుత్ డిమాండ్ కు తగినట్టుగా ఉత్పత్తి పెంచుకోవాలని ఆదేశించారు. కొనుగోళ్లను తగ్గించేందుకు పవర్ స్వాపింగ్ లాంటి విధానాలను అనుసరించాలని సూచించారు.

**విద్యుత్ ఉత్పత్తి వ్యయం తగ్గాలి**

విద్యుత్ ఉత్పత్తి వ్యయం పై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులను ఏర్పాటు చేసేందుకు అవకాశమున్న ప్రాంతాలను అన్వేషించాలని సూచించారు. విండ్ పొటెన్షియల్ ఉన్న ప్రాంతాల్లో ఆయా ప్రాజెక్టులను ఏర్పాటు చేస్తే పెద్ద మొత్తంలో విద్యుత్ ఉత్పత్తి సాధ్యమని తద్వారా వ్యయాన్ని తగ్గించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ప్రస్తుతం థర్మల్ విద్యుత్ ప్రతీ యూనిట్ కు రూ.5-6 మేర వ్యయం అవుతోందని.. పవన విద్యుత్ కేవలం రూ4.6 కే యూనిట్ ఉత్పత్తి అవుతోందని అన్నారు. ఏపీలో 65 గిగావాట్ల పవన విద్యుత్ ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉందని అన్నారు. అటు పంప్డ్ ఎనర్జీ ప్రాజెక్టుల ఏర్పాటుకు రాయలసీమలో విస్తృత అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పునరుత్పాదక విద్యుత్ రంగంలో 2024 జూన్ నుంచి ఇప్పటి వరకూ రూ.3.19 లక్షల కోట్ల ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యాయని అధికారులు వివరించారు.

**సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టు వేగవంతం కావాలి**

రాష్ట్రంలో పీఎం- సూర్యఘర్ సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టు ప్రస్తుత పురోగతిపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఎస్సీ, ఎస్టీ బీసీలతో పాటు ఇతర వర్గాలకు సోలార్ రూఫ్ టాప్ కింద ఎన్ని యూనిట్లు ఏర్పాటు చేశారన్న అంశాన్ని ఎప్పటికప్పుడు తెలియచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ పురోగతిపై ప్రతీ నెలా తానే స్వయంగా సమీక్షిస్తానని తెలిపారు. ప్రతీ నియోజకవర్గంలో కనీసం 10 వేల ఇళ్లకు సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టామని, దీనికి అనుగుణంగా కార్యాచరణ చేపట్టాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడా వ్యవసాయానికి స్మార్ట్ మీటర్లు పెట్టవద్దని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. అన్ని విద్యుత్ సంస్థలు అందించే పౌర సేవల్ని వాట్సప్ మన మిత్ర ద్వారా అందించాలని పేర్కొన్నారు. ఏపీ జెన్కో థర్మల్ యూనిట్లకు అవసరమైన బొగ్గు సేకరణలోనూ కేంద్ర నుంచి సహకారం కోరాలని సూచించారు. మరోవైపు విద్యుత్ ప్రమాదాలు, లో వోల్టేజి సమస్యలు, లీకేజీలు రాకుండా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించాలని స్పష్టం చేశారు. పాత పడిన విద్యుత్ లైన్లను కూడా ఏఐ ద్వారా విశ్లేషించి వాటిని మార్చాలని సీఎం సూచించారు. దీని కోసం ప్రిడిక్టివ్ మెయింటెనెన్స్ సాంకేతికతను ఉపయోగించాలని సీఎం పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా జరగాలని ముఖ్యమంత్రి విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.

# అల్పపీడన ప్రభావంతో ఏపీలో కురుస్తున్న భారీవర్షాలు

- నేడు ఉత్తరాంధ్ర, మధ్యకోస్తా జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్ష సూచన
- స్టేట్ ఎమర్జన్సీ ఆపరేషన్ సెంటర్ నుంచి స్వయంగా పరిశీలించిన మంత్రి అనిత
- ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలి
- వర్ష ప్రభావ ప్రాంత ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలి
- కలెక్టర్లు, ప్రభుత్వ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హెూం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత సమీక్ష



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పశ్చిమ మధ్య, వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న భారీవర్షాలు నేపథ్యంలో విపత్తుల సంస్థ కార్యలయం నుంచి కోస్తా జిల్లాల కలెక్టర్లు, ప్రభుత్వ లైన్ డిపార్టమెంట్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో విపత్తుల నిర్వహణ శాఖ స్పెషల్ సీఎస్ జి.జయలక్ష్మి, డైరెక్టర్ ప్రఖర్ జైన్, ఎస్డీఆర్ఎఫ్ ఐజి రాజకుమారి, ఎన్డీఆర్ఎఫ్ కమాండెంట్, ఐఎండి అమరావతి డైరెక్టర్ స్టెల్లా, ఎపిఎస్డీఎంఎ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకట దీపక్, అధికారులు పాల్గొన్నారు. ల్పపీడనం రానున్న 48 గంటల్లో ఉత్తర కోస్తా, దక్షిణ ఒడిశా తీరాల మీదుగా కదిలే అవకాశం ఉందని దీని ప్రభావంతో రేపు ఉత్తరాంధ్ర, మధ్యకోస్తా జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలని హోంమంత్రి ఆదేశించారు. స్టేట్ ఎమర్జన్సీ ఆపరేషన్ సెంటర్ నుంచి వాతావరణ వివరాలు స్వయంగా పరిశీలించారు. ఆదివారం వరకు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్ళరాదని హెచ్చరించారు. అత్యవసర సహాయం కోసం విపత్తుల నిర్వహణ సంస్థలోని కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101 సంప్రదించాలన్నారు. జిల్లాల్లోను కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో అధికారులు వర్ష ప్రభావ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రకాశం బ్యారేజి వద్ద వరద ప్రవాహం ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 3.44,638 క్యూసెక్కులు ఉందని రేపటికి మొదటి హెచ్చరిక వరకు చేరుతుందని గరిష్టంగా 44.5 లక్షల క్యూసెక్కులు చేరవచ్చుని ప్రభావిత బాపట్ల, గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు జిల్లా అధికారులు నదీపరివాహక లోతట్టు ప్రాంతప్రజలను ఎప్పటికప్పుడూ అప్రమత్తం చేయాలని సూచించారు. వాగులు, కాలువలు, కల్వర్టర్లు పొంగుతున్నందున ప్రమాద ప్రాంతాల్లో తప్పని సరిగా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని మంత్రి అనిత పేర్కొన్నారు. సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రమాదకరంగా ఉన్న హోర్డింగ్స్, పడిన చెట్లను వెంటనే తొలగించాలని ఎక్కడ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ప్రజలు హోర్డింగ్స్, శిధిలావస్థలో ఉన్న భవనాలు,గోడలు, చెట్ల వద్ద ఉండరాదని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సోషల్ మీడియాల్లోని వదంతులను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. గుంటూరు, ఎన్టీఆర్, కృష్ణా, బాపట్ల జిల్లా కలెక్టర్లు ముందస్తుగా తీసుకున్న చర్యలను వివరించారు. గ్రామ సచివాలయాల్లో 24/7 అధికారులను అందుబాటులో ఉంచామని ఎన్టీఆర్,కృష్ణా కలెక్టర్లు తెలిపారు. గుంటూరు,బాపట్ల కలెక్టర్లు మాట్లాడుతూ వాగులు పొంగడంతో వరదలో చిక్కుకున్న వారిని రెస్క్యూ చేశామని మంత్రికి వెల్లడించారు.

# ఆక్వాకల్చర్ రంగాన్ని ప్రపంచ స్థాయిలో నిలుపుతాం

- ఆక్వా రైతుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు
- వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడి
- సచివాలయంలో ఆక్వాకల్చర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ తొలి సమావేశం నిర్వహణ
- రిజర్వాయర్లలో కేజ్ కల్చర్ ద్వారా 5 లక్షల టన్నుల చేపల ఉత్పత్తి
- సుంకాల భారంపై సీఎం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు : మంత్రి అచ్చెన్న



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : రాష్ట్ర ఆక్వాకల్చర్ రంగాన్నిఅంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసి, ప్రపంచ స్థాయిలో నిలుపుతామని వ్యవసాయం, సహకారం, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమలు మరియు మత్స్యశాఖ మంత్రి కింజరావు అచ్చెన్నాయుడు తెలిపారు. బుధవారం వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర ఆక్వాకల్చర్ అభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం మంత్రి అధ్యక్షతన జరిగింది. రాష్ట్రంలోని మత్స్య సంపద, ఉత్పత్తి నాణ్యత, ఎగుమతి అవకాశాలు,రైతుల ఆదాయాన్ని పెంచే విధానాలపై సమగ్రంగా అధికారులతో చర్చించారు. రాష్ట్రంలో అక్వాకల్చర్ అభివృద్ధికి సంబంధించి కీలక అంశాలపై చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ మత్స్యశాఖలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పర్యావరణ అనుకూల పద్ధతులు, శాస్త్రీయ విధానాల వినియోగం ద్వారా ఉత్పత్తి పెంపుతో పాటు, అంతర్జాతీయ మార్కెట్లో ఆంధ్రప్రదేశ్ స్థాయిని మరింత బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర మత్స్యకారులు, ఆక్వా రైతులు, పరిశ్రమకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, పర్యావరణం మరియు ప్రజారోగ్యం రక్షణ ప్రథమ కర్తవ్యమని, రైతుల సంక్షేమం, ఎగుమతుల ప్రోత్సాహం, కొత్త ఉపాధి అవకాశాల దిశగా రాష్ట్రానికి మైలురాయిగా నిలుస్తాయని మంత్రి స్పష్టం చేశారు.

**అక్వాకల్చర్ లైసెన్స్ ప్రక్రియ సరళీకరణ**

రైతులు ఇకపై ఏపీ ఎస్ ఏ డి ఏ చట్టం కింద తమ ఆక్వా చెరువులను ఆన్లైన్లో సులభంగా నమోదు చేసుకోవచ్చని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ విధానం ద్వారా లైసెన్స్ పొందే ప్రక్రియ మరింత వేగవంతం అవుతుందని అన్నారు. ప్రభుత్వ ప్రయోజన పథకాలు పొందడానికి ప్రతి అక్వాకల్చర్ రైతు తమ చెరువులను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. సమఆహార ఎగుమతుల నాణ్యతను, ట్రేసబిలిటీని. మెరుగుపరచడంలో ఇది ముఖ్యపాత్ర పోషిస్తుందని తెలిపారు. డి-పట్టా, అసైన్, సిజెఎఫ్ఎస్ భూములపై చేపల పెంపకం చేస్తున్న రైతులకు ఏపీ ఎస్ ఏ డిచట్టం ప్రకారం సాగు ధ్రువీకరణ పత్రం ఇవ్వబడుతుందని తెలిపారు. దీని ద్వారా వారు ప్రభుత్వ పథకాలు మరియు ఆర్థిక సహాయం పొందే అవకాశం కలుగుతుందని తెలియజేశారు.

**పౌల్ట్రీ వ్యర్థాల వాడకం పై నిషేధం**

కొన్ని ప్రాంతాల్లో పౌల్ట్రీ వ్యర్థాలను చేపల ఆహారంగా వాడుతున్నట్లు గుర్తించామని మంత్రి అన్నారు. ఇది ప్రజారోగ్యానికి హానికరంతో పాటు నీటి కాలుష్యం కావడంతో ఈ ప్రక్రియను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. రైతులు వెంటనే ఈ విధానాన్ని నిలిపివేయాలని ఆదేశించారు. చెరువుల యజమానులు చికెన్ వ్యర్థాలను చేపల ఆహారంగా వేసినట్లు రుజైవైతే వెంటనే వారి లైసెన్స్ లను రద్దు చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

**సముద్ర జలాశయ ఫిష్ కల్చర్ విధానాలకు ఆమోదం**

రాష్ట్రంలో మారికల్చర్ , రిజర్వాయర్ కేజ్ కల్చర్ విధానాలకు కమిటీ ఆమోదం తెలిపింది. ప్రయోగాత్మకంగా సముద్ర తీరప్రాంతాలు మరియు జలాశయాల్లో చేపల పెంపకాన్ని ప్రోత్సహించి, మత్స్యకారులు మరియు మహిళా మత్స్యకారుల జీవనోపాధి మెరుగుపరచడమే లక్ష్యం. అనువైన 45 ప్రాంతాలను ఎంపిక చేసిన తీరప్రాంతాల్లో సముద్ర నాచు సాగును ప్రోత్సహించడం ద్వారా స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. భవిష్యత్ లో మరింత విస్తరించేందుకు చర్యలు తీసకుంటారు.

**అమెరికా టారిఫ్ల ప్రభావం తగ్గించడానికి చర్యలు**

2025 ఆగస్టు 27 నుండి భారతీయ రొయ్య ఎగుమతులపై అమెరికా విధిస్తున్న 50% టారిఫ్ల ప్రభావాన్ని తగ్గించేందుకు మంత్రి ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. ఎం పి ఈ డి ఏసహకారంతో దక్షిణ కొరియా, యూరోప్, యూకే, మిడిల్ ఈస్ట్, రష్యా, ఆఫ్రికా వంటి కొత్త మార్కెట్లను అన్వేషించాలని సూచించారు.

# వచ్చేనెల 15 నాటికి జిల్లాల పేర్లు, సరిహద్దుల మార్పులపై జీవోఎం నివేదిక

ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : జిల్లా, మండల, గ్రామాల పేర్లు, సరిహద్దుల మార్పులపై వచ్చే నెల 15 తేదీ నాటికి తమ నివేదిక సీఎం చంద్రబాబుకు సమర్పించాలని మంత్రుల బృందం(జీవోఎం) నిర్ణయించింది. రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తోపాటు ఏడుగురు మంత్రులతో ఏర్పాటైన జీవోఎం తొలిసారిగా బుధవారం వెలగపూడిలోని సచివాలయంలో భేటి అయింది. ఈ సమావేశానికి మంత్రి అనగానితో పాటు మంత్రులు పి.నారాయణ, వంగలపూడి అనిత, బిసి జనార్ధన్ రెడ్డి, నిమ్మల రామానాయుడు, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్ తోపాటు రెవెన్యూ శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. డిసెంబర్ 31లోగా జిల్లాల పేర్లు, సరిహద్దుల మార్పుల ప్రక్రియ మొత్తంగా ముగించాల్సి ఉన్నందున జీవోఎం తన నివేదికను సెప్టెంబర్ 15వ తేదీ నాటికి సీఎం చంద్రబాబు నాయుడుకి అందజేస్తుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. గత ప్రభుత్వం జిల్లాల పునర్విభజన సక్రమంగా చేయని కారణంగా ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, వాటన్నింటిని సరిచేసేందుకే జీవోఎంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈనెల 29, 30 తేదీల్లో మంత్రుల బృందం రెండు గ్రూపులుగా ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో పర్యటిస్తుందని, ఆ సమయంలో ప్రజాప్రతినిధులు, ప్రజల నుండి వినతులు స్వీకరిస్తామని చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వం వద్దకు వచ్చిన అనేక సూచనలపై చర్చించామని, రానున్న కాలంలోనూ వినతులు స్వీకరించి వాటన్నింటినీ క్రోడికరించి సెప్టెంబర్ 15వ తేదీ నాటికే నివేదికను సీఎంకు అందజేస్తామని చెప్పారు. ప్రజలు ఇప్పటి నుండే కలెక్టర్లకు తమ వినతులను ఇవ్వొచ్చునని, వినతులు ఇచ్చేందుకు సెప్టెంబర్ 2 అఖరు తేదీ అని చెప్పారు. జిల్లా, డివిజన్, మండల, గ్రామాల పేర్లు, సరిహద్దుల మార్పుల తోపాటు కొత్త జిల్లాల ఏర్పాటు అంశాన్ని కూడా జీవోఎం పరిశీలిస్తుందని చెప్పారు. అయితే నియోజకవర్గాలతో జీవోఎంకు సంబంధం లేదని, వాటి జోలికి పోవడం లేదని అన్నారు. పరిపాలనా సౌలభ్యం, ప్రజలకు అందుబాటులో ఉండటం, ప్రభుత్వానికి ఆదాయం పెరగడం లక్ష్యంగా తమ సూచనలు ఉంటాయని చెప్పారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా కేంద్రాలతోపాటు గిరిజనులకు అందుబాటులో ఉండేవిధంగా రెండు గిరిజన ప్రాంతాలను కూడా మంత్రుల బృందం పర్యటించి వారి నుండి అభిప్రాయాలు తీసుకుంటుందని చెప్పారు. జీవో ఎం సమావేశం జరుగుతూ ఉండగానే దాదాపు 15 మంది జిల్లా, మండల, గ్రామాల పేర్లు, సరిహద్దుల మార్పుపై మంత్రుల బృందానికి తమ వినతులను సమర్పించారు. మాజీ మంత్రి డొక్కా మాణిక్య వర్రప్రసాద్ గుంటూరు లేదా పల్నాడు జిల్లాకు గుర్రం జాషువా పేరు పెట్టాలని వినతి పత్రం సమర్పించారు. అలాగే చీరాల నుండి వచ్చిన కొందరు బాపట్ల జిల్లా కేంద్రాన్ని చీరాలకు మార్చాలని, బాపట్ల జిల్లాకు దుగ్గిరాల గోపాల క్రిష్ణయ్య పేరు పెట్టాలని కోరారు. శ్రీకాకుళం జిల్లా మురపాక నుండి వచ్చిన బిఎస్ నాయుడుతోపాటు ఆ గ్రామస్తులు తమ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని కోరారు. క్రిష్ణా జిల్లా మడిచర్ల గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ మరియు ఆ గ్రామ ప్రజలు తమ గ్రామాన్ని బావులపాడు మండలం నుండి తీసేసి నూజీవీడు మండలంలో గానీ, ముసునూరు మండలంలో గానీ కలపాలని కోరారు.

## 4గురు హైకోర్టు అదనపు న్యాయమూర్తుల ప్రమాణం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానంలో నలుగురు అదనపు న్యాయ మూర్తులు న్యాయమూర్తులుగా ప్రమాణం చేశారు. రాష్ట్ర హైకోర్టులో ఇప్పటి వరకూ అదనపు న్యాయమూర్తులుగా పని చేస్తున్న జస్టిస్ హరినాథ్ నూనెపల్లి, జస్టిస్ కిరణ్మయి మండవ (కిరణ్మయి కనపర్తి),జస్టిస్ సుమతి జగడం,జస్టిస్ న్యాపతి విజయ్ లను న్యాయమూర్తులుగా నియమిస్తూ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆదేశాలు జారీ చేశారు.ఆ ఆదేశాలకు అనుగుణంగా బుధవారం రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం మొదటి కోర్టు హాల్లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఆనలుగురు అదనపు న్యాయమూర్తులచే న్యాయమూర్తులుగా ప్రమాణం స్వీకారం చేయించారు. హైకోర్టు మొదటి కోర్టు హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు, అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్,ఏపీ బార్ కౌన్సిల్ అధ్యక్షులు ద్వారకానాథ్ రెడ్డి, హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు కె.చిదంబరం,అదనపు సొలిసిటర్ జనరల్ ధనంజయ,అదనపు అడ్వకేట్ జనరల్ పి.సాంబశివ ప్రతాప్,పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లక్ష్మీ నారాయణ, హైకోర్టు రిజిష్ట్రార్ జనరల్ పార్థసారథి, పలువురు ఇతర రిజిష్ట్రార్లు,సీనియర్ న్యాయవాదులు,బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు,ఎపి లీగల్ సర్వీసెస్ అథారిటీ,ఎపి జుడీషియల్ అకాడమీ ప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మరోసారి విచారణకు రాంగోపాల్ వర్మ




ఒంగోలు : సినీ దర్శకుడు రాంగోపాల్ వర్మ మంగళవారం ఒంగోలు పోలీస్‌స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా దర్శకుడు రాంగోపాల్ వర్మను ఒంగోలు గ్రామీణ సీఐ శ్రీకాంత్‌బాబు ప్రశ్నిస్తున్నారు. వ్యూహం సినిమా ప్రమోషన్‌లో భాగంగా గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నారా చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నారా లోకేశ్ ఫొటోలను మార్ఫింగ్ చేసి, అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ రాంగోపాల్ వర్మపై గత నవంబర్ 10న మద్దిపాడు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. అదే సమయంలో ఆర్జీవీపై పలు పోలీస్ స్టేషన్‌లో కూడా కేసులు నమోదు అయ్యాయి. ఈ కేసులో విచారణ చేపట్టిన పోలీసులు ఒంగోలు పరిధి పోలీస్ స్టేషన్‌లో హాజరుకావాలని నోటీసులు పంపగా ఈరోజు విచారణకు హాజరయ్యారు. ఈ కేసులో రాంగోపాల్ వర్మకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. అయితే పోలీసు విచారణకు హాజరుకావాలని షరతులు విధించింది. ఈ క్రమంలో గత ఫిబ్రవరి నెలలో ఒంగోలు రూరల్ పోలీస్ స్టేషన్‌లో రాంగోపాల్ వర్మ విచారణకు హాజరయ్యారు. మరోసారి విచారణకు హాజరుకావాలని గత నెల 22న రాంగోపాల్ వర్మకు పోలీసులు నోటీసులు అందజేశారు. ఈ రోజు హాజరవుతానని పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఈరోజు మరోసారి విచారణకు హాజయ్యారు. రాంగోపాల్ వర్మ నుంచి పోలీసులు సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. గత విచారణ సమయంలో వర్మ తన సెల్‌ఫోన్ తీసుకురాక పోవడంతో.. ఇప్పుడు సెల్ ఫోన్‌లో ఆధారాలు కోసం పోలీసులు పరిశీలిస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఏపీ ఫైబర్ నెట్ నుంచి రాంగోపాల్ వర్మకి రూ.2 కోట్లు చెల్లించింది. ఆ రూ.2 కోట్ల వ్యవహారంలోనూ ఆర్జీవీని విచారిస్తున్నారు పోలీసులు.. చంద్రబాబు, పవన్, లోకేష్ ఫొటోలు మార్ఫింగ్ చేయడం వెనుక ఉన్న వారి గురించి ఆరా తీస్తున్నారు.

## ఆపరేషన్ ఈగల్‌తో వరుస విజయాలు



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా రైళ్ల ద్వారా గంజాయి మరియు మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టేందుకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ చేపట్టిన 'ఆపరేషన్ ఈగల్ వరుస విజయాలు సాధిస్తుందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అన్నారు. ఏజెన్సీ ఏరియాలో గంజాయిపై ఉక్కుపాదం మోపి, గంజాయి ఉనికే రాష్ట్రంలో లేకుండా చేయడంతో గంజాయి స్మగ్లర్లు ప్రత్యామ్నాయ మార్గాల వైపు దృష్టి సారించి, సరిహద్దు రాష్ట్రమైన ఒరిస్సా నుండి రైళ్ల ద్వారా రాష్ట్రం మీదుగా గంజాయి స్మగ్లింగ్ కు పాల్పడుతున్న నేపథ్యంలో, వారిని లక్ష్యంగా చేసుకుని ఈగల్ ఐజీపీ ఆకే రవికృష్ణ నేతృత్వంలో, జీఆర్పీ, ఆర్పీఎఫ్, సీఆర్పీఎఫ్ స్థానిక పోలీసుల సమన్వయంతో చేపట్టిన ఆపరేషన్ ఈగల్ ద్వారా రాష్ట్రంలోని వివిధ రైల్వే స్టేషన్లలో గంజాయి మరియు గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. జూలై 3 (27 రైళ్లు), 11వ (26 రైళ్లు) తేదీల్లో 53 రైళ్లలో ఈగల్ జరిపిన ఈ ఆపరేషన్ లో 43 కేజీల గంజాయి, 436 గంజాయి చాక్లెట్లు స్వాధీనం చేసుకోని 10 ఎన్డీపీఎస్ కేసులు నమోదు చేసి 10 మందిని అరెస్టు చేయడం జరిగిందన్నారు.

**తనిఖీలు చేసిన రైళ్ల వివరాలు :** జూలై 3, 2025: కోరమండల్ ఎక్స్ ప్రెస్ (12841) విజయవాడ: 445 గ్రాముల (79 గంజాయి చాక్లెట్లు) స్వాధీనం, బీహార్ కు చెందిన ఒకరి అరెస్ట్.

**జూలై 4, 2025 :** రాయఘడ - గుంటూరు ఎక్స్ ప్రెస్ (17244) విజయనగరం: 4.3 కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని కర్నూలుకు చెందిన ముగ్గురి అరెస్ట్
కోర్బా - విశాఖపట్నం ఎక్స్ ప్రెస్ (18517) విజయనగరం: 15.8 కేజీల గంజాయి స్వాధీనం, రాజస్థాన్, ఢిల్లీకి చెందిన ఇద్దరి అరెస్ట్.

## ఉప ఎన్నికల ఫలితాలు నేడే



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నెలరోజుల ఉత్కంఠ పరిస్థితికి నేడు తెరపడనున్నది. తెలుగుదేశం, వైసీపీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎన్నికలు ప్రశాంతంగా ముగియడం కొంత వరకు సంతోషించదగిన విషయమే. పోలింగ్ తేదీన అనేక ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కొన్ని చోట్ల చిన్నపాటి ఘర్షణలు చోటు చేసుకున్నాయి. మొత్తం మీద ఎన్నికలను అధికార యంత్రాంగం ప్రశాంతంగానే నిర్వహించింది. అయితే గెలుపు కోసం అధికార పార్టీ పోలింగ్ కేంద్రాలను మార్చేసిందని, తమకు అనుకూలమైన గ్రామాల్లోని ఓటింగ్ ని పడకుండా చేసేందుకు టీడీపీ ప్రభుత్వం పోలింగ్ కేంద్రాలను తమ గ్రామాలకు దూరంగా వేసిందని వైసిపి ప్రధాన ఆరోపణ చేసింది. దీనిని సవాల్ చేస్తూ కోర్టులో రిట్ పిటిషన్ కూడా వేసింది. అయితే ఎన్నికలకు సంబందించిన అన్ని ఏర్పాట్లు పూర్తి అయిన నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల మార్పుపై నిర్ణయం తీసుకోలేమని హై కోర్టు స్పష్టం చేయడంతో ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. అయితే ఈ ఒక్క కారణంగానే వైసీపీ ఓటమి పాలుకావడానికి పరిస్థితులు ఏర్పడ్డాయని పరిశీలకులు భావిస్తున్నారు. జెడ్పీటీసీ మహేశ్వర్‌రెడ్డి మరణించడంతో వచ్చిన ఉప ఎన్నిక ఈసారి టీడీపీకి ఒక కొత్త ఆశను సృష్టించింది. జెడ్పీటీసీ స్థానాన్ని చేజిక్కించుకోవడానికి టీడీపీ అన్ని ప్రయత్నాలు చేసింది. అదే సమయంలో జగన్ కూడా దీన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఈ ఎన్నిక రెండు పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారింది. 1978 నుంచి ఈ సీటు ఆ కుటుంబానిదే. 2024లో జగన్ ఇక్కడ మూడోసారి గెలిచారు. 2019లో 90,110 ఓట్ల మెజారిటీ రాగా 2024లో అది 61,687కి తగ్గింది. జెడ్పీటీసీ ఉప ఎన్నిక వైఎస్సార్‌సీపీ ఆధిపత్యాన్ని సవాలు చేసే అవకాశంగా టీడీపీ భావిస్తోంది.



# మళ్లీ "బుడమేరు" భయం..!

## బెజవాడను ముంచెత్తిన వర్షం..

విజయవాడ : బెజవాడను ముంచెత్తిన వర్షం ముంచెత్తింది. గత రెండు రోజులలుగా ఏకధాటిగా బెజవాడ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. అకాల వర్షం తో నగరంలో ఉన్న ప్రధాన ప్రాంతాలు జలమయమయ్యాయి. సింగ్ నగర్, వన్ టౌన్ వాసులు ఆందోళనలో ఉన్నారు. గత ఏడాది మాదిరి బుడమేరు పొంగుతుందని నగర వాసులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు బుడమేరు వల్ల ఇబ్బంది లేదని బుడమేరు ప్రవాహం నిలకడ గా ఉందని అధికారులు చెబుతున్నారు. కంట్రోల్ రూమ్ ద్వారా కృష్ణా నది పరివాహక ప్రాంతాల్లో పరిస్థితి పర్యవేక్షిస్తున్నారు. నగరంలో ప్రధాన రోడ్లలో ట్రాఫిక్ జామ్ అయ్యింది.ఇదిలా ఉండగా.. బుడమేరు అంశంపై ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ స్పందించారు. సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారాలను నమ్మొద్దని ప్రజలకు సూచించారు. "బుడమేరు విషయంలో అపోహలు నమ్మద్దు. వెలగలేరు హెడ్ రెగ్యులేటర్ తెరవలేదు.. క్యాచ్మెంట్ ఏరియాల నుంచీ వచ్చే నీరు సముద్రంలోకి వదులుతున్నాం. అపోహలకు పోవద్దు అలాంటి సమాచారం నమ్మద్దు.. డిస్ట్రిక్ట్ కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేశాం.." అని కలెక్టర్ స్పష్టం చేశారు.



# రేపు స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించనున్న సీఎం

● ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు ● ఎస్. ఇలక్కియ, ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తామనే హామీ మేరకు కూటమి ప్రభుత్వం 2025 ఆగస్టు 15 నుంచి స్త్రీ శక్తి పథకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ పథకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆగస్టు 15 శుక్రవారం సాయంత్రం పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ సిటీ టెర్మినల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లను బుధవారం ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి ఎస్. ఇలక్కియ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులతో జరిపిన సమీక్షలో గౌరవ ముఖ్యమంత్రి ప్రాంగణానికి వచ్చే ఏరియాలో ఏవిధమైన ట్రాఫిక్ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీసులకు సూచిస్తూ, వారు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమం జరిగే ప్రాంతంలో తీసుకోవాల్సిన పోలీసు బందోబస్తు చర్యలను ఉన్నతాధికారులతో చర్చించారు.

వేలమంది పండిట్ నెహ్రూ బస్సు స్టేషన్ లోని సిటీ టెర్మినల్ కు వస్తారని వారికి కావలసిన త్రాగు నీరు, టాయిలెట్స్ ఏర్పాటు చేయాలన్నారు. సాధారణ ప్రజలకు ఏవిధమైన అడ్డంకులు కలగకూడన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్ష మేరకు చర్యలు చేపట్టాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. నగరంలో ట్రాఫిక్ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని, బస్సులకు ఏవిధమైన అంతరాయం కలగకుండా సజావుగా ప్రయాణించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటన పూర్తి అయ్యే వరకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యంగా అందరు మహిళలే వస్తున్నందున్న దానికి తగ్గ ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ శానిటేషన్ అధికారులకు సూచించారు. సమీక్ష అనంతరం వేదిక వద్ద చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. అంతేకాకుండా పబ్లిక్ గ్యాలరీ తదితరమైన ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించారు. గౌరవ ముఖ్యమంత్రి వచ్చే ప్రదేశం, వెళ్లే ప్రదేశాన్ని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. అంతేకాకుండా గౌరవ ముఖ్యమంత్రి ప్రారంభించే బస్సులు ఉంచే ప్రదేశాన్ని జాయింట్ కలెక్టర్ ఇలక్కియ పరిశీలించారు.కార్యక్రమంలో డీసీపీ కేజీవీ సరిత, డీసీపీ (ఐఎస్ డబ్లూ) ఎస్వీడీ ప్రసాద్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఎమ్.వై. దానం, ఆర్టీసీ ఈడీ జీ. విజయ రత్నం, అసిస్టెంట్ డైరెక్టర్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ నాన్ క్యాడర్ ఎస్పీ టి. శోభా మంజరి, ఏసీపీ సౌత్ (లా అండ్ ఆర్డర్) డి. పవన్ కుమార్, ఆర్ అండ్ బీ డీఈ శశిభూషణ్, సెంట్రల్ ఎమ్మార్వో వెంకట్రామయ్య, తదితర అధికారులు పాల్గొన్నారు.

# తలలు తీస్తా...తాటతీస్తా

● సినీ నటుడు, హిందూపురం శాసన సభ్యులు బాలకృష్ణ వ్యాఖ్యలు ● బసవ తారకం క్యాన్సర్ ఆస్పత్రి భూమి పూజలో వివాదాస్పద వ్యాఖ్యలు ● మా బాలయ్యతో పెట్టుకుంటే ఇంతే మరి అంటున్న సీనియర్ టీడీపీ నేతలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తలలు తీస్తా...తాట తీస్తా...ఈ వ్యాఖ్యలు సినీ నటుడు, హిందూపురం శాసన సభ్యులు బాలకృష్ణ నోటి వెంట వెలువడిన మాటలు. ప్రత్యర్థులకు వార్నింగ్ ఇచ్చే క్రమంలో బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో హల్ చల్ చేస్తున్నాయి. అయితే బాలకృష్ణ మాట తీరు తెలిసిన ఆ పార్టీ సీనియర్లు అంతా ఆశ్చర్యపోవడం లేదు. మా బాలయ్యకు కోపం వస్తే అంతే మరి అంటున్నారు. బుధవారం ఉదయం గుంటూరు జిల్లా తుళ్ళూరులో బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రికి భూమి పూజ జరిగింది. ఈ క్యాన్సర్ ఆస్పత్రి హైదరాబాద్ లో దీర్ఘకాలంగా పేద ప్రజలు, క్యాన్సర్ రోగులకు విశేష సేవలు అందిస్తున్నది. ఆ ఆస్పత్రి నిర్వహణ బాధ్యతలంతా బాలకృష్ణ కుటుంబమే భరిస్తుంది. అదే తరహాలో తుళ్లూరులోనూ ఆస్పత్రి నిర్మాణానికి బాలకృష్ణ కుటుంబం ముందుకు వచ్చింది. దీని నిర్మాణం పట్ల ఏపీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో భూమి పూజ కార్యక్రమానికి హాజరైన బాలయ్య ఒకదాని వెంట మరొక వ్యాఖ్యలు చేసి వార్తల్లో వ్యక్తి అయ్యారు. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా లేకపోయినప్పటికీ వృద్ధులు, వికలాంగులకు నెలకు నాలుగు వేలు పింఛన్ ఇస్తున్నామని వెల్లడించారు.

టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో ప్రజల తలసరి ఆదాయాన్ని కూడా పెంచామని చెప్పారు.. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కొంతమంది వ్యక్తులు రాష్ట్రాన్ని నాశనం చేశారని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దిగజార్చారని, ఖజానా ఖాళీ చేసారని విమర్శించారు. సమయం వచ్చినపుడు అలాంటి వారి తాట తీస్తామని హెచ్చరించారు.రోగులకు అందిస్తున్న సేవలకు గానూ బసవతారకం ఆస్పత్రికి ఎన్నో అవార్డులు వచ్చాయని అన్నారు. ఈ ఆస్పత్రి లాభాల కోసం కాదని.. దాతల సహకారంతో నడుస్తోందని అన్నారు. అమరావతిలో బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రికి ఐదేళ్ల కిందటే శంకుస్థాపన చేశామన్న బాలకృష్ణ..వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహారించిందని ఆరోపించారు. దీంతో నిర్మాణ పనులలో జాప్యం జరిగిందన్నారు. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చాక పనులు మొదలుపెట్టామని.. అందులో భాగంగానే ఆస్పత్రి నిర్మాణం కోసం భూమి పూజ చేసినట్లు తెలిపారు.

మరోవైపు క్యాన్సర్ చికిత్సను తక్కువ ఖర్చుతో అందించాలనే తన తల్లి కోరిక మేరకు బసవతారకం ఆస్పత్రి ద్వారా అత్యున్నత వైద్యాన్ని అందిస్తున్నామని బాలకృష్ణ చెప్పుకొచ్చారు. అమరావతిలో బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి నిర్మాణం మొదటి విడతలో రూ.750 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు బాలయ్య వివరించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారు, దాతలు ఇందులో భాగస్వామ్యులు అవుతున్నారని.. 2028లోగా మొదటి విడత పనులు పూర్తి చేసి ఆస్పత్రి సేవలు అందుబాటులోకి తెస్తామని బాలకృష్ణ వివరించారు. క్యాన్సర్ రోగులకు చికిత్సతో పాటుగా క్యాన్సర్ మీద పరిశోధనలు జరిగేలా ఈ ఆస్పత్రిలో సౌకర్యాలు కల్పించనున్నట్లు నందమూరి బాలకృష్ణ వెల్లడించారు.




# బీసీ సంక్షేమానికి పెద్దపేట వేస్తున్న ప్రభుత్వం

● బీసీ సంక్షేమ ఎక్స్ అఫీషియో సెక్రెటరీ సత్యనారాయణ వెల్లడి ● ఐదు జిల్లా అధికారులతో గుంటూరులో. సమీక్ష

ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాలు, గురుకుల విద్యాసంస్థల విద్యార్థులను విద్యతో పాటు, అన్ని రంగాల్లోను రాణించేలా తీర్చిదిద్దేందుకు సంక్షేమ అధికారులు, గురుకుల విద్యాసంస్థల ప్రిన్సిపల్స్ బాధ్యతగా విధులు నిర్వహించాలని రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఎక్స్ అఫీషియో సెక్రటరీ ఎస్ సత్యనారాయణ తెలిపారు.బుధవారం కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ హాలులో కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారులు, ఎంజెపీఏపీబీసీ సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సొసైటీ ప్రిన్సిపల్స్, వసతి గృహాల సంక్షేమ అధికారులు, అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారులకు నిర్వహించిన సెన్స్ టైజేషన్ కార్యక్రమంలో రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఎక్స్ అఫీషియో సెక్రటరీ ఎస్ సత్యనారాయణ పాల్గొన్నారు. మహాత్మా జ్యోతి బా పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి జ్యోతి వెలిగించి సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎక్స్ అఫీషియో సెక్రటరీ ఎస్ సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యార్థులకు మెరుగైన విద్యాభోదన అందించి సంక్షేమ వసతి గృహాలు రోల్ మోడల్ గా ఉండేలా సంక్షేమ అధికారులు విధులు నిర్వహించాలని స్పష్టమైన సూచనలు అందించారన్నారు. వసతి గృహాల సంక్షేమ అధికారులు విద్యార్థులకు ఉపాధ్యాయుని వలే విద్యను అందించటంతో పాటు, క్రమశిక్షణతో జీవించేలా వ్యక్తిత్వ వికాసంను పెంపోదించాలన్నారు. ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల పరిధిలోని బీసీ సంక్షేమ వసతి గృహాలు, గురుకుల విద్యాసంస్థల్లో సుమారు 1,45,000 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. వసతి గృహాల్లో నిరుపేద కుటుంబాలకు చెందిన పిల్లలు ఉంటారని, వీరికి క్రమ శిక్షణతో విద్యను అందించటం ద్వారా భవిష్యత్తులో వీరు అభివృద్ధి చెందటంతో పాటు కుటుంబాలు అభివృద్ధి చెందుతాయన్నారు. సంక్షేమ అధికారులు వసతి గృహాల సమీపంలోనే నివాసం ఉంటూ వంట మనిషి, వాచ్ మెన్ తో పాటు, ట్యూటర్లు వసతి గృహాల్లో సక్రమంగా విధులు నిర్వహించేలా నిరంతరం పర్యవేక్షించాలన్నారు. వసతి గృహాల్లో విద్యార్థులకు మెను ప్రకారం భోజనం ను పరిశుభ్రమైన వాతవరణంలో అందించటంతో పాటు, ప్రతి రోజు ఉదయం వారు డ్రిల్, యోగా వంటి ఫిజికల్ యాక్టివిటీస్ లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల ఆసక్తికి అనుగుణంగా క్రీడలు, ఆర్ట్స్ తదితర సృజనాత్మక రంగాల్లో ప్రోత్సహించాలన్నారు. స్టడీ అవర్ లో వారికి ట్యూటర్స్ తో చక్కగా విద్యాబోధన అందించటంతో పాటు, సమాజంలో ఉన్నత స్థానాల్లోని వ్యక్తులతో తరుచు మోటివేషన్ తరగతులు నిర్వహించాలన్నారు. వసతి గృహాల్లోని సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, ఇప్పటికే ఖాళీగా ఉన్న నాల్గవ తరగతి ఉద్యోగుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసిందని, ఇతర ఉద్యోగుల ఖాళీలను త్వరలోనే భర్తీ చేస్తారని, పదోన్నతులకు చర్య తీసుకుంటున్నారన్నారు. సంక్షేమ శాఖ అధికారులు యాంత్రికంగా కాకుండా అంకితభావంతో పనిచేసి బీసీ వసతి గృహాల్లోని విద్యార్థులను సమాజంలో ఉన్నత స్థాయిలో మంచి పౌరులుగా జీవించేలా తీర్చిదిద్దాలన్నారు.మహాత్మ జ్యోతీబాపూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సొసైటి సెక్రటరీ మాదవీ లతా మాట్లాడుతూ గురుకుల విదాసంస్థల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువుతో పాటు నైతిక విలువలతో కూడిన వ్యక్తిత్వం పెంపోదించేలా శిక్షణ అందించాలన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు వారికి ఇతర రంగాల్లో ఉన్న ఆసక్తి ని తెలుసుకొని ప్రోత్సహించాలన్నారు. వసతి గృహాలు, గురుకుల విద్యా సంస్థల నిర్వహణ అనుగుణంగానే పర్యవేక్షణ అధికారుల పనితీరును పరిగణలోకి తీసుకోవటం జరుగుతుందన్నారు. రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ డైరక్టర్ చంద్రశేఖర రాజు మాట్లాడుతూ వసతి గృహాలు, గురుకుల విద్యాసంస్థల నిర్వహణను మరింతగా మెరుగుపర్చి, విధ్యార్థులకు అత్యున్నత నాణ్యత ప్రమాణాలతో విద్యను అందించాలన్న ఉద్దేశ్యంతో బీసీ సంక్షేమ అధికారులకు, వసతి గృహాల సంక్షేమ అధికారులకు సెన్స్ టైజేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం వసతి గృహాలు నిర్వహించేలా వసతి గృహాల అధికారులు పనితీరును మెరుగుపర్చుకోవాలన్నారు. డీఎస్పీ మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ వసతి గృహాల్లో విధ్యార్థులు మత్తు పదార్థలకు బానిసలు కాకుండా నిరంతరం వసతి గృహ సంక్షేమ అధికారులు పర్యవేక్షించాలన్నారు. విధ్యార్థులు ర్యాగింగ్ కు పాల్పడకుండా యాంటీ ర్యాగింగ్ క్లబ్ లను ఏర్పాటు చేయాలన్నారు. మత్తు పదార్థాల వలన కలిగే అనార్థాలు, ర్యాగింగ్ కు పాల్పడితే కేసులు నమోదు వలన భవిష్యత్తులో కలిగే నష్టాలపై విధ్యార్థులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. మైనర్ బాలికలకు గుడ్ టచ్ , బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించాలన్నారు. హాస్టల్స్ వద్ద సీసీ కెమేరాలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించాలన్నారు.వ్యక్తిత్వ వికాస నిపుణులు ప్రత్యుష సుబ్బారావు మాట్లాడుతూ విధ్యార్థులకు అనంతమైన శక్తి ఉంటుందని, వసతి గృహాల సంక్షేమ అధికారులు వారిలో స్ఫూర్తి నింపి ప్రోత్సహించితే అధ్భుతమైన విజయాలు సాధిస్తారన్నారు.సమావేశంలో రాష్ట్ర వెనుకబడిన తరగతులు సంక్షేమ శాఖ జాయింట్ డైరక్టర్ శ్రీధర్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి మయూరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారులు, ఎంజెపీఏపీబీసీ సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సొసైటి ప్రిన్సిపల్స్, వసతి గృహాల సంక్షేమ అధికారులు, అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారులు పాల్గొన్నారు.

# వైసీపీ ధోరణి ప్రజాస్వామ్య వ్యతిరేకం

● ఒంటిమిట్ట, పులివెందుల జెడ్పీటీసీ ఉపఎన్నికల్లో ఇష్టారీతి ప్రవర్తన ● విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులపై వ్యక్తిగత దూషణలు ● పోలీసులను బెదిరించిన వారిపై ఈసీ చర్యలు తీసుకోవాలి ● రాష్ట్ర ఎన్నికల కమిషన్ను కలిసిన తెలుగుదేశం పార్టీ నేతలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిది : మొన్న జరిగిన ఒంటిమిట్ట, పులివెందుల జెడ్పీటీసీ ఉపఎన్నికల్లో వైసీపీ నేతలు అరాచకానికి పాల్పడ్డారని, సక్రమంగా విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులపై బెదిరింపులు, వ్యక్తిగత దూషణలకు పాల్పడ్డారని, కావున వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, మాజీ మంత్రి దేవినేని ఉమా, మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, ఎమ్మెల్యే బోడె ప్రసాద్, చైర్మన్ కుప్పం రాజశేఖర్ కోరారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు.ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరిగితే జగన్ రెడ్డి సహించలేకపోతున్నాడు %-% వర్ల రామయ్య "ఐదేళ్ల రాక్షస, అరాచక, రాజ్యాంగ వ్యతిరేక, ప్రజాస్వామ్య వైరుధ్య పరిపాలన, ఆశ్రిత పక్షపాతం, బందు ప్రీతి అవినీతితో కొట్టుమిట్టాడిన జగన్ రెడ్డి పాలన అంతలోనే విస్మరించింది. గత 15 నెలలుగా ప్రజాస్వామ్య పాలనను అందిస్తున్న చంద్రబాబు గారెని విమర్శించడం దొంగే దొంగ దొంగ అన్నట్లు ఉంది. తన ఐదేళ్ల పాలన నిరంకుశత్వం, పోలీస్ పాలన చేసి ఈరోజు ఒంటిమిట్ట, పులివెందుల జెడ్పీటీసీ ఉపఎన్నికల్లో తమ విధులు సక్రమంగా నిర్వర్తిస్తున్న పోలీసులపై వైసీపీ నేతలు అభాండాలు వేస్తున్నారు. తన పాలనలో స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్లు వేయడానికి కూడా ప్రత్యర్థులకు అవకాశం ఇవ్వని సంఘటనలు జగన్ ఒకసారి గుర్తు చేసుకోవాలి. నామినేషన్లు చించివేసిన సంఘటనను జగన్ రెడ్డి మర్చిపోవడం మంచిది కాదు. నామినేషన్ వేస్తారేమోనని అభ్యర్థుల ఇళ్లలో సారా సీసాలు పెట్టి అక్రమ అరెస్టులు చేయించిన విషయం మరిచిపోతే ఎలా జగన్ రెడ్డి? మీ ఐదేళ్ల పాలన పోలీసులతో రాజ్యాంగంపై ముంద్రపడిన విషయం మరిచారా? గత మూడు దశాబ్దాలుగా ఓటు హక్కు వినియోగించుకోని పులివెందుల, ఒంటిమిట్ట ఓటర్లు ఈ రోజు స్వేచ్ఛగా, ధైర్యంగా ఓటేయడం చంద్రబాబు ప్రజాస్వామ్య పాలనకు నిదర్శనం. గతంలోలా రిగ్గింగ్లు, బూత్ స్వాధీనం చేసుకోవడాలు, దొంగ ఓట్లు వేయడాలు లేవు. అంతా ప్రజాస్వామ్యయుతంగా జరిగిన దాన్ని తప్పుబట్టడం జగన్ ఫ్యాక్షన్ మనస్తత్వానికి అద్దం పడుతుంది. పోలీసు అధికారులను వ్యక్తిగతంగా దూషించడం తగదు. ఆ పోలీస్ అధికార్ని కోస్తే కడపకు సరిపోతాడని కించపరచడం చట్టరీత్య నేరం. పోలీసులు చట్టబద్ధంగా అరెస్ట్ చేసిన ఎంపి అవినాష్ రెడ్డి, పోలీసుల నుంచి తప్పించుకొని పారిపోవడం కూడా నేరమే. ఎన్నికలైన తర్వాత మంత్రిని లేకుండా చేస్తానని ఒంటిమిట్ట వైసీపీ అభ్యర్థి అనడం నేరమే. వీటన్నిటి పరిగణించి పోలీస్ అధికారులపై బెదిరింపులకు పాల్పడ్డ జగన్, అతని ముఠాపై వెంటనే చర్యలు తీసుకోవాలి" అని ఈసీని కోరినట్లు తెలిపారు.

అసలైన రాక్షస పాలనకు నిర్వచనం జగన్ రెడ్డి పాలనే పంచుమర్తి అనురాధ

"14 సంవత్సరాలకుపైగా ప్రజలకు సేవలందించిన చంద్రబాబు గారిపై జగన్ రెడ్డి దుర్భాషలాడడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. 31 క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్న మీరే అసలైన డెకాయిట్స్. వృద్ధులకు రూ.3 వేల హామీ ఇచ్చి అమలు చేయలేదు. చంద్రబాబు గారు రూ.4 వేల పెన్షన్ అందిస్తున్నారు. అమ్మఒడి పేరుతో మోసం చేసిన మీరు, 67 లక్షల విద్యార్థులకు సాయం చేసిన 'తల్లికి వందనం' పథకాన్ని విమర్శించడం హాస్యాస్పదం. మూడు రాజధానుల పేరిట రాజధానిని నాశనం చేసి, అమరావతిని అభివృద్ధి చేస్తున్న నాయకుడిని తప్పుబట్టడం విచిత్రం. పోలవరం 72% పూర్తి అయినా వెనక్కి నెట్టారు. 2027లో పూర్తి చేయాలని చంద్రబాబు కృషి చేస్తున్నారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేసి 500కి పైగా గ్రామాలకు నీళ్లు అందించే పనిని రాక్షస పాలన అంటారా? బీసీలపై దాడులు చేసిన మీ పాలనకు విరుద్ధంగా, వారికి పదవులు, సంక్షేమం కల్పిస్తున్న చంద్రబాబు గారిపై విమర్శలు మీకు తగవు. ఎన్నికల ముందు తప్పుడు, మార్ఫింగ్ ఫోటోలు చూపడం అసత్య ప్రచారం చేశారు. మార్ఫింగ్ వెనకున్న నిజానిజాలను త్వరలో బయట పెడతాం" అని హెచ్చరించారు.

**అసెంబ్లీకి వెళ్ళాలంటే జగన్కు భయం దేవినేని ఉమా**

"ఎమ్మెల్సీ, మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ గారు జెడ్పీటీసీ ఎన్నికల ప్రాంతంలో ప్రచారం నిర్వహించి వచ్చారు. అక్కడి ప్రజలు మూడు దశాబ్దాల తర్వాత ఓటు వేయడానికి అవకాశం దొరికిందని ఆనందం వ్యక్తం చేశారని చెప్పారు. గత 30 ఏళ్లు తండ్రికొడుకుల పరిపాలనలో పులివెందుల, కడప జిల్లాల్లో ప్రజాస్వామ్యం నశించిందని మేము ఎన్నో సార్లు చెప్పాం. అయినా జగన్ రెడ్డి ఇవాళ ప్రజాస్వామ్యం గురించి ఉపన్యాసాలు ఇస్తున్నారు. 2020 ఎంపీటీసీ ఎన్నికల్లో 9,696 స్థానాల్లో 2,362 ఏకగ్రీవం చేయగా, జెడ్పీటీసీ 652 స్థానాల్లో 126 స్థానాలకు నామినేషన్లు పడకుండా చేశారు. ఈసారి 11 నామినేషన్లు వచ్చి, రెండు స్థానాల్లో ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయి. రక్తపాతం లేకుండా ఎన్నికలు జరిగాక, రీపోలింగ్ కోసం అభ్యర్థులను తాడేపల్లి ప్యాలెస్కి తీసుకెళ్లడం ఎందుకు? శాసనసభకు రావడానికి జగన్ రెడ్డికి ధైర్యం లేదు. ప్రజల ముందుకు రావడానికి సాహసం చేయలేకపోతున్నాడు. ఒకప్పుడు ఉమేష్ చంద్ర ఎస్పీగా ఉన్నప్పుడు కూడా ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయి. ఇప్పుడు డీఐజి కోయా ప్రవీణ్ అద్భుతంగా ఎన్నికలు నిర్వహించగా, ఆయనపై జగన్ విమర్శలు తగవని అన్నారు. మంచిని తెలియజేసే ఛానెల్స్ ను పచ్చ మీడియా అని ముద్ర వేసి దుష్ప్రచారాలు చేసే బులుగు మీడియా గురించి ఎందుకు మాట్లాడవు జగన్ రెడ్డి? రేపటి ఫలితాల్లో పరాభవం ఖాయం అని ముందుగానే తెలుసుకొని ఇవాళ ప్రెస్ మీట్లు పెట్టావు. వివేకానంద రెడ్డి హత్యకేసులో చెల్లి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేని జగన్, కోర్టులకు వెళ్లడానికి కూడా భయపడుతున్నారు. పోలీసులపై చేసిన బాడీ షేమింగ్ వ్యాఖ్యలపై ఎన్నికల కమిషన్ వెంటనే కేసులు పెట్టి చర్యలు తీసుకోవాలి. పులివెందుల ఎంపీ అవినాష్ రెడ్డి అరెస్టు తప్పించుకుని పార్టీ కార్యాలయంలో కూర్చోవడం చట్టవిరుద్ధం" అని అన్నారు. పులివెందుల, కడప ప్రజలు రేపు టీడీపీ అభ్యర్థులను రెండు జెడ్పీటీసీ స్థానాల్లో గెలిపిస్తారని దేవినేని ఉమా విశ్వాసం వ్యక్తం చేశారు.

**జగన్ మానసిక స్థితి బాగోలేదు ఎమ్మెల్యే బోడె ప్రసాద్**

"ఈ రోజు జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు, దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా అనిపించాయి. అధికారంలో ఉన్నప్పుడు ఆయన ప్రవర్తన పూర్తిగా ఉన్మాద స్థాయికి చేరింది. ప్రజాప్రతినిధులపై ఇష్టం వచ్చినట్లు దాడులు చేయడం, ఎవరినీ పట్టించుకోకపోవడం స్పష్టంగా కనిపించింది. ఇప్పుడు అధికారంలో లేని సమయంలో కూడా అదే అహంకారంతో అధికారులను దూషించడం, ముఖ్యమంత్రిని అవమానించడం ఆయన మానసిక స్థితి ఎంత దిగజారిందో చూపిస్తుంది. మళ్లీ అధికారంలోకి వస్తే, తన ఇష్టం వచ్చినట్లు హింసాత్మక చర్యలకు కూడా వెనుకాడరని, ఆయన మాటలే సూచిస్తున్నాయి. ఈరోజు కేంద్ర ఎన్నికల సంఘం వైసీపీ పార్టీకి ఉన్న గుర్తింపును శాశ్వతంగా రద్దు చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం. జగన్ మోహన్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలను పరిగణనలోకి తీసుకుని, వైసీపీని మళ్లీ ఎన్నికల్లో పోటీ చేయకుండా శాశ్వతంగా బహిష్కరించాలి" అని అన్నారు.ఈసీని కలిసిన వారిలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, ఎమ్మెల్యే బోడే ప్రసాద్ గారితో పాటు చైర్మన్ కుప్పం రాజశేఖర్, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్, టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కోడూరు అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# మేథా పార్క్‌లో కొత్త ఐటీ కంపెనీ ఏర్పాటు

● లాంఛనంగా ప్రారంభించిన సీఈవో సౌరి గోవిందరాజన్ ● ఫార్మా, హెల్త్, ఆటోమేటివ్, రిటైల్, ఆహార రంగాల్లో సేవలు - 300 మందికి ఉద్యోగాలు ● స్పాట్బస్ పరికరంతో ప్రయాణీకులకు భద్రత, ట్రాకింగ్ సేవలు ● త్వరలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ను ఏర్పాటు చేస్తాం : సీఈవో గోవిందరాజన్



అమరావతి : అమరావతిలోని మరో ఐటీ కంపెనీ కొలువుదీరింది. కేసరపల్లి ఏపీఐఐసీ- ఏస్ అర్బన్ హైటెక్ సిటీలోని మేథ టవర్ ఒకటవ అంతస్తులో బాన్నాక్ టెక్నాలజీస్ సంస్థను ఏర్పాటు చేసినట్లు సీఈవో సౌరి గోవిందరాజన్ వెల్లడించారు. ఈ కంపెనీ ద్వారా సుమారు 300 ఉద్యోగాలు అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. బాన్నాక్ కంపెనీ ఫార్మా, హెల్త్, ఆటోమేటివ్, రిటైల్, ఆహార రంగాల్లో సేవలందించనున్నట్లు తెలిపారు. త్వరలోనే బాన్నాక్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ను సైతం ఏర్పాటు చేయనున్నట్లు సీఈవో స్పష్టం చేశారు. వినూత్న ఆవిష్కరణలకు చిరునామాగా మారిన బ్లాక్ చైన్ కంపెనీలలో బాన్నాక్ సంస్థ మొదటి పది సంస్థల్లో ఒకటిగా నిలిచిందన్నారు. అమెరికాలో వేగంగా వృద్ధి సాధిస్తున్న బాన్నాక్ను ఆంధ్రప్రదేశ్లోనూ విస్తరించడం గర్వంగా ఉందని సీఈవో గోవిందరాజన్ తెలిపారు. తమ కస్టమర్లకు తక్కువ సమయంలో నాణ్యమైన సాఫ్ట్ వేర్ సేవలను ఎక్కువ ఖర్చులేకుండా అందించడమే తమ లక్ష్యమన్నారు. పది మంది కూర్చునే విధంగా బోర్డు రూమ్, చర్చలు, సమావేశాలకు మరో పెద్ద గది, ఇద్దరు మేనేజర్లు కూర్చునే విధంగా క్యాబిన్లు, 60 వర్క్ స్టేషన్లు, ఒక సెక్యూర్ సర్వర్ రూమ్, ఉద్యోగుల సౌకర్యార్థం రిసెప్షన్, ప్రైవేట్ ప్యాంట్రీ వంటి వసతులతో కార్యాలయాన్ని తీర్చిదిద్దామని సీఈవో తెలిపారు. సంస్థ ఏర్పాటులో ప్రభుత్వ సహకారం, ప్రోత్సాహం మరువలేనివన్నారు. ఈ కంపెనీ ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బ్లాక్ చైన్, ఐఓటీ ప్రాజెక్టుల విషయంలో కస్టమర్లకు సంతృప్తికర సేవలందిస్తామన్నారు.

స్త్రీ శక్తి పథకం ప్రారంభం సందర్భంగా బాన్నాక్ పైలట్ ప్రాజెక్ట్ స్త్రీ శక్తి పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆగస్ట్ 15వ తేదీన ప్రారంభిస్తున్న సందర్భంగా బాన్నాక్ టెక్నాలజీస్ రూపొందించిన 'స్పాట్ బస్ ఐవోటీ డివైజ్'ను పైలట్ ప్రాజెక్టు కింద ఆర్టీసీ బస్సుల్లో అమరుస్తున్నట్లు సీఈవో గోవిందరాజన్ వెల్లడించారు. విజయవాడ, గుంటూరు, కాకినాడ, విశాఖపట్నం, తిరుపతి ప్రాంతాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, హోంమంత్రి వంగలపూడి అనిత, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చేతులమీదుగా ప్రారంభించే బస్సుల్లో ఈ డివైజ్ లు పని చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ పరికరాల ద్వారా ఆర్టీసీ బస్ కదలికలను ప్రత్యేకంగా అమర్చిన 360 డిగ్రీల కెమెరా ద్వారా రియల్ టైమ్ లో పర్యవేక్షణకు ఆ డివైజ్ లు ఉపయోగపడతాయన్నారు. నిఘా, అత్యవసర సేవలు, భద్రత, బస్సు నిర్వహణకు అవసరమైన డేటా మేనేజ్ మెంట్ విషయంలో పరికరాలు సహకారిస్తాయన్నారు. మహిళా సాధికారత, ప్రజా సేవకు సంబంధించిన ప్రభుత్వ కార్యక్రమంలో ఏఐ ఆధారిత సేవలందించి రాష్ట్ర ఆవిష్కరణలలో కీలకమవుతామన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్దేశించుకున్న స్వర్ణాంధ్ర విజన్-2047 లక్ష్యంలో తాము భాగస్వామ్యమవుతున్నందుకు గర్వంగా ఉందని సీఈవో గోవిందరాజన్ వెల్లడించారు. ఐటీ రంగం సహా అన్ని రంగాల్లో పెట్టుబడులకు అవకాశాలున్న ఏపీకి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వృద్ధి సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో బాన్నక్ సంస్థకు చెందిన కార్పొరేట్ సర్వీసెస్ డైరెక్టర్ జమునాదేవి దయానిధి, పబ్లిక్ బిజినెస్ యూనిట్ డైరెక్టర్ సాయిరాం మత్తి పాల్గొన్నారు.

# మాజీ సైనికులకు వ్యవసాయ డ్రోన్లు

● రూ.10 కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు ●'దేశ సేవ నుంచి పల్లె సేవకు' పథకం ఆవిష్కరణ ● హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్



విజయవాడ : మాజీ సైనికులు దేశానికి ఆస్తి అని, వారి సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను చేపడుతోందని రాష్ట్ర హోం శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్ తెలిపారు. ఇందులో భాగంగానే రూ.10 కోట్ల కార్పస్ ఫండ్తో ఏపీ మాజీ సైనికుల కార్పొరేషన్ను ఏర్పాటు చేయబోతోందని చెప్పారు. మాజీ సైనికులకు ప్రత్యామ్నాయ ఉపాధి కోసం 'దేశ సేవ నుంచి పల్లె సేవకు' పథకం ఆవిష్కరణ సందర్భంగా మంగళవారం విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ పథకంలో భాగంగా వ్యవసాయ డ్రోన్లను సైనిక సంక్షేమ శాఖ, కోరమాండల్ ఇంటర్నేషనల్కు చెందిన దక్ష అన్మ్యాన్డ్ సిస్టమ్స్ కొలాబరేషన్లో మాజీ సైనికులకు సరఫరా చేయనున్నారు. మాజీ సైనికులకు ప్రత్యామ్నాయ ఉపాధిని కల్పించేందుకు నిర్దేశించిన ఈ పథకం కింద తీసుకునే డ్రోన్లతో ఉపాధి పొందడమే కాకుండా సమాజ సేవ చేయాలని విశ్వజీత్ వ్యాఖ్యానించారు. రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖ సంచాలకుడు బ్రిగేడియర్ వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆర్మీ నుంచి తిరిగొచ్చాక ప్రభుత్వ ఉద్యోగం కోసం కాకుండా ఇలాంటి ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలను ఎంచుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.దక్ష అన్ మ్యాన్డ్ సిస్టమ్స్ నుంచి వ్యవసాయ డ్రోన్లు : సైనికులుగా దేశానికి సేవలందించిన వారు ఇప్పుడు మాజీ సైనికులుగా పల్లె సేవకు సిద్ధమవుతున్నారు. పదవీ విరమణ చేసి వచ్చిన మాజీ సైనికులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పన కోసం సైనిక సంక్షేమ శాఖ, కోరమాండల్ ఇంటర్నేషనల్కు చెందిన దక్ష అన్మ్యాన్డ్ సిస్టమ్స్ సంయుక్త ఆధ్వర్యంలో 'దేశ సేవ నుంచి పల్లె సేవకు' పథకానికి శ్రీకారం చుట్టారు. ఔత్సాహికులైన మాజీ సైనికులకు ఈ పథకం కింద దక్ష అన్ మ్యాన్డ్ సిస్టమ్స్ నుంచి వ్యవసాయ డ్రోన్లను అందజేస్తారు. రూ.11లక్షల విలువైన ఈ డ్రోన్ను మొదట రూ.1.50 లక్షలు కట్టి పొందొచ్చు. మిగిలిన మొత్తాన్ని ఎలా చెల్లించాలి, రాయితీ వివరాలను అగ్రిమెంట్లో పొందుపరుస్తారు. ఏడాది గ్యారెంటీ ఇస్తారు. డ్రోన్తోపాటు వచ్చే బ్యాటరీ సెట్తోపాటు మరో అయిదు సెట్లను అందజేస్తారు. ఈ డ్రోన్తో రోజుకు 30 ఎకరాల విస్తీర్ణంలో క్రిమి సంహారక మందులను పిచికారీ చేయవచ్చు.శిక్షణ : చిన్న, మధ్య తరహా వ్యవసాయ డ్రోన్ల నిర్వహణ కోసం పైలట్ శిక్షణను దక్ష అన్ మ్యాన్డ్ సిస్టమ్స్ ఇవ్వనుంది. డ్రోన్ తీసుకున్న మాజీ సైనికుడికి మాత్రమే శిక్షణ ఉంటుంది. ఈ శిక్షణ కోసం ఒక్కొక్కరికీ అవసరమయ్యే రూ.80వేలను సైనిక సంక్షేమ శాఖ భరిస్తుంది. హైదరాబాద్/చెన్నైలో ఈ శిక్షణ ఉంటుంది. 10 రోజుల శిక్షణ అనంతరం వ్యవసాయ డ్రోన్ పైలట్గా డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) ధ్రువీకరణ పత్రాన్నీ ఇస్తారు. అప్పుడు వారు లీగల్ డ్రోన్ పైలట్ అవుతారు. వారి పేరు, లైసెన్స్ వివరాలను డీజీసీఏ వద్ద నమోదు చేస్తారు. ఈ పైలట్ లైసెన్స్ ఉంటే తర్వాత నిఘా డ్రోన్లను ఆపరేట్ చేసే అర్హత కూడా వచ్చే అవకాశం ఉంటుంది. మాజీ సైనికులకు పురుగు మందులు పిచికారీ చేసే పనిని కూడా కోరమాండల్ కంపెనీ ఇస్తుంది. ఇందుకోసం ఎకరాకు రూ.400 నుంచి రూ.500 వరకు ఇస్తారు.

**Notice for Manufacturing and Sale of 100% Water Soluble Mixture Fertilizers**

We are pleased to inform the general public that with reference to the order No.2900(E) dated 24th October 2015 issued by Ministry of Agriculture and Farmer Welfare and amendment thereafter Mankind Agritech Private Limited will commence the manufacturing and Sale of 100% Water Soluble Mixture Fertilizer BLUE SURE in the State of ANDHRA PRADESH.

The Product Specifications are given below :

| Composition | BLUE SURE |
|---|---|
| Potash ( K) as Potassium Oxide (K2O) | 25.0% Minimum |
| Nitrogen (N) as Nitrate (NO2) | 5.0% Minimum |
| Copper (Cu) | 10.0% Minimum |
| Sulphur (S) | 7.0% Minimum |

MANKIND AGRITECH PRIVATE LIMITED

## మోదీ అమెరికా పర్యటన వ్యూహమేంటి?

భారత ప్రధాని నరేంద్ర మోదీ ఈ ఏడాది సెప్టెంబర్ నెలలో అమెరికా పర్యటనకు సిద్ధమవుతున్నారు. ఇది ఈ ఏడాది డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మోదీ రెండో అమెరికా పర్యటన కావడం విశేషం. గతంలో ఫిబ్రవరిలో ఒవల్ ఆఫీసులో జరిగిన భేటీతో పోలిస్తే, ఈసారి భారత-అమెరికా సంబంధాలు అనేక కొత్త సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ఆపరేషన్ సింధూర్ నుంచి వాణిజ్య సుంకాల వరకు అనేక అంశాలు ఈ మధ్య నెలల్లో భారతదేశం మరియు అమెరికా మధ్య సంబంధాలను ప్రభావితం చేశాయి. ఈ పర్యటనలో మూడు ప్రధాన అంశాలు భారత-అమెరికా సంబంధాల భవిష్యత్తును నిర్ణయిస్తాయని చెప్పవచ్చు.

ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లోదిమిర్ జెలెన్స్కీ సెప్టెంబర్ నెలలో జరగబోయే యు ఎన్ జనరల్ అసెంబ్లీ సమావేశంలో భారత ప్రధాని నరేంద్ర మోదీతో వ్యక్తిగతంగా కలవాలని ప్రకటించారు. ఇది రెండు దేశాల మధ్య గట్టి మౌఖిక సం బంధాల సూచికగా భావించవచ్చు. భారత ప్రభుత్వం ఇప్పటి వరకు దీనిపై అధికారిక ప్రకటన చేయకపోయినా, మోదీ ఆ సమావేశంలో ప్రసంగిం చను న్నారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధ నేపథ్యాల్లో భారతదేశం శాంతి వ్యవస్థాపన లో మధ్యవర్తిగా నిలబడినందుకు , ఈ భేటీ మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.

ఇంకో పక్క రష్యా-ఉక్రెయిన్ మధ్య ఉద్రిక్తతను తగ్గించడానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరియు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య అలాస్కాలో చర్చలు జరగనున్నాయి. ఈ సమావేశం ఫలితాలపై మోదీ అమెరికా పర్యటన ఆధారపడే అవకాశం ఉంది. ఎందుకంటే, భారత్ యొక్క విదేశక విధానంలో రష్యా, ఉక్రెయిన్ పరిస్థితులు కీలక పాత్ర పోషిస్తున్నాయి. మోదీ ఇటీవల ఉక్రెయిన్ అధ్యక్షుడితో ఫోన్ సంభాషణ జరిపారు, ఇది భారతదేశం పరిస్థితిని సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్న సంకేతం. ఈ నేపథ్యంలో, ట్రంప్-పుతిన్ సమావేశం విజయవంతంగా ఉంటే, మోదీ పర్యటన మరింత సాఫీగా సాగే అవకాశాలు ఉంటాయి.

ట్రంప్ ప్రభుత్వం రష్యా ఆయిల్ దిగుమతుల కారణంగా భారతదేశంపై 25 శాతం వాణిజ్య శిక్షా సుంకం విధించింది(25 శాతం కి అదనంగా). ఈ చర్య భారత-అమెరికా వాణిజ్య సంబంధాలలో ఉద్రిక్తతలకు దారి తీసింది. రెండు దేశాల వాణిజ్య ప్రతినిధులు ఢిల్లీలో చర్చలకు సిద్ధమవుతున్నారు. ఈ చర్చల ఫలితాలు మోదీ పర్యటనలో ప్రధాన చర్చాంశాలుగా నిలవబోతున్నాయి. వాణిజ్య సమస్యలు పరిష్కారం కుదిరితే, సంబంధాలు మరింత బలపడతాయి.

ప్రధాని నరేంద్ర మోదీ దేశాన్ని అగ్రరంగంలోని శక్తిగా తీర్చిదిద్దడంలో దృఢమైన నాయకత్వాన్ని చూపుతూ, ప్రపంచ వేదికలపై భారతదేశ ప్రతిష్ఠను గణనీయం గా పెంచి ముందుకు సాగిస్తున్నారు. ప్రపంచ రాజకీయ, ఆర్థిక రంగాలలో భారత్ యొక్క స్థానం మరింత దృఢమవ్వడంలో ఆయన పాత్ర కీలకమైనది. ఈ నేపథ్యంలో, మోదీ అమెరికా పర్యటనకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని చెప్పొచ్చు. గతంలో ఆయన చేసిన పర్యటనలు, రెండు దేశాల మధ్య జరిగిన భేటీలు, ఆర్థిక, రక్షణ రంగాల్లో కుదిరిన అనేక ఒప్పందాలు ఆయన రాజకీయ మేధస్సును, వ్యూహాత్మక దృక్పథాన్ని ప్రతిబింబిస్తాయి.

ఈ పర్యటన ద్వారా మోదీ ముఖ్యంగా మూడు ప్రధాన రంగాలలో భారత-అమెరికా సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి కృషి చేయనున్నారు .మొదటగా, వాణిజ్య సంబంధాల విస్తరణ ఒక ప్రధాన లక్ష్యం. ప్రస్తుతం ట్రంప్ ప్రభుత్వం భారతదేశంపై విధించిన టారిఫ్ ల కారణంగా వాణిజ్య సంబం ధాలు కొంత ఉద్రిక్తమైన పరిస్థితుల్లో ఉన్నాయి. ఈ సమస్యను పరిష్కరించడం, అంతర్జాతీయ మార్కెట్లలో భారత ఉత్పత్తులకు మంచి అవకాశాలను సృష్టించడం, పరస్పర లాభదాయకమైన వ్యాపార ఒప్పందాలు కుదుర్చుకోవడం మోదీ ప్రాధాన్యతల్లో ఉంటుంది. ఇది రెండు దేశాల ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత బలపరచడమే కాక, భారత్లో పెట్టుబడులు పెరిగే దిశగా మారుతుంది.

రెండవ ముఖ్య అంశం, రక్షణ మరియు సాంకేతిక సహకారంను మరింత విస్త రించడం. ప్రపంచ రాజకీయ వాతావరణం ఉక్రెయిన్-రష్యా యుద్ధం, చైనా ప్రాదేశిక వ్యూహాలతో హొరాహోరీగా ఉండటంతో, భారత్ తన భౌగోళిక, రాజనీతిక స్థానం మరింత బలపరచుకోవడం అవసరం. ఈ నేపథ్యంలో, అమెరికాతో రక్షణ రంగంలో సమగ్ర భాగస్వామ్యం, సాంకేతిక మద్దతు, ఇన్నొవేషన్లు పంచుకోవడం, సామరస్యంగా ఆ ప్రాంతీయ భద్రతా పరిస్థితులను స్థిరపరచడం మోదీ కృషిలో భాగం. ఈ సహకారంతో భారత్ పరిమితులు దాటి, గ్లోబల్ పవర్గా ఎదగడంలో మరో మెట్టు చేరుతుంది.

మూడవది, అంతర్జాతీయ వేదికల్లో భారత పాత్రను మరింత పెంపొందించడం. యు ఎన్ అసెంబ్లీ వంటి సంస్థలలో భారత్ ను బలోపేతం చేయడం, ఇతర దేశాలతో మైత్రి సంబంధాలను పటిష్టం చేయడం, ప్రపంచ శాంతి, అభివృద్ధి కోసం భారత దేశం పోషిస్తున్న భరోసా పాత్రను మరింత సునిశ్చితం చేయడం మోదీ ప్రాధాన్యతలలో ఉంటుంది. ఈ ప్రయాణం ద్వారా భారత్ ఒక అంతర్జా తీయ శక్తిగా మరింత గుర్తింపును పొందుతుంది.

మొత్తానికి, మోదీ ఈ పర్యటన భారతదేశానికి మాత్రమే కాక, రెండు పెద్ద ప్రజాస్వామ్య దేశాలైన భారత్ మరియు అమెరికా మధ్య ఉన్న మైత్రిని కొత్త శక్తివంతమైన దశలోకి తీసుకెళ్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పర్యటన విజయవంతమైతే, వ్యాపార, రక్షణ, రాజకీయ రంగాలలో సహకారం మరింత విస్తరించి, రెండు దేశాల ప్రగతికి పునాది వేస్తుంది. భారత-అమెరికా సంబంధాలు కేవలం సాంఘిక, ఆర్థిక పరిమితులకే పరిమితమవ్వకుండా, భవిష్యత్ ప్రపంచంలో శాంతి, స్థిరత్వానికి మూలస్తంభంగా నిలుస్తాయి.

మోదీ-ట్రంప్ సమావేశం ప్రపంచ రాజకీయ రంగంలో భారతదేశం స్థిరత్వం, సమర్థతను మరియు పరస్పర గౌరవంతో కూడిన సంబంధాల దిశగా ముందుకు సాగిపోవడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ సమావేశం ద్వారా భారత్ మరియు అమెరికా కలిసి ప్రపంచానికి శక్తివంతమైన మైత్రిత్వానికి దారితీస్తారని చెప్పవచ్చు. ఈ సమావేశం ద్వారా భారత్ తన వాణిజ్య స్వాతంత్ర్యం మరియు రక్షణ విధానాల్లో కీలక నిర్ణయాలను తీసుకునేందుకు మరింత హొరా హొరీగా సిద్ధపడుతోంది అని ప్రపంచానికి స్పష్టం అవుతుంది. విదేశీ విధానాల్లో సమతౌల్యం సృష్టించి, భారత్ తన గౌరవాన్ని కాపాడుకుంటూ కూడా అంతర్జాతీయ మైత్రిని పెంచుకునే ధోరణి చూపిస్తోంది. ఇది ఏకంగా భారత్ మరింత శక్తివంతమైన, స్వతంత్ర దేశంగా ఎదగడానికి దారి చూపుతుంది.

మరొకవైపు, ఈ సమావేశం వల్ల అమెరికా -భారత్ మధ్య వాణిజ్య విభేదాలను తగ్గి, భారత-అమెరికా మధ్య ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత బలపరిచే అవకాశం గా మారుతుందని, టారిఫ్ ల విషయంలో ట్రంప్ వెనక్కి తగ్గొచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. దీంతో భారతదేశంలో కొత్త ఉద్యోగావకాశాలు సృష్టించడంతో పాటు, అమెరికా వ్యాపారాలకు కూడా లాభాలు వస్తాయి. అందువల్ల, ఈ సమావేశం అటు అమెరికాకి ,ఇటు భారత్ కి కూడా కీలకంగా మారబోతుంది.

# ఫ్లోరైడ్ సమస్యకు పరిష్కారం ఏంటి?

తేజస్వి
హైదరాబాద్

- దేశంలోని వందలాది జిల్లాల్లో కనిపిస్తున్న సమస్య ఇది
- వర్షాలు తగ్గితే ఫ్లోరైడు సమస్యలెక్కువమయ్యే ఆస్కారం
- బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రాకంర పెరుగుతున్న సమస్య
- నియంత్రణ లేకుండా పారవేసే పారిశ్రామిక వ్యర్థాలు
- భూగర్భ జలాల అధిక వినియోగం సైతం ప్రధాన కారకాలు



దేశవ్యాప్తంగా 722 జిల్లాల్లో 263 జిల్లాలుబీ అంటే 36 శాతం ప్రాంతాలు సురక్షిత పరిమితి కంటే ఎక్కువ ఫ్లూరైడ్ కలిగిన నీటిని వాడుతున్నాయని భూగర్భ జలాల నివేదిక -2024 వెల్లడించింది. . 2017లో ఈ సంఖ్య 207 మాత్రమే ఉండగా, 2023 నాటికి ఇది 263కి పెరిగింది. ఇది ఒక్కసారిగా వచ్చిన సమస్య కాదుబీ మన భూగర్భ జలాలను అదుపు లేకుండా త్రవ్వడం, అధిక లోతులో బోర్వెల్స్ వేయడం, వర్షాభావం, నీటి కొరత బీఇవన్నీ కలిసి ఈ ప్రమాదాన్ని మరింత పెంచాయి. ప్రత్యేకంగా రాజస్థాన్, హరియాణా, పంజాబ్, తెలంగాణ ఈ సమస్యలో అత్యంత ప్రభావిత రాష్ట్రాలుగా ఉన్నాయి.

బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రకారం తాగునీటిలో లీటర్ కు 1.0 మిల్లీగ్రాము వరకు ఫ్లూరైడ్ ఉంటే ఆరోగ్యానికి హానికరం కాదు. ప్రత్యామ్నాయ నీటి వనరు లేని పరిస్థితుల్లో గరిష్టంగా 1.5 మిల్లీగ్రామ్ వరకు అనుమతించవచ్చు. కానీ దీని కంటే ఎక్కువైతే సమస్యలు తలెత్తుతాయి. 1.5 మిల్లీగ్రామ్ కంటే ఎక్కువ శాతం లీటర్ నీటిలో ఉంటే ఫ్లోరోసిస్ బీఅంటే పళ్లపై శాశ్వత మచ్చలు ఏర్పడతాయి. 5 నుండి 10 మిల్లీగ్రామ్ లీటర్ వరకు ఉంటే వెన్నెముక గట్టిపడటం, కీళ్ల నొప్పులు, శరీర కదలికలు తగ్గిపోవడం జరుగుతుంది. దీర్ఘకాలం తాగితే ఎముకల ఆకృతి మారిపోవడం, జీవితాంతం వికలాంగత్వం వంటి తీవ్ర పరిణామాలు సంభవిస్తాయి.

తెలంగాణలో పరిస్థితి ఇంకా ఆందోళన కలిగించేలా ఉంది. 33 జిల్లాల్లో 28 జిల్లాల్లో కనీసం ఒక్కచోటైనా లీటర్ కి 1.5 మిల్లీగ్రామ్ కంటే ఎక్కువ ఫ్లూరైడ్ ఉంది. 2023లో వర్షాకాలం ముందు పరీక్షించిన నీటి నమూనాల్లో 20 శాతం చోట్ల పరిమితి మించగా, వర్షాకాలం తర్వాత అది 15 శాతానికి తగ్గింది. అంటే వర్షపు నీరు కొంతవరకు ఫ్లూరైడ్ మోతాదును తగ్గించినా, అది తాత్కాలిక ఉపశమనం మాత్రమే. వర్షాలు తగ్గిపోయే ఏట ఈ సమస్య మళ్లీ ముప్పుగా మారుతుంది.

**ఫ్లోరైడ్ పెరుగుదలకి కారణాలు:**

సహజసిద్ధంగా, భూమిలోని కొన్ని రాళ్లలో, ఖనిజాలలో ఫ్లోరైడ్ ఉంటుంది. వర్షపు నీరు భూమిలోకి చేరినప్పుడు ఆ రాళ్లలోని ఫ్లోరైడ్ కరిగి భూగర్భ జలాలలో కలుస్తుంది. సాధారణంగా ఇది చాలా తక్కువ మోతాదులో ఉంటుంది కాబట్టి హానికరం కాదు. కానీ మనుషుల చర్యల వల్ల ఈ మోతాదు ప్రమాదకర స్థాయికి చేరుతుంది. ముఖ్యంగా లోతైన బోర్వెల్స్ త్రవ్వడం వల్ల, పాత రాతి పొరల్లో ఇరుక్కున్న అధిక ఫ్లోరైడ్ ఉన్న నీరు బయటకు వస్తుంది.

మరొక పెద్ద కారణం భూగర్భ జలాల అధిక వినియోగం. ఒక ఊరిలో వందలాది బోర్వెల్స్ ఉంటే, నీటి మట్టం క్రమంగా పడిపోతుంది. నీటి మట్టం తగ్గిపోవడం అంటే తక్కువ లోతులో ఉన్న స్వచ్ఛమైన నీరు ముందుగా అయిపోవడం. ఆ తర్వాత మిగిలేది లోతైన రాతి పొరలలో ఉన్న, ఎక్కువ ఖనిజాలు, ఎక్కువ మరొక పెద్ద కారణం భూగర్భ జలాల అధిక వినియోగం. ఒక ఊరిలో వందలాది బోర్వెల్స్ ఉంటే, నీటి మట్టం క్రమంగా పడిపోతుంది. నీటి మట్టం తగ్గిపోవడం అంటే తక్కువ లోతులో ఉన్న స్వచ్ఛమైన నీరు ముందుగా అయిపోవడం. ఆ తర్వాత మిగిలేది లోతైన రాతి పొరలలో ఉన్న, ఎక్కువ ఖనిజాలు, ఎక్కువ ఫ్లోరైడ్ కలిగిన నీరు. అదే మనం తాగాల్సి వస్తోంది. వర్షాలు తగ్గిపోవడం కూడా ఈ సమస్యను మరింత పెంచుతోంది. వర్షాల సమయంలో కొంత ఫ్లోరైడ్ మోతాదు తగ్గినా, ఆ నీరు త్వరగా అయిపోతే మళ్లీ సమస్య మొదటికి వస్తుంది. అదేవిధంగా, నియంత్రణ లేకుండా పారవేసే పారిశ్రామిక వ్యర్థాలు కూడా కొన్నిచోట్ల ఫ్లోరైడ్ స్థాయిలను పెంచుతున్నాయి. కొన్ని పరిశ్రమలు ఫ్లోరైడ్ ఉన్న రసాయనాలను ఉపయోగించి, శుద్ధి చేయకుండా వాటిని నేరుగా భూమిలోకి లేదా నదుల్లోకి వదులుతాయి. ఆ కలుషిత నీరు మళ్లీ భూగర్భ జలాల్లో కలుస్తుంది. అలాగే, వ్యవసాయంలో విస్తృతంగా వాడే ఫాస్ఫేట్ ఎరువుల్లో కూడా కొంత ఫ్లో రైడ్ ఉంటుంది. దీన్ని నిరంతరం వాడటం వల్ల అది మెల్లగా నేలలో చేరి, చివరికి నీటిలో కలిసిపోతుంది.

ఈ అన్ని కారణాలు కలిసిపోవడంతో భూగర్భ జలాల్లో ఫ్లోరైడ్ మోతాదు మనం ఊహించని స్థాయికి చేరింది. ఒకప్పుడు ఇది కొద్ది పొడి ప్రాంతాల సమస్యగా మాత్రమే ఉండేది. కానీ ఇప్పుడు ఇది పలు

> **నీరు జీవానికి ప్రాణాధారం. కానీ మనం తాగే నీళ్లు మన ఆరోగ్యాన్నే నాశనం చేస్తే?ఇదే పరిస్థితి ఇప్పుడు తెలంగాణతో పాటు భారతదేశంలోని వందలాది జిల్లాల్లో కనిపిస్తోంది. మనం తాగుతున్న నీటిలో ఫ్లూరైడ్ అనే రసాయనం రోజురోజుకీ పెరుగుతోంది. అవసరమైన మేరకు ఫ్లూరైడ్ ఉంటే అది పళ్లకు బలం ఇస్తుంది, దంత ఆరోగ్యాన్ని కాపాడుతుంది. కానీ ఈ మోతాదు అధిగమిస్తే అది మిత్రుడు కాక శత్రువుగా మారి శరీరానికి అతి ప్రమాదకరమైన అనారోగ్యాలను తెస్తుంది. పళ్లు పసుపు మచ్చలతో నిండిపోవడం మొదలు, ఎముకలు కఠినమవడం, శరీరం కదలలేని స్థితికి చేరడం వరకు ఇది దారి తీస్తుంది.**




రాష్ట్రాల్లో విస్తరించి, లక్షలాది మందిని ప్రభావితం చేస్తోంది. ముఖ్యంగా తెలంగాణ, రాజస్థాన్, హరియాణా, పంజాబ్ రాష్ట్రాలు ఈ ముప్పుకు ఎక్కువగా గురవుతున్నాయి.

**ఆరోగ్య సమస్యలు :**

ఫ్లోరైడ్ అధికమవడం వల్ల మన ఆరోగ్యం, జీవన విధానం ఎంత తీవ్రంగా ప్రభావితమవుతుందో తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఫ్లూరైడ్ అధికంగా ఉన్న నీరు తాగడం వలన వచ్చే ప్రముఖ సమస్య 'ఫ్లూరోసిస్'. దీని రెండు ముఖ్య రూపాలు ఉన్నాయి బీ దంత ఫ్లూరోసిస్ మరియు ఎముకల ఫ్లూరోసిస్. దంత ఫ్లూరోసిస్లో, పళ్ల ఇనామెల్ ముడతలు, మచ్చలు ఏర్పడతాయి. పళ్లు పసుపు లేదా గోధుమ రంగులోకి మారతాయి. దీన్ని చిన్న వయసులోనే గమనించవచ్చు. ఇది పళ్లు దెబ్బతినడం, పళ్ళు బలహీనపడటం, మరింతగా దెబ్బతినే అవకాశాలను పెంచుతుంది. ఎముకల ఫ్లూరోసిస్ మరింత ప్రమాదకరం. ఇందులో ఎముకలు కఠినమవడం, వంకరబడడం, నొప్పులు, కదలికలలో ఇబ్బంది వస్తుంది. తీవ్ర పరిస్థితుల్లో వెన్నెముక వంగిపోవడం, కండరాలు బలహీనపడటం వంటి సమస్యలు సంభవిస్తాయి.

ఇంకా, ఎక్కువ కాలం ఫ్లోరైడ్ తాగడం వల్ల వృద్ధాప్యంలో కీళ్ల,, గుండె సమస్యలు, నాడీ సంబంధ సమస్యలు కూడా తలెత్తవచ్చు. పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ఎక్కువగా ప్రమాదంలో ఉంటారు. ఫ్లూరైడ్ అధికంగా ఉండే ప్రాంతాలలో ప్రజలు శారీరకంగా శక్తి తగ్గిపోవడం, నాడీ వ్యాధులతో బాధపడటం, మానసిక ఆరోగ్య సమస్యలు కూడా ఎక్కువగా కనిపిస్తున్నాయి.

**పరిష్కారం ఏంటి ?**

ఇప్పుడు మనం ఈ సమస్యను ఎలా పరిష్కరించాలి అనేది ముఖ్యమైన ప్రశ్న. మొదటగా, ప్రభుత్వం మరియు సంబంధిత సంస్థలు భూగర్భ జలాల వినియోగాన్ని నియంత్రించాలి. కొత్త బోర్వెల్స్ త్రవ్వడం తగ్గించి, వర్షపు నీటిని సంరక్షించే పద్ధతులు అభివృద్ధి చేయాలి. వర్షపు నీటిని సేకరించి భూగర్భ జలాలను రీఛార్జ్ చేసే పథకాలు అత్యంత అవసరం. అంతే కాకుండా, తాగునీటిలో ఫ్లోరైడ్ స్థాయి పరీక్షలు నిరంతరం జరపాలి. ఎక్కువ ఫ్లోరైడ్ ఉన్న నీటిని తగిన విధంగా శుద్ధి చేసుకునే విధానాలు అవలంబించాలి. రివర్స్ ఆస్మోసిస్ (ఆర్ ఓ )వంటి పరికరాలు ఈ విషయంలో ఉపయుక్తంగా ఉంటాయి.

ప్రజలు కూడా ఈ సమస్య గురించి అవగాహన కలిగి ఉండాలి. ఎక్కువ ఫ్లోరైడ్ ఉన్న ప్రాంతాల్లో గృహపరిశుభ్రత పాటిస్తూ, శుద్ధి చేసిన నీటినే వాడాలి. వ్యవసాయంలో తక్కువ ఫ్లూరైడ్ ఉన్న ఎరువులు వాడడం ద్వారా నేల కాలుష్యాన్ని తగ్గించవచ్చు. ఈ చర్యలు సమగ్రంగా తీసుకుంటేనే ఈ ప్రమాదకర సమస్యను తగ్గించవచ్చు. ప్రజల ఆరోగ్యం, భవిష్యత్తు తరాల ఆరోగ్య సంరక్షణ కోసం ఈ సమస్యను సీరియస్గా తీసుకుని అన్ని వైపులా ప్రయత్నాలు చేయాలి. మనం ఇప్పుడు తీసుకునే చర్యలు రాబోయే కాలంలో తెలంగాణను, భారతదేశాన్ని ఆరోగ్యకరమైన భూమిగా నిలబెట్టగలవు.

**నీటి సంరక్షణ చర్యలు :**

ఫ్లోరైడ్ సమస్యను నియంత్రించడానికి, నీటి సంరక్షణ అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తుంది. భూగర్భ జలాలను క్రమంగా, జాగ్రత్తగా వాడడం ద్వారా మాత్రమే ఈ ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. నీటిని సమర్థంగా సంరక్షించడం అంటే తాగునీటి, వ్యవసాయ నీటి వినియోగాన్ని పరిమితం చేయడం మాత్రమే కాదు, వర్షపు నీటిని సేకరించి భూగర్భ జలాల పునరుద్ధరణ కోసం ఉపయోగించడం కూడా కీలకం.

మొదటిగా, వర్షపు నీటిని భూమిలోకి చొప్పించడం కోసం పర్యావరణ అనుకూలమైన విధానాలు అవలంబించాలి. వర్షపు నీటిని నిల్వ చేసే ట్యాంకులు, చెరువులు, జలాశయాలు నిర్మించడం ద్వారా నీటి నిల్వ పెంచవచ్చు. అలాగే, రహదారులు, పార్కులు, పంట పొలాల వెంబడి వర్షపు నీటిని భూమిలోకి చేరేలా ప్రత్యేక మార్గాలను ఏర్పాటు చేయాలి. ఈ పద్ధతులు భూగర్భ జలాలను పునరుద్ధరించడంలో ముఖ్యమైన భాగమై ఉంటాయి.

భూగర్భ జలాల అధిక వినియోగాన్ని తగ్గించడం కోసం ప్రజలలో అవగాహన పెంపొందించాలి. ప్రతి ఒక్కరూ నీటిని వృథా చేయకుండా, తగినంత మాత్రమే ఉపయోగించాలనే భావన కలిగి ఉండాలి. గృహాల్లో నీటి నిల్వలు, లీకేజీలు తనిఖీ చేసి, వాటిని పునరుద్ధరించాలి. వ్యవసాయంలో నీటి సద్వినియోగానికి తగిన పద్ధతులు, వంటి డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ వ్యవస్థలు వాడాలి. ఈ పద్ధతులు నీటిని చాలా కాలం పాటు తక్కువగా, సమర్థవంతంగా వినియోగించడానికి సహాయపడతాయి.

పరిశ్రమలు, ఉత్పత్తి కేంద్రాలు కూడా నీటి వినియోగాన్ని నియంత్రించి, పారిశ్రామిక వ్యర్థ జలాలను శుద్ధి చేసి మాత్రమే విడుదల చేయాలి. నీటి కాలుష్య నివారణకు తగిన చర్యలు తప్పనిసరి. ప్రభుత్వ, స్థానిక సంస్థలు కలిసి నీటి సంరక్షణకు సంబంధించిన ప్రాజెక్టులను ప్రోత్సహించాలి, నిబంధనలను కఠినంగా అమలు చేయాలి.

ఇవి పాటిస్తూ, నీటిని జాగ్రత్తగా మరియు బాధ్యతగా వాడటం ద్వారా మనం భూగర్భ జలాల్లో ఫ్లోరైడ్ సాంద్రత పెరగడాన్ని ఆపగలుగుతాము. నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకుంటేనే ఈ సమస్యను అధిగమించి, ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించవచ్చు.

నీరు మన ప్రాణాధారం. కానీ ఇప్పుడు మనం తాగుతున్న నీటిలో ఫ్లోరైడ్ మోతాదు అధికమైపోతుంది. దీని వల్ల పళ్లపై పసుపు మచ్చలు, ఎముకలు బలహీనపడటం, కదలికల సమస్యలు కలుగుతాయి. ఇది తెలంగాణతో పాటు దేశంలో అనేక ప్రాంతాల్లో పెద్ద సమస్యగా మారింది. మన ఆరోగ్యానికి ఇది చాలా ప్రమాదకరం.

ఈ సమస్యను తగ్గించాలంటే మనం నీటిని జాగ్రత్తగా వాడాలి. వర్షపు నీటిని సేకరించి భూగర్భ జలాలను పునరుద్ధరించాలి. బోర్వెల్స్ త్రవ్వడం తగ్గించి, నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడాలి. నీటిలో ఫ్లోరైడ్ అధికంగా ఉన్నప్పుడు దాన్ని శుద్ధి చేసే పద్ధతులు ఉపయోగించాలి. మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరూ నీటిని గౌరవించి, సంరక్షించడం తప్పనిసరి.

# యువ భారతం - సవాళ్లను అవకాశాలుగా మార్చుదాం



జనక మోహన రావు దుంగ
8247045230

- భారతావనిలో యువతరమే అధిక శాతం
- దేశ జనాభాలో వీరి శాతం 29 పైమాటే
- దేశ భవితకు వారే మూలస్థంభాలుగా నిలవనున్నారు
- అంతర్జాతీయ సమస్యలపైనా వారు పనిచేస్తున్న తీరు అమోఘం
- కేవలం వ్యక్తిగత సమస్యలకే కాదు దేశ సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తున్న వైనం

భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక యువ జనాభా కలిగిన దేశం. తాజా నివేదికల ప్రకారం, మన దేశం మొత్తం జనాభాలో 15 నుండి 29 ఏళ్ల వయస్సు గల యువ జనాభా 42 కోట్ల మంది ఉన్నారు. వీరు మొత్తం జనాభాలో సుమారు 29 శాతం ఉన్నారు. భారతదేశ భవిష్యత్తుకు యువతే మూల స్తంభాలు. వారి కలలు, ఆశయాలు, శక్తి దేశాభివృద్ధికి చోదక శక్తులు. నేటి యువత కేవలం రేపటి నాయకులు మాత్రమే కాదు, నేటి మార్పులకూ నాయకులు. సాంకేతికతను, సృజనాత్మకతను ఉపయోగించి దేశాన్ని సరికొత్త శిఖరాలకు చేరుస్తున్నారు. కష్టాలకు వెరవని ధైర్యం, సరికొత్త ఆలోచనలతో ముందుకు సాగే పట్టుదల, సమాజంలో మార్పు తీసుకురావాలన్న తపన - ఇవే భారత యువతకు ఉన్న ముఖ్య లక్షణాలు. అవకాశాలను అందిపుచ్చుకుంటూ, సవాళ్ళను ఎదుర్కొంటూ, భారత యువత కొత్త చరిత్రను లిఖిస్తోంది. వారి శక్తి, సామర్థ్యం దేశ ప్రగతికి కొత్త దిశానిర్దేశం చేస్తాయి. ప్రస్తుత యువత వివిధ దేశాల యువతతో కలిసి వాతావరణ మార్పు, టెర్రరిజం, ఆర్థిక అసమానతలు వంటి అంతర్జాతీయ సమస్యలపై పనిచేస్తున్నారు. ఐక్యరాజ్యసమితి యూత్ ఫోరం వంటి అంతర్జాతీయ వేదికలపై మాతృదేశ గళాన్ని వినిపిస్తున్నారు. సాంకేతికతను ఉపయోగించి యువ పారిశ్రామికవేత్తలు కొత్త స్టార్టప్లను స్థాపించి, సామాజిక సమస్యలకు వినూత్న పరిష్కారాలను అందిస్తున్నారు. ఈ సానుకూల అంశాలతో పాటు, తమ కలలు, ఆకాంక్షలను నెరవేర్చుకోవడానికి యువత కొన్ని సవాళ్లను కూడా ఎదుర్కొంటున్నారు. ఈ సవాళ్లు కేవలం వ్యక్తిగత సమస్యలు కాదు.

**యువత ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లు:** భారతీయ విద్యా వ్యవస్థ సిద్ధాంతపరమైన జ్ఞానానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోంది. కానీ పరిశ్రమలకు అవసరమైన ఆచరణాత్మక నైపుణ్యాలను అందించడంలో విఫలమవుతోంది. దీని ఫలితంగా, ఉన్నత విద్య పూర్తి చేసిన యువతలో కూడా నిరుద్యోగ రేటు ఎక్కువగా ఉంది. పట్టభద్రులలో నిరుద్యోగ రేటు 29.1%గా ఉందని అంతర్జాతీయ కార్మిక సంస్థ - భారతదేశ ఉపాధి నివేదిక 2024 తెలిపింది. ఇది వారి నైపుణ్యాలకు, ఉద్యోగ మార్కెట్ అవసరాలకు మధ్య ఉన్న అంతరాన్ని స్పష్టంగా సూచిస్తోంది. ఉద్యోగ లేమి, ఆర్థిక అనిశ్చితి, సామాజిక ఒత్తిళ్లు, పోటీ వాతావరణం వంటివి యువతపై తీవ్రమైన మానసిక ఒత్తిడిని పెంచుతున్నాయి. జాతీయ నేర గణాంక సంస్థ గణాంకాల ప్రకారం, దేశంలో రోజుకు సుమారు 30 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. ఇది యువతలో పెరుగుతున్న మానసిక ఆరోగ్య సమస్యలకు, తగిన మద్దతు వ్యవస్థ లేకపోవడానికి స్పష్టమైన నిదర్శనం. భారతదేశం డిజిటల్ విప్లవంలో దూసుకుపోతున్నప్పటికీ, గ్రామీణ, పట్టణ యువత మధ్య డిజిటల్ విభజన ఇంకా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ కనెక్టివిటీ, స్మార్ట్ఫోన్ల లభ్యత తక్కువగా ఉన్నాయి. ఇది వారికి ఆన్లైన్ విద్య, ఉద్యోగ అవకాశాలు, సమాచారం అందుబాటులోకి రాకుండా అడ్డుకుంటోంది. 2023లో సెంటర్ ఫర్ డిజిటల్ ఫైనాన్షియల్ ఇంక్లూజన్ విడుదల చేసిన నివేదిక ప్రకారం, గ్రామీణ యువతలో కేవలం 35% మందికి మాత్రమే ఇంటర్నెట్ సౌకర్యం అందుబాటులో ఉంది. యువత జనాభా ఎక్కువగా ఉన్నప్పటికీ, రాజకీయ నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో వారి భాగస్వామ్యం తక్కువగా ఉంది. రాజకీయ రంగంలో మార్పులు తీసుకురావాలన్న ఆసక్తి ఉన్నప్పటికీ, అందుకు తగిన మార్గదర్శకత్వం, ప్రోత్సాహం లభించడం లేదు. దీనివల్ల విధానాల రూపకల్పన, అమలులో తమ గళాన్ని వినిపించలేకపోతున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రాజెక్టుల వంటి వాటిలో అవినీతి కారణంగా యువత నిరాశకు గురవుతున్నారు. మెరిట్ ఉన్నప్పటికీ, సరైన అవకాశాలు లభించకపోవడం వారిలో అసంతృప్తిని పెంచుతోంది. పారదర్శకత లోపించడం వల్ల ప్రభుత్వ వ్యవస్థలపై వారికి నమ్మకం సన్నగిల్లుతోంది. మహిళా యువత ఇంకా అనేక రంగాల్లో అసమానతలను ఎదుర్కొంటున్నారు. విద్య, ఉద్యోగ అవకాశాలు, సమాజంలో గుర్తింపు వంటి విషయాల్లో వారికి పురుషులతో సమాన అవకాశాలు లభించడం లేదు. ఇది దేశ అభివృద్ధికి ఒక పెద్ద అడ్డంకిగా ఉంది.

**పరిష్కార మార్గాలు:** నైపుణ్యాల అంతరాన్ని తగ్గించడానికి, పాఠ్య ప్రణాళికలో మార్పులు తీసుకురావాలి. భవిష్యత్తు అవసరాలకు తగ్గట్టుగా విద్యా వ్యవస్థను సంస్కరించాలి. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఆచరణాత్మక శిక్షణ, ఇంటర్న్షిప్లను తప్పనిసరి చేయాలి. స్కిల్ ఇండియా మిషన్ వంటి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలి. విద్యా సంస్థలు, కార్యాలయాల్లో మానసిక ఆరోగ్య కౌన్సిలింగ్, అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలి. యువతకు సహాయం అందించే హెల్ప్లైన్లను ఏర్పాటు చేసి, వాటి గురించి విస్తృతంగా ప్రచారం చేయాలి. గ్రామీణ ప్రాంతాల్లో హై-స్పీడ్ ఇంటర్నెట్ సదుపాయాన్ని విస్తరించాలి. డిజిటల్ అక్షరాస్యతను పెంచేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో కార్యక్రమాలను చేపట్టాలి. ఉపాధి అవకాశాలను కల్పించడానికి స్టార్టప్లను, చిన్న మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించాలి. వీటికి అవసరమైన ఆర్థిక వనరులు, సరళమైన రుణ విధానాలను అందుబాటులోకి తీసుకురావాలి. పాఠశాలలు, కళాశాలల్లో రాజకీయ వ్యవస్థ, పౌర బాధ్యతలపై అవగాహన కల్పించాలి. యువత రాజకీయాల్లో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించడానికి యువ పార్లమెంట్లు, డిబేట్ల వంటి కార్యక్రమాలను నిర్వహించాలి. రాజకీయ నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో యువత భాగస్వామ్యాన్ని పెంచాలి. పంచాయతీల నుండి పార్లమెంట్ వరకు యువతకు మరింత ప్రాతినిధ్యం కల్పించాలి. ప్రభుత్వ వ్యవస్థల్లో పారదర్శకతను పెంచడానికి డిజిటల్ టెక్నాలజీని ఉపయోగించాలి. ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు, ప్రాజెక్టుల కేటాయింపుల్లో పారదర్శకతను కచ్చితంగా పాటించాలి. అవినీతికి వ్యతిరేకంగా పోరాడే యువ సంస్థలకు మద్దతు ఇవ్వాలి. పాఠశాలల నుంచే లింగ సమానత్వం గురించి బోధించాలి. మహిళా యువతకు విద్య, ఉపాధిలో సమాన అవకాశాలు కల్పించాలి. ఉద్యోగాల్లో లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పించే చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి.

**అందరి సహకారం అవసరం:**

రేపటి భారతదేశానికి పునాదులు వేయగల యువత భవిష్యత్తుకు సంబంధించిన సవాళ్ళను పరిష్కరించడం ద్వారా, మన దేశంలోని యువత శక్తిని పూర్తిగా వినియోగించుకోవచ్చు. ఇది దేశాన్ని సుస్థిర అభివృద్ధి లక్ష్యాల దిశగా వేగంగా నడిపిస్తుంది. వీటి కోసం ప్రభుత్వాలు, విద్యా సంస్థలు, సమాజం కలిసికట్టుగా, వేగంగా అడుగులు వేయాలి. అప్పుడే యువ భారతం నిజమైన శక్తిగా మారి, దేశాన్ని సుస్థిర అభివృద్ధి వైపు నడిపిస్తుంది.

# బిజినెస్

## ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్ మూడువేల కోట్లు దాటి విజయగాథ



ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్ 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికం (ఆర్థిక సంవత్సరం 26 త్రైమాసికం)లో ₹777.4 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసి, సంవత్సరాంతం ఆదాయం ₹3,000 కోట్లు దాటినట్లు ప్రకటించింది. నికర లాభం 44.4% పెరిగి ₹10.4 కోట్లకు చేరగా, ఇబిఐటిడిఎ ₹81.8 కోట్లుగా నమోదైంది. వినియోగదారుల డిపాజిట్లు 27.2% పెరిగి ₹3,743 కోట్లకు చేరాయి. బ్యాంక్ యొక్క వార్షిక జీఎంవి ₹4,260 బిలియన్లకు పెరగడం ద్వారా దేశంలోని మూడవ అతిపెద్ద మొబైల్ బ్యాంకుగా స్థిరపడింది.
బ్యాంక్ ప్రవేశపెట్టిన సేఫ్ సెకండ్ అకౌంట్ అనే సురక్షిత డిజిటల్ అకౌంట్‌తో వినియోగదారులలో భద్రతపై అవగాహన పెరిగింది. ఇది కనీస మినిమమ్ బ్యాలెన్స్ అవసరం లేకుండా ప్రతి రోజూ డిజిటల్ లావాదేవీల కోసం రూపొందించబడింది. అకౌంట్ స్లీప్ మోడ్, యూజర్ డిఫైండ్ లిమిట్లు, ఫ్రాడ్ అలెర్ట్స్, మరియు ఏఐ ఆధారిత రక్షణ విధానాలు వినియోగదారుల విశ్వాసాన్ని పెంచాయి. బ్యాంక్ ప్రస్తుతం రూపే ఆన్-ది-గో కార్డులలో దేశంలో అగ్రస్థానంలో ఉంది, 3.3 మిలియన్లకు పైగా వినియోగదారులు మెట్రో నెట్‌వర్కుల ట్రాన్సిట్ చెల్లింపులకు దీనిని ఉపయోగిస్తున్నారు. ప్రస్తుతం 500,000 బ్యాంకింగ్ పాయింట్లను నిర్వహిస్తున్న ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్, ఇందులో 20% మహిళా బ్యాంక్ దెంట్లు ఆధ్వర్యం వహిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలకు బ్యాంకింగ్ సౌకర్యాలు అందిస్తూ, నెలకు సుమారు ₹8,800 కోట్ల నగదు డిజిటైజ్ చేస్తోంది. బ్యాంక్ ప్రతి సంవత్సరం 12 బిలియన్ లావాదేవీలను నిర్వహిస్తోంది. మల్టీచానెల్ బి2బి డిజిటల్ పేమెంట్స్‌లోనూ బ్యాంక్ వేగంగా అభివృద్ధి చెందుతోంది.

## గ్రాన్యూల్స్ ఇండియా ఆర్థిక ఫలితాలు వెల్లడి

గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ రూ. 12,101 మిలియన్ ఆదాయంతో ఆర్థిక సంవత్సరం త్రైమాసికం 26 త్రైమాసికానికి 3% ఏడాది ప్రాతిపదికన వృద్ధిని నమోదు చేసింది. అయితే ఇబిఐటిడిఎ రూ. 2,467 మిలియన్‌గా ఉండగా, ఇది 5% తగ్గుదలను చూపించింది. శుద్ధ లాభం రూ. 1,126 మిలియన్‌గా ఉండి, గత ఏడాదితో పోలిస్తే 16% తగ్గింది. కంపెనీ ఆదాయంలో అధిక భాగం ముగింపుల ఉత్పత్తుల ద్వారా వచ్చింది. ఈ త్రైమాసికంలో సెన్ కెమికల్స్ ఏజీ ఆర్థిక వివరాలు కూడా కలిపి చూపబడ్డాయి. ఎపిఐలు, పిఎఫ్ఐలు, ఎఫ్‌డిలు మరియు పిప్లైడ్లు/సిడిఎంఓలు వరుసగా 14%, 10%, 74% మరియు 2% ఆదాయాన్ని కల్పించాయి. రోస్ 16.0%గా ఉంది, గత ఏడాది ఇది 16.6% ఉండింది. నికర ఋణం రూ. 9,480 మిలియన్‌గా ఉండగా, నికర ఋణం-ఇబిఐటిడిఎ నిష్పత్తి 0.96గా ఉంది.

కంపెనీ ఆపరేషన్ల నుండి రూ. 2,806 మిలియన్ నగదు ప్రవాహాన్ని సాధించింది. గగిల్లాపూర్ యూనిట్‌లో ఇయు జీఎంపి సర్టిఫికేషన్ లభించగా, బొంతపల్లి, వర్జీనియా మరియు జీవన శాస్త్ర విభాగాల్లో యుఎస్ఎఫ్‌డిఎ తనిఖీలు విజయవంతంగా పూర్తయ్యాయి. సిడిఎంఓ రంగంలో అస్పెలిస్ ప్లాట్‌ఫామ్ ద్వారా సెన్ కెమికల్స్ సమీకరణం భవిష్యత్ వృద్ధికి దోహదం చేస్తుందని సంస్థ ఛైర్మన్ తెలిపారు.

## అపోలో ఆసుపత్రుల అద్భుత ఆర్థిక ప్రగతి

అపోలో ఆసుపత్రులు ఆర్థిక సంవత్సరం 26 మొదటి త్రైమాసికంలో 15% వార్షిక వృద్ధితో రూ. 5,842 కోట్ల ఆదాయాన్ని సాధించాయి. ఇబిఐటిడిఎ 26% పెరిగి రూ. 852 కోట్లకు చేరగా, నికర లాభం 42% పెరిగి రూ. 433 కోట్లుగా నమోదైంది. అపోలో హెల్త్‌కో, అపోలో 24ం7 వంటి విభాగాలు ఆకట్టుకునే వృద్ధిని కనబరిచాయి. డిజిటల్ రంగంలో రూ. 682 కోట్ల జిఎంవిను నమోదు చేశారు. అపోలో హెల్త్‌టెక్ డిమర్జర్ ప్రకటన ద్వారా వాటాదారుల కోసం విలువను అన్‌లాక్ చేయనున్నారు.వివిధ రాష్ట్రాల్లో హాస్పిటల్స్ విస్తరణతో పాటు, 4,300 కంటే ఎక్కువ పడకల్ని వచ్చే 3%-%4 ఏళ్లలో పెంచే యోచనలో ఉన్నారు. బెంగుళూరులో 700 పడకల విస్తరణ ప్రకటనతో అక్కడ మొత్తం బలాన్ని 1,500 పడకలుగా పెంచుతున్నారు. హైదరాబాద్‌లో జూబ్లీహిల్స్, సికింద్రాబాద్, గచ్చిబౌలిలో కొత్త యూనిట్లు తెరుచుకుంటున్నాయి. అపోలో చైల్డ్రన్స్ హాస్పిటల్ 6,000 పీడియాట్రిక్ కార్డియాక్ శస్త్రచికిత్సలు పూర్తి చేసి మైలురాయిని సాధించింది.

ప్రతిరోజూ 74,000 డిజిటల్ ఆర్డర్లతో అపోలో 24ం7 విభాగం నిలకడగా పెరుగుతూ ఉంది. అధునాతన దయాగ్నస్టిక్స్, ఏఐ ఆధారిత ఆరోగ్య నిర్వహణ పథకాలతో 'అపోలో జెన్' ప్రారంభించారు. సమాజ సేవలో భాగంగా 2 లక్షల మందికి పైగా ప్రయోజనం కలిగేలా సిఎస్ఆర్ కార్యక్రమాలు అమలు చేశారు. ఆరోగ్య పరిరక్షణ, మానసిక ఆరోగ్యం, పోషణ, వృద్ధుల సంరక్షణ వంటి రంగాల్లో అపోలో ఫౌండేషన్ విస్తృతంగా సేవలందిస్తోంది.

## "సురక్ష సంకల్ప్"తో మిస్సింగ్ మిడిల్‌కు హెల్త్ బీమా

భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో, ఫోన్‌పేతో కలిసి "సురక్ష సంకల్ప్" అనే కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రారంభించింది. దీని లక్ష్యం %-% ఇప్పటివరకు ఎలాంటి ఆరోగ్య బీమా పరిధిలోకి రాని దాదాపు 40 కోట్ల మందికి సరసమైన ఆరోగ్య భద్రత కల్పించడం. 'మిస్సింగ్ మిడిల్'గా పిలవబడే దిగువ మధ్యతరగతి, అసంఘటిత కార్మికులు, గిగ్ వర్కర్లు తదితరులకు డిజిటల్ వేదిక ద్వారా అందుబాటులోకి తీసుకువస్తున్నారు.ఈ ప్లాన్‌లో ₹3 లక్షల ఇన్‌పేషెంట్ హాస్పిటలైజేషన్ కవరేజ్, రోజుకు ₹2,000 వరకు ఆసుపత్రిలో ఉండే కాలానికి అర్హత, టెలీ-కన్సల్టేషన్, ఔట్‌పేషెంట్ సేవలు, కంజ్యూమబుల్ ఖర్చులు, వ్యక్తిగత ప్రమాద భద్రత, వెక్టర్ వ్యాధుల కవరేజ్ వంటి సమగ్ర ప్రయోజనాలు ఉన్నాయి. రోజుకు ₹12 నుండి మొదలయ్యే ఈ ప్లాన్, హైదరాబాద్, నాగ్‌పూర్, మధురైలో ప్రారంభమై త్వరలో ఇతర నగరాల్లో అందుబాటులోకి రానుంది.

## రెమీడియం లైఫ్‌కేర్ క్యూ1లో రికార్డ్ లాభం

రెమీడియం లైఫ్‌కేర్ లిమిటెడ్ 2025%-%26 ఆర్థిక సంవత్సరం (ఆర్థిక సంవత్సరం 26)ను శక్తివంతంగా ప్రారంభించింది. జూన్ 30, 2025తో ముగిసిన తొలి త్రైమాసికంలో కంపెనీ ₹464.88 లక్షల నికర లాభం (పిఎటి)తో గత త్రైమాసిక నష్టాన్ని తిప్పికొట్టింది. ఈ లాభం ఆర్థిక సంవత్సరం 25 మొత్తం లాభం అయిన ₹212.94 లక్షల కంటే రెట్టింపు కావడం గమనార్హం.ఈ త్రైమాసికంలో రెమీడియం ₹11,336.67 లక్షల ఆదాయం ఆర్జించగా, పన్నుకు ముందు లాభం (పిబిటి) ₹571.23 లక్షలకు చేరింది. ఇది ఖర్చుల నియంత్రణ, ఆపరేషన్ సామర్థ్యాలు మెరుగుపరిచినదానికి నిదర్శనం.ఈ విజయంపై స్పందించిన మేనేజింగ్ డైరెక్టర్ ఆదర్శ్ ముంజాల్, వ్యూహాత్మక దృష్టి, ఆర్థిక క్రమశిక్షణ, కీలక ఆరోగ్య సంరక్షణ, ఔషధ విభాగాల దృఢత ఈ వృద్ధికి బలమన్నారు. రాబోయే త్రైమాసికాల్లో ఇదే ఊపు కొనసాగుతుందని తెలిపారు.ఈ పనితీరుపై వ్యాఖ్యానిస్తూ, రెమీడియం లైఫ్‌కేర్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఆదర్శ్ ముంజాల్ ఇలా అన్నారు: "ఈ త్రైమాసికం రెమీడియం లైఫ్‌కేర్‌కు ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది.

## ప్రపంచ సెయిలింగ్‌లో హైదరాబాద్ యువతీరు మెరిసారు



చెక్ రిపబ్లిక్‌లోని లేక్ లిప్నో వేదికగా జరిగిన అండర్-17 క్యాడెట్ క్లాస్ ప్రపంచ సెయిలింగ్ చాంపియన్‌షిప్‌లో హైదరాబాద్‌కు చెందిన 14 ఏళ్ల యువ సెయిలర్లు వినోద్ దండు మరియు బద్రీనాథ్ నిరుడు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. ప్రపంచవ్యాప్తంగా 104 బోట్లతో పోటీ చేసిన ఈ ఈవెంట్‌లో వీరు రెండు రేసుల్లో సింగిల్-డిజిట్ ఫినిష్ సాధించగా, ఒక రేసులో రెండో స్థానంలో నిలిచారు. మొత్తంగా 14వ స్థానంలో నిలిచి దేశానికి గౌరవాన్ని తీసుకువచ్చారు.వీరు సికింద్రాబాద్ ప్రభుత్వ పాఠశాలలకు చెందినవారు కాగా, యాచ్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ద్వారా హెడ్ కోచ్ సుహీమ్ షేక్ ఆధ్వర్యంలో కేవలం రెండు నెలల శిక్షణతోనే ప్రపంచస్థాయికి అర్హత పొందారు. కోచ్ సుహీమ్ తీసుకువచ్చిన క్యాడెట్ క్లాస్ డబుల్ హ్యాండెడ్ బోట్ ద్వారా యువతకి ఉన్నత స్థాయి శిక్షణ అందుతుంది.ఈ విజయాన్ని బేస్‌గా చేసుకుని, వీరు ఇప్పుడు 2026లో ఇటలీలో జరగబోయే ప్రపంచ చాంపియన్‌షిప్‌లో పతకం సాధించడమే లక్ష్యంగా శిక్షణ కొనసాగిస్తున్నారు. అలాగే, ఆసియా గేమ్స్ కోసం పెద్ద బోట్లపై శిక్షణ కూడా ప్రారంభించనున్నారు.

## కలిసొచ్చిన ద్రవ్యోల్బణ గణాంకాలు..



ఇంటర్నెట్ డెస్క్: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. ఆసియా మార్కెట్‌ల నుంచి సానుకూల సంకేతాలు, ఆటో, మెటల్, ఫార్మా షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో రాణించాయి. అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాలు అంచనాలకు తగ్గట్టు రావడంతో సెప్టెంబర్‌లో ఫెడ్ వడ్డీ రేట్లలో కోత ఉంటుందన్న అంచనాలతో ఆసియా మార్కెట్లతో పాటు మన మార్కెట్ సూచీలు రాణించాయి. దేశీయంగానూ రిటైల్ ద్రవ్యోల్బణం 8 ఏళ్ల కనిష్ఠానికి చేరడం పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. ఈ క్రమంలో నిఫ్టీ మళ్లీ 24,600 స్థాయిని అందుకుంది.ఆసియా మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో సెన్సెక్స్ ఉదయం 80,492.17 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,235.59) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 80,683.74 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 304.32 పాయింట్ల లాభంతో 80,539.91 వద్ద ముగిసింది. నిఫ్టీ 131.95 పాయింట్ల లాభంతో 24,619.35 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 87.43గా ఉంది.ఎ
సెన్సెక్స్ 30 సూచీలో బీఈఎల్, ఎటెర్నెల్, కోటక్ మహీంద్రా బ్యాంక్, టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అదానీ పోర్ట్స్, ఐటీసీ, అల్ట్రాటెక్ సిమెంట్, టైటాన్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 65.68 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3,364.10 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## వందనం వీరులకు 'రియల్ హీరోస్'



భారతదేశ 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, వయోజనుల కోసం రూపొందిన లైఫ్‌స్టైల్ యాప్ జెన్ ఎస్ లైఫ్, "రియల్ హీరోస్" పేరుతో సైనికులూ, స్వాతంత్ర్య సమరయోధులకూ అంకితమైన భావోద్వేగాత్మక చిత్రాన్ని అందిస్తోంది. అనిర్బన్ భట్టాచార్య దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం ఆగస్టు 15 ఉదయం 11 గంటలకు సోనీ ఎల్ఐవి యూట్యూబ్ ఛానెల్లో ప్రదర్శించబడుతుంది.
ఇందులో పలు తరం వీరుల అసాధారణమైన కథలు దృశ్యరూపంలో కనిపిస్తాయి.
ఈ చిత్రంలో లెఫ్టినెంట్ జనరల్ సంజయ్ కులకర్ణి, కెప్టెన్ డిపికే పిళ్లై, డాక్టర్ జీ.జీ.పారిక్, బ్రిగేడియర్ శంషేర్ సింగ్, గౌర్ హరి దాస్, కమోడోర్ భడా వంటి దాదాపు పది మంది మహానుభావుల నిజ జీవిత అనుభవాలు పొందుపరిచారు. వీరిలో కొందరు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనగా, మరికొందరు భారత సైన్యంలో సేవలందించి తమ జీవితాలను త్యాగం చేశారు.
వీరి మాటల్లో దేశభక్తి, నైతిక విలువలు, సేవా తపన స్పష్టంగా కనిపిస్తాయి."రియల్ హీరోస్" చిత్రం ద్వారా జెన్ ఎస్ లైఫ్ సంస్థ భారత వృద్ధులను గౌరవించడమే కాకుండా, యువతకు స్ఫూర్తినిచ్చే ప్రయత్నం చేసింది.
ఈ చిత్రం కేవలం యుద్ధ కథలు కాకుండా, మానవీయత, త్యాగం, ధైర్యం, వినయం వంటి విలువలపై కూడా దృష్టి పెట్టింది. దేశ చరిత్రను జీవితంగా చూసిన ఈ వృద్ధుల గొంతులను భవిష్యత్తు తరాలకు అందించాలనే లక్ష్యంతో ఈ చిత్రాన్ని రూపొందించారని దర్శకుడు భట్టాచార్య తెలిపారు.
జెన్ ఎస్ లైఫ్ అనేది జెన్స్కీ ట్రైబ్ ప్రైవేట్ లిమిటెడ్. చేత ప్రారంభించబడిన, 55ం వయస్సు ఉన్నవారికోసం ప్రత్యేకంగా రూపొందించిన యాప్. ఇది ఆరోగ్యం, భద్రత, ఆర్థిక సేవలు, కమ్యూనిటీ, ట్రావెల్, వెల్నెస్ మొదలైన విభాగాల్లో 30ం విశ్వసనీయ భాగస్వాములతో కలసి సేవలందిస్తుంది. వార్షిక సిల్వర్ మెంబర్‌షిప్ ₹990 మరియు గోల్డ్ మెంబర్‌షిప్ ₹4,900తో ప్రత్యేక ప్రయోజనాలు అందుబాటులో ఉన్నాయి.

## స్వాతంత్ర్య దినోత్సవాన్ని అనుభవించే రంగుల సందేశం




జెఎస్‌డబ్ల్యు పెయింట్స్ తాజాగా విడుదల చేసిన స్వాతంత్ర్య దినోత్సవ ప్రచార చిత్రం దేశభక్తిని కొత్త కోణంలో చూపిస్తుంది. ఇందులో ఒక తండ్రి-కొడుకుల మధురమైన సంబంధం ద్వారా జెండా రంగులను ఎలా అనుభవించవచ్చో చూపించారు. చూపు లేని తండ్రికి కొడుకు చేతితో తాను వేసిన త్రివర్ణ పతాకాన్ని స్పృశన ద్వారా అనుభవింపజేస్తాడు. జెండా రంగులు కేవలం దృశ్యాలకు మాత్రమే కాకుండా, భావోద్వేగాల ద్వారా అనుభవించగలమన్న సందేశాన్ని ఇది అందిస్తుంది. "ఖూబ్సూరతి, దిల్ కి ఆంఖోం సే భి దేఖీ జా సకే" అనే పిలుపుతో సినిమా ముగుస్తుంది.
ఈ ప్రచారం జెఎస్‌డబ్ల్యు పెయింట్స్ యొక్క "అందంగా ఆలోచించండి" తత్వాన్ని ప్రతిబింబిస్తుంది. అందం అనేది కేవలం చూపులోనే కాదు, భావనలోనూ ఉందని, ఇది మానవ అనుబంధాన్ని, సృజనాత్మకతను చాటుతుంది. చిత్రంలో చూపు లేని వ్యక్తిని యథార్థంగా చూపించడం ద్వారా అందం యొక్క నిర్వచనాన్ని సవాలు చేస్తూ, ప్రామాణికతను నిలబెట్టారు. ఇది ఒక ప్రకటన చిత్రం మాత్రమే కాకుండా, అనూహ్యమైన దృశ్యాలలోను 'అందంగా ఆలోచించండి' ఎలా జీవించగలదో చూపించే ప్రయత్నం.

## డిజిటల్ బ్యాంకింగ్‌లో యెస్ బ్యాంక్ ఆధిక్యం

యెస్ బ్యాంక్ 2025-26 ఆర్థిక సంవత్సరపు మొదటి త్రైమాసికంలో డిజిటల్ బ్యాంకింగ్ రంగంలో అగ్రస్థానంలో నిలిచింది. ద యూపీఐ లావాదేవీల్లో 55.3% పేయీ మార్కెట్ షేర్‌తో మరియు 33.3% పేయర్ షేర్‌తో దేశంలో ప్రధాన డిజిటల్ బ్యాంకింగ్ భాగస్వామిగా మారింది. అదేవిధంగా, ఆధార్ ఆధారిత చెల్లింపుల వ్యవస్థలో (ఎఇపిఎస్) దాదాపు 30% లావాదేవీలు యెస్ బ్యాంక్ ద్వారా జరిగాయి. 7.9 లక్షల పైగా ఔట్‌లెట్లు, 24% నెట్ షేర్‌తో దేశవ్యాప్తంగా తన నెట్‌వర్క్‌ను విస్తరించింది.
టెక్నాలజీ ఆధారిత దృక్పథం, 1,500కి పైగా ఎపిఐలతో సమగ్రీకరణ, 'ఐరిస్' మరియు 'ఐరిస్ బిజ్' యాప్‌ల ద్వారా 90%కి పైగా ఖాతాలు మరియు కార్డులను డిజిటల్‌గా అందించడం ద్వారా యెస్ బ్యాంక్ వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరిచింది. సిబిడిసి, ఒసిఎన్, ఒఎన్‌డిసి వంటి డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్‌లో కీలక పాత్ర పోషిస్తూ, 'బ్యాంకుకు డెలివరీ చేయండి' వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా దేశవ్యాప్తంగా ఆర్థిక ప్రాప్యతను పెంపొందిస్తోంది.
వినియోగదారుల నమ్మకం, అభివృద్ధి దృష్టితో యెస్ బ్యాంక్ డిజిటల్ ఆర్థిక రంగంలో మరింత లోతుగా భాగస్వామ్యం కావాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## టాటా క్లిక్ లగ్జరీతో సబ్యసాచీ డిజిటల్ ఆభరణాల బూటిక్ ప్రారంభం



సబ్యసాచీ కలకత్తా మరియు టాటా క్లిక్ లగ్జరీ భాగస్వామ్యంలో, భారతదేశపు మొట్టమొదటి డిజిటల్ జువెలరీ బూటిక్ ఆగస్టు 21, 2025న ప్రారంభం కానుంది. ఈ డిజిటల్ బూటిక్ ద్వారా 18 క్యారెట్ల బంగారం, ప్రకృతిసిద్ధమైన పూసలు, వజ్రాలు, రత్నాలు మరియు సబ్యసాచీ ప్రత్యేక శిల్పకళతో రూపొందించిన ఫైన్ జువెలరీ కలెక్షన్లు అందుబాటులోకి వస్తాయి. రాయల్ బెంగాల్ హెరిటేజ్, డైమండ్, పర్ల్, సుందర్‌బన్స్, టైగర్ స్ట్రైప్, షాలిమార్, టైగర్ ఐ వంటి అనేక ప్రత్యేక శ్రేణులు ఇందులో ఉంటాయి. ఈ ఆభరణాలు రోజు తరిగే అందాన్ని కలిగి ఉండేలా డిజైన్ చేయబడ్డాయి.
ఈ భాగస్వామ్యం ద్వారా సబ్యసాచీ కళను డిజిటల్ ప్రపంచంలోకి తీసుకురావడమే కాకుండా, దేశంలోని ప్రతి ప్రాంతానికి, ముఖ్యంగా రెండవ, మూడవ స్థాయి పట్టణాలకు అందించేందుకు అవకాశం కలుగుతుంది. వ్యక్తిగతీకరించిన షాపింగ్ అనుభవం, నిపుణుల సహకారం ద్వారా వినియోగదారులకు వారి శైలికి తగ్గ ఆభరణాలు ఎంపిక చేసుకునే వెసులుబాటు ఉంటుంది. విలువ ఆధారంగా రూపొందించిన ఈ ఆభరణాలు, సబ్యసాచీ బ్రాండ్ యొక్క నమ్మకాన్ని, నాణ్యతను, మరియు సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తాయి. డిజిటల్ లగ్జరీ విభాగంలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలవనుంది.

## 'కూలీ' కోసం అమెజాన్ ఇండియా వినూత్న ప్రచారం




అమెజాన్ ఇండియా, తొలిసారిగా ఓ థియేట్రికల్ సినిమా విడుదల కోసం డెలివరీ బాక్స్‌లపై ప్రచారాన్ని ప్రారంభించింది. రజినీకాంత్, ఆమిర్ ఖాన్, ఉపేంద్ర, నాగార్జున, సౌబిన్ షాహిర్, శృతిహాసన్, పూజా హెగ్డే వంటి ప్రముఖ తారాగణంతో తెరకెక్కిన "కూలీ" సినిమా ప్రచారంలో భాగంగా, 4 లక్షలకుపైగా డెలివరీ బాక్సులను చలనచిత్ర గ్లామర్‌తో తీర్చిదిద్దారు. ఈ బాక్సులపై సినిమాకు సంబంధించిన ఆకర్షణీయమైన చిత్రాలు, ప్రత్యేకమైన పర్ఫొరేటెడ్ కూలీ బ్యాడ్జ్ ఉంటాయి. ఈ బ్యాడ్జ్‌ను వినియోగదారులు సేకరించగలిగేలా రూపొందించడం ద్వారా, వారికి ఒక వినోదాత్మక అనుభూతిని అందించడమే ఈ ప్రచార లక్ష్యం.
ఈ వినూత్న ప్రచారంపై అమెజాన్ ఇండియా ఆపరేషన్స్ ఉపాధ్యక్షుడు అభినవ్ సింగ్ మాట్లాడుతూ, "కూలీ సినిమా మాయాజాలాన్ని నేరుగా అభిమానుల గృహాల వరకూ తీసుకురావడం మాకు గర్వకారణం," అన్నారు. డెలివరీ నెట్‌వర్క్‌ను ఒక బ్రాండ్ కమ్యూనికేషన్ ఛానెల్‌గా ఉపయోగించడమో, వినియోగదారుల ఇంటి వద్దకే అనుభవాన్ని అందించడమో, అన్నీ కలిపి ఈ ప్రచారాన్ని ప్రత్యేకతగా నిలిపాయి.
ఖుషీ అడ్వర్టైజింగ్ సహకారంతో రూపొందిన ఈ ప్రచారం, సినిమాల ప్రమోషన్‌లో ఒక కొత్త ఒరవడిని నెలకొల్పుతోంది. ఆగస్టు 14న సినిమా విడుదలకు ముందుగా, ఈ ప్రచారం సినిమా ఆవిష్కరణను ప్రాముఖ్యతతో ప్రజల్లోకి తీసుకెళ్తోంది.

## యెజ్డీ రోడ్‌స్టర్ 2025 - తిరుగుబాటు రైడర్లకు శక్తివంతమైన శిల్పం



యెజ్డీ మోటార్‌సైకిళ్లు 2025లో "బోర్న్ అవుట్ ఆఫ్ లైన్" తత్వంతో రూపొందించిన కొత్త యెజ్డీ రోడ్‌స్టర్‌ను విడుదల చేసింది. ఇది ప్రత్యేకంగా డిజైన్, శక్తి, పర్సనలైజేషన్‌ను కలిపిన క్లాసిక్ మోటార్‌సైకిల్. 350%ఎఎ% అల్ఫా2 లిక్విడ్ కూల్డ్ ఇంజిన్, 6-గేర్ బాక్స్, అసిస్ట్ %డ% స్లిప్పర్ క్లచ్‌తో ఇది విభాగంలోనే ముందంజలో ఉంది. సగటున 350 కి.మీ పరిధిని కలిగిన 12.5 లీటర్ల ఫ్యూయల్ ట్యాంక్‌తో, టూరింగ్‌ను తేలికగా అనుభవించడానికి వీలుగా ఉంటుంది.ఈ బైక్ ప్రధానంగా వ్యక్తిగతీకరణపై దృష్టి సారించింది. ఆరు ఫ్యాక్టరీ-బ్యాక్డ్ కిట్‌లతోపాటు 50కి పైగా కాంబినేషన్లు అందుబాటులో ఉన్నాయి. బైక్‌ను సొంత శైలిలో మార్చుకునే అవకాశాన్ని ఈ బైక్ కల్పిస్తోంది. మోడ్యులర్ సీటింగ్ ద్వారా బొబర్ స్టైల్ సోలో సీట్ నుంచి టూరింగ్ సీట్ వరకూ మార్చుకోవచ్చు. ప్రత్యేకంగా 'ఫరావహర్' గుర్తుతోపాటు '69' డెకల్స్ బ్రాండ్ వారసత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయి.
వివిధ రంగుల వేరియంట్లు ం షార్క్ స్కిన్ బ్లూ, స్మోక్ గ్రే, బ్లడ్‌రష్ మారూన్, సావేజ్ గ్రీన్ మరియు ప్రీమియం వేరియంట్ షాడో బ్లాక్ ం వినియోగదారుల వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించేలా రూపొందించబడ్డాయి. అత్యుత్తమ బ్రేకింగ్, హ్యాండ్లింగ్, డ్యూయల్ చానెల్ ఏబీఎస్, ఫ్రంట్ మరియు రియర్ డిస్క్ బ్రేక్స్ వలన ఇది రైడింగ్‌లో భద్రతను కల్పిస్తుంది.

## ఎల్ అండ్ టి, ఇటోచు గ్రీన్ అమ్మోనియా ఒప్పందం

లార్సన్ అండ్ టూబ్రోకి చెందిన ఎల్ అండ్ టి ఎనర్జీ గ్రీన్‌టెక్ లిమిటెడ్ (ఎల్టీఈజీ) జపాన్‌కు చెందిన ఇటోచు కార్పొరేషన్‌తో కలిసి గుజరాత్‌లోని కాండ్లాలో 300 కేటీపీఏ గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్ట్ అభివృద్ధి కోసం సంయుక్త అభివృద్ధి ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ గ్రీన్ అమ్మోనియా బంకరింగ్ అవసరాలకు సరఫరా చేయడం కోసం ఇటోచు సింగపూర్‌లో వినియోగించనుంది. ఇది సముద్ర రవాణా రంగానికి పర్యావరణ అనుకూల ఇంధనం అందించే దిశగా ఒక ముందడుగు.

ఈ ప్రాజెక్ట్ ద్వారా భారతదేశం గ్రీన్ హైడ్రోజన్ మరియు దాని ఉప ఉత్పత్తులలో ప్రపంచ నాయకత్వాన్ని పొందే అవకాశాన్ని ఏర్పరచుకుంటోంది. దేశంలోని సమృద్ధిగల పునరుత్పత్తి శక్తి వనరులు మరియు తక్కువ విద్యుత్ ధరలు ఈ రంగంలో పోటీదారిగా నిలిచేలా చేస్తున్నాయి. ఈ భాగస్వామ్యం వల్ల దేశీయంగా గ్రీన్ ఇంధన రంగంలో పెట్టుబడులు పెరిగే అవకాశం ఉంది. "నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్" లక్ష్యాలను చేరుకునే దిశగా ఇది ఒక కీలక అడుగు.

## ముత్తూట్ ఫైనాన్స్‌కి అత్యధిక లాభాలు



ముత్తూట్ ఫైనాన్స్ 2025 జూన్ 30తో ముగిసిన త్రైమాసికంలో అత్యధిక స్థాయిలో ఆస్తుల నిర్వహణ విలువ (లోన్ ఓయుఎం)ను నమోదు చేసింది. ఒకే సంవత్సరం లోన్ ఓయుఎం లో ఏకంగా రూ.35,891 కోట్లు వృద్ధితో 37% ఎగసి, మొత్తం రూ.1,33,938 కోట్లకు చేరింది. ఇదే సమయంలో ఏకీకృతంగా పన్నుల తర్వాత లాభం రూ.1,974 కోట్లుగా నమోదు అయింది, ఇది గత సంవత్సరంతో పోలిస్తే 65% వృద్ధి. స్టాండలోన్ లాభం 90% పెరిగి రూ.2,046 కోట్లకు చేరడం విశేషం.ముఖ్యంగా, గోల్డ్ లోన్ ఓయుఎం రూ.1,13,194 కోట్లకు చేరగా, ఇది 40% పెరుగుదల. ముత్తూట్ మనీ గోల్డ్ లోన్లు 237% పెరిగి రూ.4,879 కోట్లకు చేరాయి. సంస్థ దేశవ్యాప్తంగా 7,400కు పైగా బ్రాంచ్‌లతో విస్తరించింది. అధిక వృద్ధి కారణాలు: తక్షణ రుణాలపై పెరుగుతున్న డిమాండ్, డిజిటల్ సేవల విస్తరణ, మరియు సాంకేతికతలో పెట్టుబడులేనని సంస్థ ఛైర్మన్ మరియు ఎండీలు తెలిపారు. %ఖీ%26లోనూ ఇదే ఉత్సాహంతో అభివృద్ధిని కొనసాగిస్తామని నమ్మకంగా తెలిపారు.

## ఎస్‌ఎల్‌జీ హాస్పిటల్స్, అజెంక్య డీవై పాటిల్ కీలక ఒప్పందం..

హైదరాబాద్, ఆగస్టు 13, 2025 %-% ఎస్‌ఎల్‌జీ హాస్పిటల్స్, అజెంక్య డీవై పాటిల్ హెల్త్‌కేర్ సంస్థలు ఒక వ్యూహాత్మక నిర్వహణ ఒప్పందంపై సంతకాలు చేశాయి. దీని ద్వారా హైదరాబాద్‌లోని నిజాంపేటలో 800 పడకల అత్యాధునిక మల్టీ-స్పెషాలిటీ ఆసుపత్రిని కలిసి నిర్వహిస్తాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజలకు తక్కువ ఖర్చుతో మంచి వైద్యం అందించడమే ఈ రెండు సంస్థల లక్ష్యం. ఈ కొత్త ఆసుపత్రిలో అత్యవసర చికిత్స, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి వాటికి మంచి వైద్యం అందుబాటులో ఉంటుంది. దీనివల్ల ఈ ప్రాంత ప్రజలకు వైద్యం కోసం వేరే చోటుకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుంది. ఆసుపత్రి నిర్మాణాన్ని దశలవారీగా పూర్తి చేస్తారు. ఒక్కో దశ పూర్తయిన తర్వాత కొత్త సేవలను ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా ఎస్‌ఎల్‌జీ హాస్పిటల్స్ ఛైర్మన్ దండు శివ రామ రాజు మాట్లాడుతూ.. అందరికీ మంచి వైద్యం అందించాలనే తన కల ఈ ఆసుపత్రితో నెరవేరుతుందని అన్నారు. అజెంక్య డీవై పాటిల్ హెల్త్‌కేర్ ఛైర్మన్ డాక్టర్ అజెంక్య పాటిల్ మాట్లాడుతూ.. ఈ ఒప్పందం వల్ల రెండు సంస్థల సేవలు విస్తరించి, హైదరాబాద్ ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని చెప్పారు. ఈ ఒప్పందానికి యూకేలోని ఆప్టిమస్ ఇన్వెస్ట్‌మెంట్స్ అనే సంస్థ సలహాలు ఇచ్చింది. ఈ సంస్థకు చెందిన అభయ్ అహూజా ఈ భాగస్వామ్యం దేశంలోనే ఇతర ఆరోగ్య సంస్థలకు ఒక మంచి ఉదాహరణగా నిలుస్తుందని అన్నారు. ఈ ఆసుపత్రి వల్ల హైదరాబాద్ వైద్య కేంద్రంగా మరింత బలోపేతం అవుతుంది. అలాగే, ప్రజలకు సరసమైన ధరల్లో, నమ్మకమైన వైద్య సేవలు అందుతాయి.

## జాతీయ అంచుల్ని దాటి గ్లోబల్ ఆటగాడిగా పరిణామం



ఫార్మెక్సిల్ ఛైర్మన్ నమిత్ జోషి, డైరెక్టర్ జనరల్ కె. రాజా భానుల వివరాల ప్రకారం, భారత ఫార్మా ఎగుమతులు కేవలం తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉండే ఔషధాల సరఫరాదారుగా పరిమితమవకుండా, నాణ్యత, వినూత్నత, థెరప్యూటిక్ వైవిధ్యాలపై ఆధారపడే విశ్వసనీయ భాగస్వామిగా మారాయి. 2025 ఆర్థిక సంవత్సరంలో %వి%30.4 బిలియన్ డాలర్ల ఎగుమతులు నమోదవడం ఈ పరిణామానికి నిదర్శనంగా నిలిచింది. బయోసిమిలర్స్, సంక్లిష్ట జనరిక్స్, అడ్వాన్స్‌డ్ డ్రగ్ డెలివరీ సిస్టమ్స్ వంటి రంగాల్లో భారతీయ కంపెనీలు అధునాతన సామర్థ్యాలను అభివృద్ధి చేసుకుంటున్నాయి. రెగ్యులేటరీ అనుగుణతకు అనుగుణంగా ప్రామాణికతను పాటించడంలో గ్లోబల్ సర్టిఫికేషన్లు కీలకపాత్ర పోషిస్తున్నాయి.అమెరికా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా, సిఐఎస్ దేశాల మార్కెట్లలో వ్యాప్తి, ఐఫెక్స్ వంటి వాణిజ్య వేదికల ద్వారా గ్లోబల్ కొనుగోలుదారులతో నేరుగా సంబంధాలు, అలాగే అమెరికా టారిఫ్ మినహాయింపు వంటి విదేశీ విధాన మార్పులుఅన్నీ భారత ఫార్మా రంగం ఎలా వ్యూహాత్మకంగా అభివృద్ధి చెందుతుందో సూచిస్తున్నాయి.

## భారతదేశంలో సిరింజ్ కార్ట్రిడ్జ్ గ్లాస్ తయారీ



గుజరాత్ రాష్ట్రం జంబుసర్‌లోని తన తయారీ కేంద్రంలో అధిక నిర్దిష్టత గల సిరింజ్, కార్ట్రిడ్జ్ గ్లాస్ ట్యూబింగ్‌ను స్థానికంగా తయారు చేయడం ద్వారా స్కాట్ కంపెనీ భారతదేశంలో తొలిసారి ఈ రంగంలో అడుగుపెట్టింది. ఈ విస్తరణతో భారత్ తన ఫార్మా స్వయం సమృద్ధిపై మరో కీలక ముందడుగు వేసింది. ఈ ట్యూబింగ్ తయారీకి అవసరమైన అధునాతన టెక్నాలజీ జర్మనీలోని స్కాట్ కేంద్రం నుంచి నేరుగా బదిలీ చేయబడింది. జీఎల్‌పి-1 బయోలాజికల్ ఇంజెక్షన్ల డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో, ఈ ఉత్పత్తులు ప్రధానంగా డయబెటిస్, బరువు నియంత్రణ చికిత్సల కోసం ఉపయోగపడతాయి.ఫియోలాక్స్ గ్లాస్ ట్యూబింగ్‌తో తయారయ్యే ఈ సిరింజ్‌లు, కార్ట్రిడ్జ్‌లు అత్యంత ఖచ్చితమైన అంతర్గత వ్యాసం, గ్లైడింగ్ శక్తిని కలిగి ఉండే విధంగా రూపొందించబడ్డాయి. పర్ఫెక్షన్ అనే నాణ్యత నియంత్రణ వ్యవస్థతో ప్రతి నిమిషం లక్ష డేటా పాయింట్లను విశ్లేషిస్తూ జీరో-డిఫెక్ట్ ఉత్పత్తిని లక్ష్యంగా తీసుకున్నారు. ఇది కేవలం ఉత్పత్తి విస్తరణ మాత్రమే కాకుండా, భారత ఔషధ రంగాన్ని మరింత శక్తివంతంగా, స్వతంత్రంగా మారుస్తోంది. భారతదేశంలో పెరుగుతున్న ఔషధ అవసరాలకు అనుగుణంగా స్థానికంగా సరఫరా చేయడం, టెక్నాలజీ బదిలీతో పాటు దేశ ఆర్థికాభివృద్ధిలో మద్దతుగా నిలుస్తుందని కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు.

## ఎస్తటిక్ మెడిసిన్‌లో భద్రతకు సేఫ్‌ప్లాస్ట్ 2025



హైదరాబాద్‌లో పర్సోనిక్స్ మరియు కోకూనా ఏస్తటిక్స్ అకాడమీ సంయుక్తంగా సేఫ్‌ప్లాస్ట్ 2025 అనే సదస్సును విజయవంతంగా నిర్వహించాయి. ఇది భారతదేశంలో రోగి భద్రతను ఏకైకంగా కేంద్రంగా పెట్టుకుని జరిగిన తొలి కాన్ఫరెన్స్. ఈ రెండు రోజుల సమావేశంలో దేశంలోని ప్రముఖ 15 మంది ప్లాస్టిక్, కాస్మొటిక్స్ సర్జన్లు పాల్గొన్నారు. శస్త్రచికిత్స మరియు శస్త్రచికిత్సేతర ప్రక్రియల్లో భద్రతా ప్రమాణాలు, క్లిష్టతల నివారణ, మరియు ప్రోటోకాల్‌లపై వ్యాసాలు, చర్చలు, వర్క్‌షాప్‌లు జరిగాయి. ఈ సదస్సు రోగి భద్రతను పెంపొందించడమే కాకుండా, చికిత్సల ఫలితాలను మెరుగుపరచడంలో మైలురాయిగా నిలిచింది.డాక్టర్ సంజయ్ పరాషర్ (కోకూనా క్లినిక్, దుబాయ్) మరియు డాక్టర్ గురుకర్ణ వేముల (పర్సోనిక్స్, హైదరాబాద్) సేఫ్‌ప్లాస్ట్ వ్యవస్థాపకులు. వీరి నడిపణలో జరిగిన ఈ సదస్సు, రోగి %-% వైద్యుల మధ్య నమ్మకాన్ని బలపరిచే దిశగా సాగింది.



# వీధి కుక్కలపై ఇచ్చిన ఉత్తర్వులను పరిశీలిస్తాం

**సుప్రీంకోర్టు ఉత్తర్వులపై జస్టిస్ బీఆర్ గవాయ్ స్పందన**

న్యూఢిల్లీ : ఢిల్లీ, ఎన్సీఆర్ ప్రాంతం నుంచి వీధి కుక్కలన్నింటినీ తొలగించాలంటూ ఇప్పటికే ఇచ్చిన ఉత్తర్వులను తాను పరిశీలిస్తానన్న సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ వెల్లడించారు. ఢిల్లీ వీధుల్లో కుక్కలు కనిపించకుండా చూడాలని ఇటీవల సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఇవ్వగా, పలువురు నుంచి వినతులు వచ్చాయి. సుప్రీంకోర్టు పున:పరిశీలించాలని సీజేఐకి విన్నవించుకున్నారు. దీంతో స్పందించిన జస్టిస్ బీఆర్ గవాయ్ ఉత్తర్వులను పరిశీలిస్తానని పేర్కొన్నారు.అయితే వీధి కుక్కల దాడుల వల్ల ఢిల్లీ ఎన్సీఆర్ల పరిధిలో రేబిస్ మరణాల సంఖ్య పెరుగుతోందని వస్తున్న వార్తలను ఇటీవల పరిగణనలోకి తీసుకుంది జస్టిస్ పార్దివాలా, జస్టిస్ ఆర్.మహదేవన్లతో కూడిన ధర్మాసనం. విచారణ చేపట్టి ఎనిమిది వారాల్లోపు అన్ని వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని ఆదేశించింది. ఢిల్లీలో ఎక్కడా వీధి కుక్కలు ఉండటానికి వీల్లేదని కూడా స్పష్టం చేసింది.ఆ చర్యలను అడ్డుకోవడానికి ఏవైనా సంస్థలు ప్రయత్నిస్తే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి ఇతర పార్టీలు, సంస్థలు వేసిన పిటిషన్లను విచారించబోమని స్పష్టం చేసింది. 15 వేల కోట్లు ఖర్చు చేసే పరిస్థితిలో ఢిల్లీ ప్రభుత్వం ఉందా అని ప్రశ్నించారు. మరోవైపు, దశాబ్దాలుగా మనం అనుసరిస్తూ వచ్చిన మానవీయ, సైన్స్ ఆధారిత విధానాల నుంచి వెనకడుగు వేసినట్లుగా ఉందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలిపారు. ఆదేశాలను పునఃపరిశీలించాలని అభ్యర్థిస్తూ సినీనటుడు అడివి శేష్ సీజేఐకి లేఖ రాశారు. జాన్ అబ్రహాం, జాన్వీ కపూర్, వరుణ్ ధావన్, సిద్ధార్థ్ ఆనంద్ కూడా స్పందించారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఉత్తర్వులను పరిశీలిస్తామని సీజేఐ జస్టిస్ గవాయ్ తెలిపారు.

# వాణిజ్య ఉద్రిక్తతల వేళ అమెరికాకు మోదీ!

- ట్రంప్తో మోడీ భేటీ అయ్యే అవకాశం
- షెడ్యూల్ను అధికారికంగా ఫిక్స్ చేయించేందుకు భారత విదేశాంగ శాఖ కసరత్తు
- సెప్టెంబర్ 26న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ప్రసంగించనున్న ప్రధాని
- అక్టోబరులో భారత్లో జరిగే క్వాడ్ సదస్సుకు ట్రంప్ను ఆహ్వానించే ఆస్కారం
- భారత్ - అమెరికా మధ్య జరగాల్సిన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం ఉండే చాన్స్



న్యూఢిల్లీ : ఒకవైపు అమెరికా - భారత్ నడుమ వాణిజ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. మరోవైపు పాకిస్థాన్కు అనుకూలంగా అమెరికా వరుస నిర్ణయాలు తీసుకుంటోంది. ఇంకొక వైపు పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ అమెరికా గడ్డపై నుంచి భారత్కు అణు హెచ్చరికలు చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో సెప్టెంబరు చివరి వారంలో అమెరికా పర్యటనకు భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ వెళ్తారని తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు మొదలైనట్లు సమాచారం.
వాస్తవానికి సెప్టెంబరు 26న న్యూయార్క్లో జరిగే ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో ప్రసంగించేందుకు మోదీ వెళ్తున్నారు. ఐరాసకు చెందిన ఈ ప్రతిష్ఠాత్మక సమావేశాల సందర్భంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ సహా పలు దేశాల ప్రభుత్వాధినేతలతో భారత ప్రధాని భేటీ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ప్రత్యేకించి ట్రంప్ - మోదీ భేటీకి అధికారికంగా షెడ్యూల్ను ఫిక్స్ చేయించేందుకు భారత విదేశాంగ శాఖ కసరత్తు మొదలుపెట్టిందని సంబంధిత వర్గాలు అంటున్నాయి.

**మోదీతో భేటీకి ఆసక్తితో ట్రంప్!**

డొనాల్డ్ ట్రంప్ కూడా మోదీతో భేటీకి ఆసక్తితోనే ఉన్నారని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ సమావేశం ద్వారా అమెరికాతో ఏర్పడిన పొరపొచ్చాలను తొలగించుకొని, రాజీకి వచ్చే దిశగా భారత్ ప్రయత్నాలు చేసే ఛాన్స్ ఉందని పరిశీలకులు అంటున్నారు. ఒకవేళ ఈ భేటీ సవ్యంగా జరిగితే, అక్టోబరులో క్వాడ్ సదస్సు కోసం భారత్కు రావాల్సిందిగా ట్రంప్ను ప్రధాని మోదీ ఆహ్వానించే అవకాశం ఉంది. క్వాడ్ కూటమిలో అమెరికా, భారత్తో పాటు ఆస్ట్రేలియా, జపాన్లు సభ్యదేశాలుగా ఉన్నాయి.వాస్తవానికి జూన్ నెలలో పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్తో పాటు భారత ప్రధాని మోదీని వైట్హౌస్కు ట్రంప్ ఆహ్వానించారు. అయితే ఆ ఆహ్వానాన్ని భారత్ తిరస్కరించింది. మునీర్తో కలిసి ట్రంప్తో భేటీ అయ్యేందుకు నో చెప్పింది. నాటి నుంచే భారత్ - అమెరికా మధ్య గ్యాప్ పెరుగుతూ వచ్చింది. చివరిసారిగా ఈ ఏడాది ఫిబ్రవరిలో వైట్ హౌస్ వేదికగా ట్రంప్తో నరేంద్రమోదీ సమావేశమయ్యారు. ఏడు నెలల గ్యాప్ తర్వాత సెప్టెంబరు చివరి వారంలో ఈ ఇద్దరూ మళ్లీ భేటీ కాబోతున్నారట!

ట్రంప్ - మోదీ భేటీ అజెండాలో ప్రధాన అంశమిదేనా?

ట్రంప్ - మోదీ భేటీకి సంబంధించిన అజెండాలో భారత్ - అమెరికా మధ్య జరగాల్సిన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం ఉండే అవకాశం ఉంది. భారత వ్యవసాయ రంగాన్ని, డైరీ రంగాన్ని అమెరికా కంపెనీల కోసం తెరిచేందుకు భారత్ విముఖంగా ఉంది. అయితే ఆ రంగాల్లోనూ తమ కంపెనీలకు ప్రవేశాన్ని కల్పించాల్సిందే అని అమెరికా వాదిస్తోంది. ఈ విభేదాల వల్లే ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై ఇరుదేశాల నడుమ పలు విడతలుగా చర్చలు జరిగినా, ఏకాభిప్రాయం మాత్రం కుదరలేదు. దీంతో తొలుత భారతదేశానికి చెందిన వస్తు, ఉత్పత్తులపై అమెరికా 25 శాతం అదనపు దిగుమతి సుంకాన్ని విధించింది. ఆ తర్వాత కూడా ట్రేడ్ డీల్పై పురోగతి జరగకపోవడంతో ఈ సుంకాన్ని రెట్టింపు చేసి 50 శాతానికి చేర్చింది. ఇది ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానుంది. అంటే భారత్పై 50 శాతం సుంకం అమల్లోకి వచ్చిన దాదాపు నెల రోజుల తర్వాత ట్రంప్తో మోదీ భేటీ కాబోతున్నారు. ఈ సుంకాలను పూర్వ స్థితికి చేర్చాలని, వాణిజ్య ఒప్పందంపై చర్చలను ముందుకు తీసుకెళ్లాలని అమెరికాను భారత్ కోరే అవకాశం ఉంది.

**కేంద్ర బిందువుగా రష్యా ముడిచమురు :** ప్రస్తుతం భారత్పై అమెరికా ఆగ్రహం పెరిగేందుకు కారణమవుతున్న మరో ప్రధాన అంశం రష్యా ముడి చమురు. రష్యా నుంచి క్రూడ్ ఆయిల్ను కొనే అతిపెద్ద దేశంగా భారత్ ఉండటం అనేది అమెరికాను కలవరపరుస్తోంది. ముడి చమురును కొని భారత్ అందిస్తున్న నిధుల వల్లే ఉక్రెయిన్తో నేటికీ రష్యా యుద్ధాన్ని కొనసాగించగలుగుతోంది అనేది అగ్రరాజ్యం అభిప్రాయం. దీనిపై ట్రంప్కు మోదీ క్లారిటీ ఇచ్చే అవకాశం ఉంది. చౌక ధరకు లభిస్తోందనే ఏకైక కారణంతోనే రష్యా నుంచి ముడి చమురును కొంటున్నామని భారత్ మొదటినుంచీ చెబుతోంది.
భారతదేశ ఇంధన భద్రత కోసమే రష్యా ముడి చమురును కొంటున్నాం తప్ప, ఉక్రెయిన్ - రష్యా యుద్ధంపై తమకు ఆసక్తి లేదని భారత్ అంటోంది. ఈ అంశాలను వివరించి భారత్పై ట్రంప్కు ఏర్పడిన దురుద్దేశాలను దూరం చేసేందుకు ప్రధానమంత్రి మోదీ ప్రయత్నించే అవకాశం ఉందని పరిశీలకులు అంటున్నారు. దీంతోపాటు ఆగస్టు 15న జరగనున్న ట్రంప్ - పుతిన్ భేటీని సైతం భారత్ నిశితంగా పరిశీలించే అవకాశం ఉంది. ఈ సమావేశంతోనైనా ఉక్రెయిన్ - రష్యా యుద్ధానికి శాంతియుత పరిష్కారం లభించాలని భారత్ సహా అన్ని దేశాలు కోరుకుంటున్నాయి.

# ఒక్క చుక్క నీరూ అడ్డుకోనివ్వం..

**భారత్కు పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ వార్నింగ్**

**నదీ జలాలను నిలిపివేసే ఏ చర్య అయినా యుద్ధానికి ఆజ్యం పోసినట్లే..**



ఇస్లామాబాద్ : ఇస్లామాబాద్లో జరిగిన ఇంటర్నేషనల్ యూత్ డే సందర్భంగా భారత్పై పాకిస్తాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ తీవ్రంగా మండిపడ్డారు. తమకు దక్కాల్సిన ఒక్క చుక్క నీటిని కూడా గుంజుకునేందుకూ భారత్కు అవకాశం ఇవ్వబోమని తేల్చి చెప్పారు. నదీ జలాలను నిలిపివేసేందుకు తీసుకునే ఏ చర్య అయినా యుద్ధానికి కవ్వింపుగా భావించాల్సి ఉంటుందని హెచ్చరించారు. తాము సింధూ జలాల కోసం ఎంత వరకైనా పోరాడతామన్నారు. ఇండస్ నదీ జలాలను పాకిస్తాన్ జీవనరక్తం అని పేర్కొన్నారు. అంతర్జాతీయ ఒప్పందాల ప్రకారం పాక్ హక్కులపై ఏ విధమైన సడలింపులు ఉండవని షెహబాజ్ షరీఫ్ స్పష్టం చేశారు.ఇక, సోమవారం నాడు భారత్ను సింధు జలాలు విడుదల చేయాలని పాకిస్తాన్ విదేశాంగ శాఖ కోరింది. ఒప్పంద హక్కులను పూర్తిగా పాటించాలని కోరగా.. మరోవైపు, పాక్ మాజీమంత్రి బిలావల్ భుట్టో భారత్పై హాట్ కామెంట్స్ చేశారు. సింధూ జలాలను విడుదల చేయకపోతే యుద్ధం చెయ్యడం ఒక్కటే మార్గం అని హెచ్చరించారు. భారత్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల కారణంగా పాకిస్తాన్ ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంది అని అతడు పేర్కొన్నారు. అలాగే, పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ అసీమ్ మునీర్ సైతం ఇటీవల అమెరికా పర్యటన సందర్భంగా ఇండియాపై తీవ్ర విమర్శలు చేశాడు. భవిష్యత్తులో భారత్తో యుద్ధం ఏర్పడితే.. అణు బాంబులతో దాడి చేస్తామని వార్నింగ్ ఇచ్చాడు.

# పౌరసత్వం తీసుకోక ముందే ఓటర్ల లిస్టులో సోనియా పేరు

**బీజేపీ ఆరోపణలు**



న్యూఢిల్లీ : ఎన్నికల కమిషన్తో బీజేపీ గత ఎన్నికల్లో ఓట్ల చోరీకి పాల్పడిందని ఆరోపిస్తున్న కాంగ్రెస్ను కమలం పార్టీ ప్రశ్నలు సంధించింది. ఇప్పటికే హస్తం పార్టీ ఆరోపణలను తిప్పికొట్టిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీ గతంలో ఎన్నో మోసాలకు పాల్పడిందని ఆరోపించింది. కాంగ్రెస్ సీనియర్ నేత సోనియా గాంధీ భారత పౌరసత్వం పొందకముందే ఓటర్ల జాబితాలో ఆమె పేరు ఉందని సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో పౌరసత్వం లేని వారికి ఓటు హక్కు ఎలా కల్పించారో చెప్పాలని బీజేపీ నేత అమిత్ మాలవీయ ప్రశ్నించారు. భారత ఓటర్ల జాబితాతో సోనియా గాంధీ పేరు చేర్చి అనేక ఉల్లంఘనలకు పాల్పడ్డారని మాలవీయ ఆరోపించారు. భారత పౌరసత్వం పొందడానికి మూడేళ్ల ముందు ఎన్నికల జాబితాలో సోనియా గాంధీ పేరు ఉందని, అప్పటికి ఆమె ఇటాలియన్ అని తెలిపారు.ఆ సమయంలో ఓటర్ల జాబితాలో ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సంజయ్ గాంధీ, మేనకా గాంధీలతో పాటు సోనియా గాంధీ పేరు కూడా చేర్చారని చెప్పారు. ఆ విషయంపై 1982లో నిరసనలు వ్యక్తమవ్వడంతో పేరును తొలగించినట్లు పేర్కొన్నారు. ఆ తర్వాత 1983 జనవరిలో తిరిగి చేర్చారని తెలిపారు. ఆ ఏడాది ఏప్రిల్ 30న ఆమెకు భారత పౌరసత్వం మంజూరయ్యిందని వెల్లడించారు.ఆ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ప్రవర్తించిందని ఆరోపించారు. పౌరసత్వం లేని సోనియా గాంధీ పేరును ఓటరు జాబితాలో చేర్చి ఎన్నికల ఉల్లంఘనలకు పాల్పడిందని అన్న మాలవీయ, దీనిపై కాంగ్రెస్ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మరోవైపు, భారత పౌరురాలు కావడానికి ఒక సంవత్సరం ముందు సోనియా పేరు జాబితాలో చేర్చారని మాజీ కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ పేర్కొన్నారు.అయితే మాలవీయ ఆరోపణలపై కాంగ్రెస్ స్పందించింది. సోనియా గాంధీ తన పేరును ఓటరు జాబితాలో చేర్చమని అడగలేదని, అలా చేసింది తాము కాదని, అప్పటి పోల్స్ బాడీ అధికారులేనని కాంగ్రెస్ ప్రతినిధి తారిఖ్ అన్వర్ తెలిపారు. ఎన్నికల సంఘం ఒక స్వతంత్ర సంస్థ, ఒక రాజ్యాంగ సంస్థ, సొంత నిర్ణయాలు తీసుకుంటుందని చెప్పారు. ఇప్పుడు బీజేపీ నుంచి బయటకు వచ్చి పనిచేయాలని డిమాండ్ చేస్తున్నాం.



# బిహార్ బీజేపీ నేతలందరికీ రెండు ఓట్లు

- కాషాయ పార్టీతో ఈసీ కుమ్మక్కు
- ఇద్దరూ కలసి ఓటరు జాబితాల తారుమారు
- ఈసీపై ఆర్జేడీ నాయకుడు తేజస్వి సంచలన వ్యాఖ్యలు

పట్నా: కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ)పై రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) అగ్రనేత తేజస్వి యాదవ్ మరోసారి సంచలన ఆరోపణలు చేశారు. బిహార్లోని బీజేపీ నేతలు, కార్యకర్తలకు ఒకే అసెంబ్లీ స్థానాల్లో రెండు చొప్పున ఓటరు ఐడీల(ఈపీఐసీ)ను ఈసీ జారీ చేస్తోందని ఆయన ఆరోపించారు. విపక్ష నేతలు, కార్యకర్తల ఓట్లను మాత్రం తొలగిస్తోందన్నారు. తద్వారా రాష్ట్రంలోని ఓటరు జాబితాను తారుమారు చేసేందుకు బీజేపీతో కలిసి ఈసీ పనిచేస్తోందని తేజస్వి పేర్కొన్నారు. బుధవారం పట్నాలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంతకుముందు బిహార్ డిప్యూటీ సీఎం విజయ్ సిన్హా గురించి తాము చెప్పామని, ఆ తర్వాతే అది నేరం, తప్పు అని అందరూ చెప్పడం మొదలుపెట్టారని గుర్తుచేశారు.

**ముజఫర్పుర్ మేయర్, ఆమె బంధువులకు రెండు ఓట్లు :** బిహార్లోని ముజఫర్పుర్ మేయర్, బీజేపీ నేత నిర్మలాదేవికి కూడా ఒకే అసెంబ్లీ స్థానంలో 2 ఓటరు ఐడీలు ఉన్నాయని తేజస్వి ఆరోపించారు. వాటిలోనూ సమాచారం భిన్నంగా ఉందన్నారు. నిర్మలాదేవికి చెందిన ఇద్దరు సమీప బంధువులకు కూడా 2 చొప్పున ఓటరు ఐడీలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ సందర్భంగా ఇతర రాష్ట్రాలకు చెందినవారి పేర్లను ఓటరు జాబితాల్లో చేర్చారని తేజస్వి ధ్వజమెత్తారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపించిన తరుణంలో ఇలా జరగడం దారుణమన్నారు.

**బిహార్ బీజేపీ ఇంఛార్జిపై ఆరోపణ**

గుజరాత్ ప్రజలు ఇప్పుడు బిహార్ ఓటర్లుగా మారుతున్నారని తేజస్వి చెప్పారు. గుజరాత్ వాస్తవ్యుడైన బిహార్ రాష్ట్ర బీజేపీ ఇంఛార్జి భీఖుభాయ్ దల్సానియాకు కూడా పట్నాలో ఓటుహక్కు వచ్చిందన్నారు. భీఖుభాయ్ దల్సానియా 2024లో గుజరాత్లో ఓటు వేశారని, అయితే ఆయన పట్నాలోనూ ఓటరుగా ఉన్నారని తెలిపారు. భీఖుభాయ్ దల్సానియా గుజరాత్లో తన ఓటును డిలీట్ చేయించుకున్నారని చెప్పారు. లోక్సభ పోల్స్ జరిగి ఐదేళ్లయినా కాకముందే, ఈ విధంగా భీఖుభాయ్ రాష్ట్రాలను, ఓట్లను మార్చేస్తుండటం విడ్డూరంగా ఉందని తేజస్వి విమర్శించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ముగిశాక, భీఖుభాయ్ ఈ రాష్ట్రంలో ఓటును డిలీట్ చేయించుకొని ఏ రాష్ట్రానికి వెళ్తారో అని ఆయన ప్రశ్నించారు.

**బీజేపీ ఇప్పుడు ఈసీని రంగంలోకి దింపింది!**

గత ఎన్నికల్లో విపక్షాలపైకి సీబీఐ, ఈడీ, ఆదాయపు పన్ను విభాగాలను బీజేపీ పంపిందని, అవన్నీ పెద్దగా ప్రభావం చూపడం లేదని గ్రహించి ఈసీని రంగంలోకి దింపారని తేజస్వి వ్యాఖ్యానించారు. 2020లో జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగానూ ఓట్ల చోరీ జరిగిందని ఆయన ఆరోపించారు. ఆ పోల్స్లో అధికార, విపక్ష కూటముల మధ్య కేవలం 12వేల ఓట్ల తేడానే ఉందని గుర్తు చేశారు. కొన్నిచోట్ల 12 ఓట్లతో, 50 ఓట్లతో, 500 ఓట్లతో ఓడిపోయామని తేజస్వి చెప్పుకొచ్చారు. ఛండీగఢ్లోనూ పట్టపగలే ఇదంతా చేశారని, అయితే సీసీటీవీ కెమెరాలకు బీజేపీ వాళ్లు దొరికిపోయారని మండిపడ్డారు. అందుకే సీసీటీవీలను సైతం ఈసీ తొలగించిందని, వాళ్లు ఎంత తటస్థంగా ఉంటున్నారో దీన్నిబట్టి అర్థం చేసుకోవచ్చన్నారు.

# పూరి ఆలయానికి భద్రతా ముప్పు

- గోడలపై హెచ్చరిక రాతలు
- రాతల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేరు
- ఆలయాన్ని ఉగ్రవాదులు ధ్వంసం చేయనున్నట్టు హెచ్చరికలు
- కాల్‌మి' అంటూ పలుఫోన్ నెంబర్లు

పూరి: ఒడిశా లోని పూరి ఆలయ భద్రతపై మరోసారి సందేహాలు నెలకొన్నాయి. ఆలయాన్ని ధ్వంసం చేస్తామంటూ 'మా ఠాకురాణి మందిరం' గోడలపై హెచ్చరికలతో కూడిన రాతలు బుధవారంనాడు కనిపించడం ఈ ఆందోళనలకు దారితీసింది. టెంపుల్ పరిక్రమ ప్రాజెక్ట్ పాత్ వే ఎంట్రన్స్ సమీపంలో ఈ ఆలయం ఉంది.గోడలపై రాసిన రాతల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేరు కూడా ఉండటంతో స్థానికులు, అధికార యంత్రాంగం ఉలిక్కిపాటుకు గురయ్యారు. ఆలయాన్ని ఉగ్రవాదులు ధ్వంసం చేయనున్నట్టు ఆ హెచ్చరిక రాతల్లో ఉంది. దీనితో పాటు పలుఫోన్ నెంబర్లు, 'కాల్ మి' అనే రాతలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

**భద్రతపై అనుమానాలు**

పరిక్రమ పాత్ వే దక్షిణ భాగంలో ఈ ఘటన చోటుచేసుకోవడం భద్రతా పరిస్థితిపై పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ ఏరియా నిరంతరం సీసీటీవీ, సెక్యూరిటీ గార్డుల పర్యవేక్షణలో ఉంది. అయినప్పటికీ గోడలపై రాతలను కనిపెట్టలేకపోవడం ప్రశ్నార్థకమవుతోంది. జగన్నాథ ఆలయం భద్రతకు సంబంధించిన ఆందోళనలు తలెత్తడం ఇదే మొదటిసారి కాదు. భద్రతను పటిష్టం చేయాలని కేంద్ర హోం శాఖ, ఎన్ఎస్జీ తరచు సిఫారసు చేస్తూనే ఉన్నాయి. అయితే పరిక్రమ పాత్ వే వెంబడి ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల్లో చాలామటుకు పనిచేయడం లేదని తెలుస్తోంది.

**పోలీసులు ఏమన్నారంటే..**

ఠాకురాణి ఆలయం గోడలపై ఏవో రాతలు ఉన్నట్టు సోషల్ మీడియా, వివిధ వర్గాల ద్వారా బుధవారం ఉదయం తమ దృష్టికి వచ్చిందని పూరీ ఎస్పీ పినాక్ మిశ్రా తెలిపారు. వెంటనే తాము వెరిఫికేషన్ చేశామని, జగన్నాథ ఆలయానికి సంబంధించి కొన్ని అభ్యంతరకరమైన రాతలు గోడపై కనిపించాయని చెప్పారు. ప్రత్యేక టీమ్తో ఈ రాతలు ఎప్పుడు, ఏ సమయంలో రాసారో తెలుసుకుంటామని, ఇది ఆలయ భద్రతకు సంబంధించిన అంశమైనందున చాలా సీరియస్గా తీసుకుంటామని చెప్పారు.



ఇప్పటికే తమ టీమ్ ఘటనా స్థలిలో కొన్ని కీలక ఆధారాలు సేకరించిందని చెప్పారు. నిందితులను పట్టుకోగానే దీని వెనుక ఉద్దేశం వెలికితీస్తామన్నారు. పరిక్రమ ప్రాజెక్టులో సీసీటీవీ కవరేజ్ ఒక భాగమని, అయితే కొన్ని చోట్ల పనులు ఇంకా పూర్తి కాలేదని వివరించారు. ఘటన జరిగిన ప్రాంతంలో సిసీటీవీ కెమెరాలు పనిచేశాయో లేదో పరిశీలిస్తామని చెప్పారు.

# మాస్కోకు జైశంకర్



న్యూఢిల్లీ: రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నారనే కారణంగా భారత్పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 50 శాతం సుంకం విధించిన క్రమంలో కీలక పర్యటన చోటుచేసుకోనుంది. భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ మాస్కో పర్యటన ఖరారైంది. ఈనెల 20-21 తేదీల్లో ఆయన మాస్కోలో పర్యటించనున్నారు. భారత్-రష్యా సంబంధాలు, పరస్పర సహకారంపై రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ తో జైశంకర్ చర్చలు జరుపనున్నారు.జైశంకర్, సెర్గీ లావ్రోవ్లు జూలై 15న జరిగిన షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్సీఓ) విదేశాంగ మంత్రుల సమావేశానికి హాజరైనప్పుడు కూడా ఇరువురూ చర్చలు జరిపారు. కాగా, భారత ప్రధాని మోదీ ఇటీవల ఫోన్లో రష్యా అధ్యక్షుడు పుతిన్కు ఫోన్ చేశారు. పెట్టుబడులు, వాణిజ్యం, ఆర్థిక, ద్వైపాక్షిక సంబంధాలపై ఉభయులూ చర్చించినట్టు అధికారిక ప్రకటనల్లో వారు తెలిపారు. ఈ ఏడాది చివర్లో భారత పర్యటనకు వచ్చే పుతిన్కు అతిథ్యం ఇచ్చేందుకు ఎదురుచూస్తున్నట్టు కూడా ప్రధాని పేర్కొన్నారు.రష్యా నుంచి చమురు కొనుగోలును భారత్ ఆపేయాలని, లేకుంటే ప్రస్తుతం విధిస్తున్న 25 శాతం సుంకాలను 24 గంటల్లోనే మరింత పెంచుతామని ట్రంప్ ఇటీవల వ్యాఖ్యానించారు. ట్రంప్ వ్యాఖ్యలను రష్యా తప్పుపట్టింది. సార్వభౌమాధికార దేశాలను ఎలా అడ్డుకుంటారని ట్రంప్ను నిలదీసింది. భారత్ సైతం దీటుగా జవాబిచ్చింది. దేశ ప్రయోజనాలకు అనుగుణంగానే తమ నిర్ణయాలు ఉంటాయని తేల్చిచెప్పింది.



# యూపీలో ఊపందుకున్న కుల రాజకీయాలు

- 40 మంది ఠాకూర్ ఎమ్మెల్యేల సమావేశం..
- ఇందులో అధికార, ప్రతిపక్ష నేతలుండటం గమనార్హం

లక్నో: యూపీలోని యోగి ప్రభుత్వంలో మార్పులు జరగనున్నాయా..అక్కడి బీజేపీ పార్టీలో నేతలు మారనున్నారా అంటే...అవకాశం ఉందని చెబుతున్నారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండగా అక్కడి ఠాకూర్ వర్గానికి చెందిన నలభై మంది ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు కలవడమే ఇందుకు నిదర్శనమని చెబుతున్నారు. యూపీలో యోగి ప్రభుత్వం వచ్చాక,దాదాపు ఎనిమిది ఏళ్ళ తర్వాత ఠాకూర్ నేతలందరూ సమావేశం అవడం ఇదే మొదటి సారి. వీరందరూ లక్నోలోని అవధ్ అనే హొటల్ లో కలిశారు. అంతే కాదు అందరికీ కలిపి కుటుంబ్ అనే పరుతోనే ఒక వాట్సాప్ గ్రూప్ కూడా పెట్టుకున్నారు. బీజేపీ ఎమ్మెల్సీ జైపాల్ సింగ్ వ్యాస్, కుందర్కి ఎమ్మెల్యే ఠాకూర్ రాంవీర్ సింగ్ దీనికి ముఖ్య కారణమని తెలుస్తోంది. ఈ సమావేశానికి చెందిన పోస్టర్ లో కూడా వీరిద్దరి చిత్రాలే ప్రముఖంగా ఉన్నాయి.

**ఎందుకు కలిశారు..**

యూపీకి చెందిన నలభై మంది ఎమ్మెల్యేలు ఈ సమాశంలో పాల్గొన్నారు. ఇందులో ఒకరిద్దరు మినహా మిగతా వారందరూ ఠాకూర్ అంటూ యూపీలో క్షత్రియ వర్గానికి చెందిన వారు. ఇందులో ఎమ్మెల్యేలందరినీ ఘనంగా సత్కరించారు. దాంతో పాటూ మహారాణా ప్రతాప్, పెద్ద ఇత్తడి త్రిశూలాలను బహుమతిగా ఇచ్చారు. బయటకు చెప్పడానికి దీనిని ఠాకూర్ రాంవీర్ పుట్టిన రోజు అని చెబుతున్నారు. ఇదొక కుటంబ సమావేశం అంటున్నారు. కానీ వెనుక మరో పరమార్ధం ఉందని అంటున్నారు.

**ఆధిపత్యం, పదవుల కోసమే..**

చాలా కాలంగా యూపీ రాజకీయాల్లో తమ బలాన్ని చాటుకోవాలని అక్కడి ఠాకూర్లు భావిస్తున్నారు. వీళ్ళు చాలా మందే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లాంటి పదవుల్లో ఉన్నా పెద్దగా చెప్పుకోవడానికి లేదు అన్నట్టు ఉంది వారి పరిస్థితి. యోగి నేతృత్వంలో అంతా సైలెంట్ గా ఉండాల్సిందే. అయితే ఇప్పుడు మరికొన్ని రోజుల్లో యోగి మంత్రి వర్గ విస్తరణ చేసే అవకాశంతో పాటూ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడి నియామకం కూడా చేపట్టనున్నారు. ఇవి ఠాకూర్ నేతలకే దగ్గాలన్నది వారి ఆశ. దాని కోసమే ఈ ప్రత్యేక సమావేశం అని చెబుతున్నారు. యూపీలో వర్షాకాల అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న మొదటిరోజునే ఈ మీటింగ్ అవడంతో..కన్ఫర్మ్ గా పదవుల కోసమే అని అంటున్నారు. దీంతో పాటూ ఠాకూర్ లందరూ ఏకమవ్వడం కూడా ముఖ్యమని వారు భావిస్తున్నారు. అందుకే లక్నోలో జరిగిన కుటుంబ్ మీటింగ్ కు అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు కూడా హాజరయ్యారు. ఎస్పీ నుంచి బహిష్కరించబడిన ఎమ్మెల్సీ రాకేష్ ప్రతాప్ సింగ్, ఎమ్మెల్యే అభయ్ సింగ్, బీఎస్పీ ఎమ్మెల్యే ఉమా శంకర్ సింగ్, బీజేపీ ఎమ్మెల్యే అభిజీత్ సంగ, ఎమ్మెల్సీ శైలేంద్ర ప్రతాప్ సింగ్ సహా 40 మందికి పైగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు 'కుటుంబ పరివార్' సమావేశానికి హాజరయ్యారు. ఈ క్షత్రియ ఎమ్మెల్యేల సమావేశానికి బిజెపి ఎమ్మెల్సీ జైపాల్ సింగ్ వ్యాస్, కుందర్కి ఎమ్మెల్యే ఠాకూర్ రాంవీర్ సింగ్.. పిలుపునిచ్చినప్పటికీ..గౌరీగంజ్కు చెందిన ఎస్పీ తిరుగుబాటు ఎమ్మెల్యే రాకేష్ ప్రతాప్ సింగ్, గోసాయిగంజ్కు చెందిన అభయ్ సింగ్ తెర వెనుక ముఖ్యమైన పాత్ర పోషించారని చెబుతున్నారు.

# ఇప్పుడున్నది 'ఓటర్-ఫ్రెండ్లీ'నే

**ఎస్ఐఆర్ పై గతంతో పోల్చుకోమన్న సుప్రీం కోర్టు**



న్యూఢిల్లీ : బిహార్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ వివాదంపై సుప్రీం కోర్టు మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఏడు ధ్రువీకరణ పత్రాల కంటే ప్రస్తుతం 11 పత్రాలను అనుమతించడం ఓటరుకు ప్రయోజకరంగానే ఉందని వ్యాఖ్యానించింది. ఎస్ఐఆర్ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ కొనసాగించిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్మల్య బాగ్చీ ధర్మాసనం ఆధార్ మినహా అనేక డాక్యుమెంట్లను పరిగణనలోకి తీసుకోవడాన్ని గుర్తుచేసింది. ఉదహరించిన ఆయన.. రాష్ట్రంలో కేవలం ఒకటి, రెండు శాతం మంది దగ్గర మాత్రమే ఇవి ఉన్నాయన్నారు. ఇందుకు ధర్మాసనం స్పందిస్తూ.. రాష్ట్రంలో 36లక్షల మంది పాస్పోర్టు కలిగి ఉన్నారని, ఇది మంచి సంఖ్య మాదిరిగానే కనిపిస్తోందని అభిప్రాయపడింది. ఆయా ప్రభుత్వ విభాగాల నుంచి ఫీడ్బ్యాక్ తీసుకున్న తర్వాతే ధ్రువపత్రాల జాబితా రూపొందిస్తారని జస్టిస్ జోయ్మల్య బాగ్చీ పేర్కొన్నారు.ఇదే అంశంపై ఆగస్టు 12న వాదనలు విన్న సుప్రీం ధర్మాసనం.. పౌరసత్వానికి సాక్ష్యాలుగా ఆధార్, ఓటరు ఐడీ కార్డులను పరిగణనలోకి తీసుకోలేమన్న ఈసీ వాదనలతో ఏకీభవించింది. వీటిని బలపరిచే మరికొన్ని పత్రాలూ ఉండాలని.. అయితే, దీనిని స్వతంత్రంగా పరిశీలించాల్సిన అవసరముందని అభిప్రాయపడింది. ఎన్నికల సంఘానికి ఈ అధికారం ఉందా అన్న అంశాన్ని మొదటగా నిర్ణయించాలని పేర్కొంది.

# ఇకపై ఒక్క రోజులోనే వీసా జారీ

- నిబంధనల సరళ తరం చేసిన కేంద్రం
- అక్రమ వలసదారుల పర్యవేక్షణపై ప్రత్యేక దృష్టి
- విదేశీ విభాగం ఉన్నతాధికారులతో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సమావేశం
- వీసా విధానం సులభతరం, అక్రమ వలసదారుల నియంత్రణపై సమీక్ష

న్యూఢిల్లీ : ఇప్పటి వరకు వీసా జారీ చేయడానికి కొన్ని వారాల సమయం పట్టేది. అన్ని పత్రాలు సమర్పిస్తే ఇకపై ఒక్క రోజులోనే వీసాను పొందే అవకాశాన్ని కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం నిబంధనల్లో వెసులు బాటు తీసుకొచ్చింది. అట్లాగే అక్రమ వలసదారులు, గడువు మించి ఉండే విదేశీయులపై పర్యవేక్షణను మరింత బలోపేతం చేసేందుకు డిస్ట్రిక్ట్ పోలీస్ మాడ్యూల్ (%ఖాఏ%), ఫారినర్స్ ఐడెంటిఫికేషన్ పోర్టల్ (%ఖీఖా%) అనే రెండు కొత్త పోర్టల్స్ ను ప్రారంభించింది. కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అధ్యక్షతన ఈరోజు న్యూఢిల్లీలోని నార్త్ బ్లాక్లో విదేశీ విభాగం ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వీసాల విధానాల సరళతరం, ఇమ్మిగ్రేషన్ చెక్ పోస్టుల ఆధునీకరణ వంటి అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా ఆయా అంశాల్లో పురోగతిని అధికారులకు కేంద్ర మంత్రికి వివరించారు. వీసా విధానాన్ని సులభతరం చేసేందుకు అనేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గతంలో వీసా పొందేందుకు 26 సబ్ కేటగిరీలుండగా వాటిని 22కి కుదించామని, అట్లాగే గతంలో 104 సబ్ కేటగిరీలుంటే 69కి తగ్గించినట్లు వెల్లడించారు. 2024లో జారీ చేసిన మొత్తం వీసాలలో ఈ వీసాల వాటా వాటా 65.15 శాతం. వీసా విధానాల సులభతరం వల్ల వీసా జారీ సగటు సమయం కొన్ని వారాల నుండి ఒక రోజులోపు తగ్గినట్లు తెలిపారు.
ఇమ్మిగ్రేషన్ చెక్ పోస్టు ల ఆధునీకరణలో భాగంగా ఆటోమేటెడ్ ట్రావెల్ డాక్యుమెంట్ స్కానింగ్, బయోమెట్రిక్ నమోదు సదుపాయాలను కల్పించినట్లు అధికారులు పేర్కొన్నారు. 2014 నాటికి దేశంలో 82 ఇమ్మిగ్రేషన్ చెక్ పోస్టులుండగా, ప్రస్తుతం 114కి (వీటిలో 37 ఎయిర్, 37 రోడ్డు, 34 సముద్ర, 6 రైల్వే) పెంచినట్లు వివరించారు. అట్లాగే ఢిల్లి, ముంబై, చెన్నై, కోల్కతా, బెంగళూరు, హైదరాబాద్, కొచ్చి, అహ్మదాబాద్లలో ఫాస్ట్-ట్రాక్ ఇమ్మిగ్రేషన్ ట్రస్టెడ్ ట్రావెలర్ ప్రోగ్రాం అమలు చేస్తున్నట్లు పేర్కొన్న అధికారులు ప్రీ-వెరిఫైడ్ ప్రయాణికులు ఈ విమానాశ్రయాల్లో కేవలం ఒకే ఒక్క నిమిషంలోనే ఇమ్మిగ్రేషన్ క్లియరెన్స్ పొందవచ్చునని వివరించారు. త్వరలో ఈ సౌకర్యాన్ని కోజికోడ్, లక్నో, తిరువనంతపురం, అమృత్సర్, తిరుచిరాపల్లి, నోయిడా, నవి ముంబై విమానాశ్రయాలకు విస్తరించనున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు సుమారు 50 లక్షల ఓవర్సీస్ సిటిజన్ ఆఫ్ ఇండియా కార్డులు జారీ




చేయడంతోపాటు పోర్టల్ను పునరుద్ధరించి మరింత సులభమైన సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్లకు చెందిన 6 నిర్దిష్ట మైనారిటీ సమూహాల పౌరసత్వ దరఖాస్తుదారులకు సాయం చేయడానికి "జూూూ-2019" మొబైల్ యాప్ అభివృద్ధి చేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా అధికారుల పనితీరును అభినందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ వీసా, ఇమ్మిగ్రేషన్ విషయంలో ప్రయాణీకులకు ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. కేంద్రం తీసుకున్న నిర్ణయాలను, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో సాధారణ ప్రజలకు చేరవేయాలని ఆదేశించారు.



# నేటి నుంచి తాళ్లపాక శ్రీ సిద్ధేశ్వరస్వామివారి ఆలయంలో పవిత్రోత్సవాలు

తిరుపతి : అన్నమయ్య జిల్లా తాళ్లపాకలోని శ్రీ సిద్ధేశ్వరస్వామివారి ఆలయంలో ఆగస్టు 14 - 16వ తేదీ వరకు పవిత్రోత్సవాలు ఘనంగా జరుగనున్నాయి.యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్ల గానీ తెలియక జరిగే దోషాల వల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు ప్రతి ఏడాదీ మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ పవిత్రోత్సవాలలో ఆలయ శుద్ధి, పుణ్యాహవచనం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు.పవిత్రోత్సవాల్లో భాగంగా ఆగస్టు 14న పుణ్యాహవచనం, అంకురార్పణం, గ్రంధి పవిత్ర పూజ నిర్వహిస్తారు.ఆగస్టు 15న విష్వక్శేనపూజ, యాగశాల పూజ, వేదికార్చన, పరివార దేవతలకు గ్రంధి పవిత్ర సమర్పణ, నివేదన, హారతి, లఘు చేపడతారు. ఆగస్టు 16న పవిత్ర సమర్పణ, నిత్య పూజ, వేదికార్చన, నిత్య హోమం, పట్టు పవిత్ర పూజ, మహా పూర్ణాహుతి, పవిత్రవితరణ, స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తుల ఊరేగింపు జరుగనున్నాయి.ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో హరికథలు, సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తారు.



# ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలి

## మాజీ రాజ్యసభ సభ్యులు డా.ఎన్. తులసీ రెడ్డి

ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : భారతదేశ వ్యాప్తంగా నేడు అమల్లో ఉన్న ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయడం ద్వారా వ్యవసాయ రంగం అభివృద్ధి చెందుతుందని, సంపద సృష్టి జరుగుతుందని, పని సంస్కృతి మెరుగవుతుందని మాజీ రాజ్యసభ సభ్యులు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ మీడియా కమిటీ రాష్ట్ర చైర్మన్ డాఃఎ ఎన్. తులసీ రెడ్డి పేర్కొన్నారు. ఈనెల 13వ తేదీన గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో వ్యవసాయం పండగా? దండగా? అనే అంశంపై జరిగిన చర్చా గోష్టికి జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. ప్రధాన వక్తగా పాల్గొన్న డాఃఎ ఎన్. తులసీ రెడ్డి ప్రసంగిస్తూ ప్రతి మండలానికి ఒక కోల్డ్ స్టోరేజీ మరియు ఆహార ధాన్యాలను నిలువ చేసుకునే గోడౌన్స్ లను ఏర్పాటు చేయాలని, వ్యవసాయ ఉత్పత్తులను వినియోగానికి తోడ్పడే విధంగా మార్చడానికి ఆగ్రో ప్రాసెసింగ్ యూనిట్ల ను ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేయాలని కోరారు. అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే భారతదేశంలో వ్యవసాయ రంగంలో ఉత్పాదకత చాలా తక్కువగా ఉందని, నీటి పారుదల సౌకర్యాలతో పాటు మంచి ఎరువులు, క్రిమి సంహారక మందులతో పాటు మేలు రకమైన వంగడాలను పెంపొందిస్తే సత్ఫలితాలు వస్తాయన్నారు. నేడు అమల్లో ఉన్న సాగు నీటిపారుదల ప్రాజెక్టులన్నిటిని సత్వరం పూర్తి చేస్తే ఆంధ్రప్రదేశ్ లో 90 శాతం వ్యవసాయ భూమికి నీరు అందించగలమన్నారు. ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎమ్.ఎస్. స్వామినాథన్ సిఫార్సుల మేరకు రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర లభించే విధంగా ప్రత్యేక చట్టాన్ని రూపొందించి అమలు చేయాలన్నారు. రాయలసీమలో ఎర్ర చందనము ను ఎక్కువగా ప్రోత్సహిస్తే రైతులు లాభ పడతారన్నారు. మధ్య దళారీల దోపిడీని అరికట్టి మార్కెటింగ్ సదుపాయాలను కల్పించాలని, రైతుల పంటలను ధ్వంసం చేస్తున్న ఏనుగులు, అడవి పందులు, జింకల నుండి రక్షణ కల్పించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ లో దాదాపు 80 శాతం మంది కౌలు రైతులు వ్యవసాయం చేస్తూ అతివృష్టి, అనావృష్టి, అకాలవృష్టిలను ఎదుర్కొంటున్నారని, ఆత్మహత్యలు చేసుకుంటున్న వారిలో అత్యధికలు కౌలు రైతులే ఉన్నారని వారిని ఆదుకోవలసిన బాధ్యత కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలపై ఉందన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ భారతదేశంలో వ్యవసాయ రంగంపై 46 శాతం మంది ఆధారపడి జీవిస్తున్నారని, జాతీయ ఆదాయంలో వారు కేవలం 17 శాతం వాటా మాత్రమే పొందుతున్నారని అన్నారు. ప్రపంచ స్థూల ఉత్పత్తిలో 64 శాతం సేవల రంగం నుండి 30 శాతం పరిశ్రమల రంగం నుండి లభిస్తుండగా వ్యవసాయ రంగం వాటా కేవలం 6 శాతం మాత్రమే ఉందన్నారు. అభివృద్ధి చెందిన దేశాలలో అత్యధిక మంది పరిశ్రమలు, సేవల రంగాల పై ఆధారపడి జీవిస్తుంటే అతి తక్కువ మంది మాత్రమే వ్యవసాయ రంగం పై ఆధారపడి జీవిస్తున్నారని వివరించారు. భారత దేశ వ్యవసాయ రంగంలో యాంత్రికరణను పెంచి సేవలు ,పరిశ్రమల రంగాలలో ఉపాధి అవకాశాలను పెంచాలన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ ఎన్.వేణుగోపాలరావు ప్రసంగిస్తూ పంట భూములను వ్యవసాయే తర కార్యక్రమాలకు వినియోగించరాదనే ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎమ్.ఎస్ స్వామినాథన్ సూచనలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లెక్కచేయడం లేదన్నారు. వ్యవసాయ రంగంలో అనుపస్థిత భూస్వాములు పెరుగుతున్నారని, కౌలు రైతుల సమస్యలు తీవ్రమౌతున్నాయని అన్నారు. భారీ ప్రాజెక్టులకు బదులు చిన్న తరహా ప్రాజెక్టులు, చెక్ డ్యామ్ లు, చెరువులను అభివృద్ధి చేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ చర్చా గోష్టిలో రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓరుగంటి నారాయణరెడ్డి, కౌలు రైతుల సంఘం అధ్యక్షులు బి. శ్రీనివాసులు, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు ఈమని అప్పారావు, బీసీ మహా జనసభ అధ్యక్షులు ఉగ్గం సాంబశివరావు, విసికె పార్టీ నేత కైలా జయసుధ తదితరులు ప్రసంగించారు.

# లిక్కర్ కేసు బెయిల్ పిటిషన్లపై 18 నకు వాయిదా



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో : విజయవాడ ఏసీబీ కోర్టులో లిక్కర్ కేసు నిందితుల బెయిల్ పిటిషన్లపై కీలక విచారణ జరిగింది. రిమాండ్ ఖైదీగా ఉన్న కేసిరెడ్డి బెయిల్ పిటిషన్పై సిట్ తరపున కౌంటర్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశించింది. ఈ కేసులో తదుపరి విచారణను ఈ నెల 18కి వాయిదా వేసింది. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ వ్యవహారంపై బెయిల్ పిటిషన్ లపై ఎసిబి కోర్టు విచారణ చేపట్టింది. అదే కేసులో మరో నిందితుడు సజ్జల శ్రీధర్రెడ్డి బెయిల్ పిటిషన్పై కూడా కోర్టు విచారణ జరిపింది. ఈ పిటిషన్పై వాదనలు పూర్తికాకపోవడంతో, కోర్టు తదుపరి విచారణను రేపటికి వాయిదా వేసింది. లిక్కర్ కేసులో పలువురు కీలక రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, మధ్యవర్తులు నిందితులుగా ఉన్న నేపథ్యంలో ఈ విచారణలకు ప్రాధాన్యం ఏర్పడింది. సిట్ దర్యాప్తు కొనసాగుతున్నప్పటికీ, నిందితుల తరపున న్యాయవాదులు బెయిల్ మంజూరు చేయాలని వాదనలు వినిపిస్తున్నారు.

# యువత ఈ మహమ్మారి బారినపడొద్దు

● జీవితాలను నాశనం చేసుకోవద్దు ● గంజాయి కార్యకలాపాలపై ఉక్కుపాదం ● పొరుగు రాష్ట్రాల నుంచి రైళ్ల ద్వారా గంజాయి వస్తోంది ● దీనిని సమర్థవంతంగా అడ్డుకుంటున్నాం ● ఈగిల్ ఐజీ రవి కృష్ణ



అమరావతి : రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపామని యువత ఈ మహమ్మారి బారినపడి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఈగిల్ ఐజీ రవి కృష్ణ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో గంజాయి సాగును పూర్తిగా నిర్మూలించామన్నారు. పొరుగు రాష్ట్రాల నుంచి రైళ్ల ద్వారా వచ్చే గంజాయిని సమర్థవంతంగా అడ్డుకుంటున్నామని చెప్పారు. డ్రగ్స్, గంజాయి కేసుల్లో పట్టుబడితే 10 నుంచి 20 ఏళ్ల జైలుశిక్ష పడుతుందని కనీసం బెయిల్ కూడా దొరకదని హెచ్చరించారు. గంజాయి, డ్రగ్స్ సేవించినా, అమ్మినా, పాస్ పోర్టు, ప్రైవేటు ఉద్యోగం ఇవ్వరని వివరించారు.యువత ఈ మహమ్మారి బారినపడి జీవితాలను నాశనం చేసుకోవద్దు : ఈగిల్ ఐజీ యువకులు ఈ మత్తు మహమ్మారి జోలికి పోవద్దని చెప్పారు. డ్రగ్స్ నిషేధంపై ఈగిల్ టీమ్, యునైటెడ్ ఈవెంట్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన సదస్సులో ఈగిల్ టీం ఐజీ రవికృష్ణ, ఎస్పీ నగేష్, విజయవాడ డిప్యూటీ పోలీసు కమిషనర్ సరిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐజీ రవికృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో 70 లక్షల మంది విద్యార్థులను డ్రగ్స్ నుంచి రక్షించామని, 60 వేల విద్యాసంస్థల్లో ఈగల్ క్లబ్బు ఏర్పాటు చేశామని చెప్పారు.అల్లూరి జిల్లాలో 370 గ్రామాల్లో ఆపరేషన్ చైతన్యం నిర్వహించామని, ఒడిశాలోని 5 జిల్లాల నుంచి రైళ్ల ద్వారా వస్తున్న గంజాయిని అడ్డుకుంటున్నామని చెప్పారు. ఓపీయాడ్స్ మందులను ప్రిస్క్రిప్షన్ లేకుండా మందుల దుకాణాల్లో అమ్మరాదని ఆదేశించినట్లు చెప్పారు. విద్యాసంస్థలకు 100 గజాల దూరములో పొగాకు ఉత్పత్తులను అమ్మకుండా నిషేధించామని, డ్రగ్స్, గంజాయి భూతం ఎక్కడా ప్రవేశించకుండా ప్రజల సహకారం కూడా అవసరమని రవికృష్ణ అభిప్రాయపడ్డారు.'గంజాయి, మత్తు పదార్థాలతో యువత భవిష్యత్తు నాశనం చేసుకుంటోంది. ఈ మాదక ద్రవ్యాలు అంగట్లో సరకులా లభిస్తుండటంతో సులభంగా ఆకర్షితులవుతున్నారు. గంజాయి కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. ఈగల్ పేరిట ప్రత్యేకంగా ఓ విభాగం ఏర్పాటు చేసింది. గంజాయి, మత్తు పదార్థాలపై ఉక్కుపాదం మోపడమే ఈ బృందం లక్ష్యం. పోలీసులను సమన్వయం చేసుకుంటూ ఈగల్ బృందాలు తరచూ తనిఖీలు చేయడం సత్ఫలితాలిస్తోంది. క్రయ, విక్రయ ముఠాలను నిర్వీర్యం చేస్తున్నాయి.' అని ఈగల్ టీం ఐజీ రవికృష్ణ అన్నారు. అల్లూరి జిల్లాలో గంజాయి సాగును పూర్తిగా నియంత్రించినట్లు ఈగల్ ఐజీ రవికృష్ణ వెల్లడించారు. ఇప్పుడు గంజాయి అంతా ఒడిశా నుంచే వస్తోందన్నారు. ఆ రాష్ట్రం నుంచి వచ్చే అన్ని రైళ్లను తనిఖీ చేస్తున్నామని, స్మగ్లర్లను గట్టిగా హెచ్చరిస్తున్నామని చెప్పారు. అంతేకాకుండా వారి ఆస్తుల జప్తునకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పొరుగు రాష్ట్రాల సహకారంతో డ్రగ్స్ అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఎక్కణ్నుంచి ఎక్కడికి? : రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు, రద్దీ కూడళ్లు, కొన్ని ఆవాస, నగర శివారు ప్రాంతాలు ఇవే పోలీసులు, ఈగల్ బృందాల ప్రధాన తనిఖీ ప్రాంతాలు. ఒడిశా, మన్యం జిల్లాల నుంచి రైళ్లలో గంజాయి తరలిస్తున్న ముఠాలపై దృష్టి సారించి రైల్వేస్టేషన్లలో విస్తృత తనిఖీలు చేస్తున్నారు. పాత నేరస్థుల కదలికలపైనా నిఘా పెడుతున్నారు. గంజాయి ఎక్కణ్నుంచి తెస్తున్నారు. ఎక్కడికి తీసుకెళ్తున్నారు. ఎవరెవరికి అమ్ముతున్నారన్న సమాచారంతో దాడులు చేసి ముఠాలను అదుపులోకి తీసుకుంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చెక్పోస్టులు వద్ద నిఘా పటిష్ఠం చేసి, అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తున్నారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబానికి

## కోటి రూపాయల చెక్కు అందజేత




ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో : రోడ్డు ప్రమాదంలో మరణించిన అనంతపురానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ వి. నారాయణ నాయక్ కుటుంబానికి కోటి రూపాయల చెక్కును బుధవారం తన కార్యాలయంలో అందజేసిన డీజీపీ హరీష్ కుమార్ గుప్తా. విధుల్లో ఉండగా మరణించిన పోలీస్ సిబ్బందికి ఎస్బిఐ పోలీస్ శాలరీ ప్యాకేజీ లో భాగంగా కోటి రూపాయల చెక్కును నారాయణ నాయక్ సతీమణి శాంతిబాయికి అందజేసిన డీజీపీ. అనంతపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా బాధ్యతలు నిర్వర్తిస్తూ జనవరి 17, 2025న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ ఫిబ్రవరి 7, 2025న మరణించిన నారాయణ నాయక్. నారాయణ నాయక్ కు భార్య కుమారుడు మరియు కుమార్తె ఉన్నారు ఈ చెక్ అందజేత కార్యక్రమంలో ఐ జి పి. రవిప్రకాష్, సీఏఓ రాజన్, అనంతపురం ఎస్బిఐ రీజనల్ మేనేజర్ రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 19 -21 తేదీల్లో అమరావతిలోని

## ఎస్వీ ఆలయంలో పవిత్రోత్సవాలు



తిరుపతి : అమరావతిలోని శ్రీ వేంకటేశ్వర ఆలయంలో ఆగస్టు 19 - 21వ తేదీ వరకు పవిత్రోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు టిటిడి ఏర్పాట్లు చేపట్టింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని మహా నగరం అమరావతి ( వేంకటపాలెం)లో టిటిడిచే నిర్మింపబడి, కొలువుతీరి వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం నందు ప్రప్రథమంగా లోక కల్యాణార్థం, సర్వలోకహితార్థం శ్రీ వేఖానస భగవచ్ఛాస్త్రరీత్యా పవిత్రోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నారు.ఆగస్టు 18వ తేదీ సాయంత్రం పవిత్రోత్సవాలకు అంకురార్పణం జరుగనుంది. ఉదయం విశ్వక్సేనారాధన, పుణ్యాహవాచనం, ఆచార్య ఋత్విక్ వరణము, సేనాధిపతి ఉత్సవం, మృతస్సంగ్రహణం నిర్వహిస్తారు.ఆగస్టు 19న ఉదయం పంచగవ్యారాధన, అకల్మష హోమం, వాస్తు పూజ, వాస్తు హోమం, స్నపన తిరుమంజనం, సాయంత్రం యాగశాల వైదిక కార్యక్రమాలు, పవిత్ర ప్రతిష్ట అధివాసం, సర్వదైవత్య హోమం చేపడుతారు.ఆగస్టు 20న ఉదయం పుణ్యాహవాచనం, కుంభ ఆరాధన, ప్రధాన హోమములు, స్నపన తిరుమంజనం, పవిత్రాభిమంత్రణ, పవిత్ర సమర్పణము, సాయంత్రం యాగశాల వైదిక కార్యక్రమాలు, మహా శాంతి హోమం, తిరువీధి ఉత్సవం నిర్వహిస్తారు.ఆగస్టు 21వ తేదీన ఉదయం పుణ్యాహవచనం, యాగశాల వైదిక కార్యక్రమములు, స్నపన తిరుమంజనం, సాయంత్రం యాగశాల వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతి, కుంభ ప్రదక్షిణ, కుంభ సమర్పణం, విశేష ఆరాధన, ఆచార్య, ఆగమ సలహాదారు, ఋత్విక్కులకు బహుమానం, యాజమాన ఆశీర్వాచనం చేపడుతారు.

# పులివెందులలో ప్రజాస్వామ్యం బతకడాన్ని ఓర్చుకోలేకపోతున్న జగన్ రెడ్డి

● సీఎంపై నోటికొచ్చినట్టు మాట్లాడితే సహించేది లేదు ● నోరు అదుపులో పెట్టుకో జగన్ రెడ్డి
● మీడియాతో మాట్లాడిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి వళ్లు బలిసి మాట్లాడుతున్నారని సర్వేపల్లి ఎమ్మెల్యే, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శించారు. బుధవారం ఆయన నెల్లూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన పలు వ్యాఖ్యలు చేశారు.30 ఏళ్ల తర్వాత తొలిసారిగా పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికకు నామినేషన్లు దాఖలు కావడం, పోలింగ్ జరగడంతో ఓర్చుకోలేకపోతున్నారన్నారు.ఇవే చివరి ఎన్నికలు అని, కృష్ణారామ అని జపం చేసుకోవాలని, నరకానికి పోతారని అంటూ చంద్రబాబు నాయుడుపై నోరు పారేసుకోవటం ఆక్షేపనీయమన్నారు.కుప్పం ఎన్నికల్లో అరాచకంతో గెలిచిన రోజు కూడా చంద్రబాబు నాయుడు గురించి హేళనగా మాట్లాడారు రాముడు, కృష్ణుడు జపం చేసుకుంటూ ఇంట్లో కూర్చోలేదు..అనుక్షణం లోకకల్యాణం కోసం తపించారు.చంద్రబాబు నాయుడు కూడా రాష్ట్ర భవిష్యత్తు, ప్రజల కోసం నిత్యం పోరాటం సాగిస్తున్నారు క్రమశిక్షణ, కష్టపడేతత్వానికి మారుపేరైన చంద్రబాబు నాయుడు పేరెత్తే అర్హత జగన్ రెడ్డికి లేదని సోమిరెడ్డి అన్నారు.

జగన్ రెడ్డితో పాటు ఆయన అనుచరుల్లో వళ్లు బలిసిన వారి సంగతి తేల్చే బాధ్యత యువనాయకుడు లోకేష్ బాబు చేపట్టారు వైసీపీ పాలనలో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల సందర్భంగా అరాచకాలు సృష్టించి నామినేషన్లు వేయలేని పరిస్థితి కల్పించారని విమర్శించారు. ఇప్పుడు 30 ఏళ్ల తర్వాత పులివెందులలో జెడ్పీటీసీ ఎన్నిక ప్రజాస్వామ్యయుతంగా జరుగుతుంటే ఓర్చుకోలేక ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారన్నారు. వంగి కొబ్బరికాయ కొట్టలేనటువంటి జగన్ రెడ్డి మా నాయకుడు చంద్రబాబు నాయుడు గురించి మాట్లాడటం బాధగా , జిద్దూరంగా ఉందన్నారు.రోజులో 12 గంటలు నిరంతరంగా పనిచేయగల శక్తి చంద్రబాబు నాయుడి సొంతం. నిరంతరం ఆయన ప్రజల కోసమే తపిస్తుంటారు ఇంటర్నేషనల్ స్కామ్ అయిన లిక్కర్ కేసులో సిట్ రోజుకో అంశాన్ని లికితీస్తుండటంతో గందరగోళానికి గురవుతున్న జగన్ రెడ్డి నోటిపై అదుపు కోల్పోతున్నారు రాజకీయాల్లోకి రావాలంటే నాయన చనిపోవాలి...సీఎం కావాలంటే చిన్నాయన హత్యకు గురవ్వాలి..ఇదీ జగన్మోహన్ రెడ్డి స్ట్రాటజీ అని సోమిరెడ్డి దుయ్యబట్టారు.ప్రజాసేవలో ఎంతో అనుభవం కలిగిన చంద్రబాబు నాయుడు బ్యాక్ గ్రౌండ్ ఏమిటి..జగన్ రెడ్డి బ్యాక్ గ్రౌండ్ ఏంటి అని ప్రశ్నించారు ఇకనైనా వళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని జగన్మోహన్ రెడ్డికి హితవు చెప్పారు.

# బీహార్‌కి చెందిన పేద విద్యార్థినిలకు

## బాలయ్య సాయం



గుంటూరు, మేజర్ న్యూస్ : నందమూరి బాలకృష్ణ పేద విద్యార్థినిలకు రెండు లక్షల రూపాయలు ఫిక్సిడ్ డిపాజిట్ చేయగా మన్నవ మోహన కృష్ణ విద్యార్థినిలకు లాప్ టాప్ పంపించారు తుళ్లూరులో జరిగిన బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ శంకుస్థాపన కార్యక్రమంలో మీడియాకు బుధవారం నందమూరి బాలకృష్ణ వెల్లడించారు.అమరావతి తుళ్లూరు గ్రామంలో జరిగిన బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ శంకుస్థాపన పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన కృష్ణ . పాల్గొన్నారు ఈ సందర్భంగా నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా ఎంతో మంది పేదవారికి సేవాలందిస్తోంది అన్నారు. ఇలా తాను చేసే ఎన్నో సేవ కార్యక్రమాలకు నా సన్నిహితులు, అభిమానులు సహకారాన్ని అందిస్తున్నారు అని బాలకృష్ణ అన్నారు. ఆ సందర్భంలో చెప్తూ ఈ మధ్య బీహార్ కి చెందిన పేదకుటుంబం నందమూరి బాలకృష్ణ ని కలిసి ఇద్దరి అమ్మాయిల చదువుకు సహాయం చేయమని బాలకృష్ణ ని అడగగా బాలకృష్ణ అ విద్యార్థినిలకు రూ.2 లక్షలు ఫిక్సిడ్ డిపాజిట్ చేసి వారి కాలేజ్ ఫీజులు కుడా కట్టారు. అలాగే మన్నవ మోహన కృష్ణ విద్యార్థినిలకు ల్యాప్ టాప్ పంపించారు. అ విషయాన్ని మీడియా ముందు చెప్పి మన్నవ మోహన కృష్ణ ని నందమూరి బాలకృష్ణ ప్రశంసించారు.

# మరోసారి నాగార్జున సాగర్ గేట్ల ఎత్తివేత..

● 26 క్రస్ట్ గేట్లు ఎత్తిన అధికారులు
● 2.8 లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రస్ట్ గేట్లు మరోసారి తెరుచుకున్నాయి. మొత్తం 26 క్రస్టు గేట్లను ఎత్తి దిగువకు 2 లక్షల 8,416 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. కృష్ణానదికి వస్తున్న వరదలతో ఎగువన జూరాల, శ్రీశైలం ప్రాజెక్టుల నుంచి భారీగా వరద నాగార్జున సాగర్ జలాశయానికి చేరుతుంది. దీంతో అధికారులు సాగర్ ప్రాజెక్టు క్రస్ట్ గేట్లను ఎత్తి దిగువకు నీటి విడుదల చేపట్టారు. సాగర్ క్రస్ట్ గేట్ల నుంచి స్పిల్ వే మీదుగా పాలనురగలను తలపిస్తు దిగువకు పరవళ్లు తొక్కుతున్న కృష్ణమ్మ జల సోయగాలను వీక్షించేందుకు పర్యాటకులు తరలివెలుతున్నారు. జూలై 29న ఈ సీజన్ లో తొలిసారిగా గేట్లు ఎత్తిన అధికారులు ఇప్పటికే మూడు పర్యాయాలు గేట్లు ఎత్తడం విశేషం. ప్రస్తుతం నాగార్జున సాగర్ నీటి మట్టం 589.20 అడుగులు. పూర్తి స్థాయి నీటి మట్టం 590అడుగులు. ప్రస్తుత సామర్థ్యం 309.95 టీఎంసీలు. పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.0450 టీఎంసీలు. ఇన్ ఫ్లో 2,28,601 క్యూసెక్కులు, అవుట్ ఫ్లో 2,47,986 క్యూసెక్కులుగా కొనసాగుతుంది. నాగార్జున సాగర్ గేట్ల నుంచి భారీగా వరదనీరు వస్తుండటంతో దిగువన పులిచింతల ప్రాజెక్టుల గేట్లను కూడా ఎత్తారు. దీంతో దిగువన ఏపీ పరిధిలోని ప్రకాశం బ్యారేజీకి కృష్ణమ్మ పరవళ్లు సాగుతున్నాయి.

# రబీ సీజన్లో రాష్ట్రానికి ఎక్కువ మొత్తంలో ఎరువుల కేటాయింపు

● ఎరువుల మంత్రిత్వ శాఖకు కృతజ్ఞతలు ● రాష్ట్ర వ్యవసాయ సంచాలకులు డిల్లీ రావు ● మరో 45 రోజుల్లో ప్రారంభం కానున్న రబీ సీజన్ ● రబీలోఎరువుల కేటాయింపులపై మార్గదర్శకాల విడుదల



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : కేంద్ర ప్రభుత్వం లోని ఎరువుల మంత్రిత్వ శాఖ దేశములోని అన్ని రాష్ట్రాల వ్యవసాయ విభాగాధిపతులతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది. ఈ కాన్ఫరెన్స్లో కేంద్ర ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి ఐ యన్ ఎం అధ్యక్షతన రబీ పై పలు సూచనలు చేశారు. 2025 - 26 సీజన్లో పంటల సాగుకు అవసరమైన ఎరువుల ,కేటాయింపులపై జోనల్ కాన్ఫరెన్స్ లో సమీక్ష నిర్వహించారు .ఈ సమావేశములో ముఖ్యంగా రబీ సీజన్లోలి వివిధ పంటల సాగు విస్తీర్ణం, గత 5 సంవత్సరాల సగటు ఎరువుల వినియోగాన్ని పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. , పంటలకు కావలసిన వివిధ ఎరువుల అవసరాల పరిమాణాన్ని నిర్ణయించారు.లి2025-26లి సంవత్సరానికి రబీ సీజన్లో అన్ని రకాల వ్యవసాయపంటలు ,కూరగాయలు , ఉద్యాన పంటల విస్తీర్ణం కలుపుకుని దాదాపు 44.05 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో సాగు ఉంటుందని అంచనా వేశారు..గత 5 సంవత్సరాల ఎరువుల సగటు వినియోగం ఆధారంగా, ఈ సంవత్సరం కూడా ఎరువుల సరఫరా చేయబడుతుందని తెలిపారు .రబీ సీజన్ కు రాష్ట్రానికి యూరియాలి 9.38 లక్షల మెట్రిక్ టన్నులు, డి.ఎ.పిలి. 2.20 లక్షల మెట్రిక్ టన్నులు, లిఎం.ఓ.పీ. (పొటాష్)లి 1.00 లక్షల మెట్రిక్ టన్నులు, కాంప్లెక్ ఎరువులు 5.50 లక్షల మెట్రిక్ టన్నులు, లిఎస్.ఎస్.పీ(సింగిల్ సూపర్ ఫాస్పేట్) 1.00 లక్షల మెట్రిక్ టన్నులు, మొత్తం 23.08 లక్షల మెట్రిక్ టన్నులలి కేటాయించబడ్డాయని డైరెక్టర్ డిల్లీ రావు తెలిపారు.నానో యూరియా, నానో డి.ఏ.పి.లను యూరియా, డి.ఏ.పి. ఎరువుల స్థానంలో వాడేలాగా తగు చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం చెప్పిందన్నారు. ఈ మేరకు రాష్ట్రానికి సూచనలు కూడా చేశారు.బాస్ఫరపు ఎరువులను సూపర్ ఫాస్పేట్ (ఎస్ ఎస్ పి) రూపంలో వాడటం వల్ల నేలకి కావలసిన ఇతర పోషకమైన లిగంధకం, కాల్షియంలి వంటివి కూడా అందటమే కాకుండా నేల స్వభావం కూడా మారి మొక్కల పెరుగుదలకు దోహద పడుతుంది అని తెలిపారు.ఈ సందర్భంలో వ్యవసాయ శాఖ డైరెక్టర్ డిల్లీ రావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రతపాదించిన రసాయన ఎరువులను భారత ప్రభుత్వం ఆమోదించడం చాలా సంతోషంగా ఉందని, రాష్ట్ర రైతుల,ప్రభుత్వం తరుపున కృతజ్ఞతలు తెలిపారు.చివరగా మాట్లాడుతూ రాష్ట్రములోని రైతులు సమతుల్య ఎరువుల వినియోగం చేయాలని, మట్టిపరీక్షల ఆధారంగా ఎరువుల వాడకం చేపట్టాలనీ కోరారు .అన్ని స్థాయిలలోని ఎరువుల విక్రయ దారులు సొసైటీలు ,రిటైల్ వ్యాపారులు ,రైతు సేవా కేంద్రం సహాయకులు ఎప్పటి కప్పుడు ఎరువుల సరుకుల నిల్వలను లిఈ పోస్లి మెషిన్ లలో ఆన్లైన్ పోర్టల్ లో ఎప్పటికప్పుడు క్రమబద్ధికరించుకోవాలని ఆదేశించారు. గ్రౌండ్ బ్యాలెన్స్ నిల్వలు ఈ పోస్ ఐ ఎఫ్ ఎం ఎస్ తో సరి మానంగాఉండాలని తెలుపుతూ తద్వారా క్షేత్ర స్థాయిలో ఎరువుల అంతిమ నిల్వలను సరిగా లుసుకోవడం జరుగుతుందన్నారు. సరయిన అంచనాలకు అవకాశం ఏర్పడి ప్రభుత్వాన్ని ఎరువులను కోరటం జరుగుతుందని డిల్లీ రావు తెలిపారు . ఎరువులను ఈ పోస్ మెషిన్ లలో సరి చేసుకో లేని పక్షములో క్రమశిక్షణ చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు.

# 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు టీటీడీ విస్తృత ఏర్పాట్లు




తిరుపతి, : ఆగస్టు 15న నిర్వహించే 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు టిటిడి ఏర్పాట్లు చేస్తోంది. తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనం ప్రాంగణంలోని పరేడ్ మైదానంలో వేదికను అందంగా ముస్తాబు చేస్తున్నారు. శుక్రవారం ఉదయం 8.30 గంటలకు ఈ వేడుకలు ప్రారంభమవుతాయి.జాతీయ జెండా వందనం అనంతరం విధుల్లో ఉత్తమ ప్రతిభను కనపరిచిన వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులకు ఐదు గ్రాముల వెండి డాలర్, ప్రశంసాపత్రాలను అందజేస్తారు. టీటీడీ విద్యాసంస్థల విద్యార్థులు, ఉద్యోగుల పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శిస్తారు.



## ప్రపంచ శాంతి కపోతం

# మన జాతీయ పతాకం

## రూపకర్త పింగళికి పాదాభివందనం

**ముచ్చన్నెల జెండా నీలాకాశంలో సగర్వంగా ఎగురుతుంటే నా దేశం... నా జెండా అని గర్వంతో ఛాతి ఉప్పొంగిపోతుంది కదా, ఆ జెండాకు అందాన్ని తీసుకొచ్చింది మధ్యలో నీలి రంగులో ఉండే అశోక చక్రం, దీని నిశితంగా పరిశీలిస్తే ఇరవై నాలుగు గీతలుంటాయి. ఒక్క గీత ఒక్కో విలువను సూచిస్తుంది. వీటిని నాయకులు చిత్తశుద్ధితో పాటిస్తే దేశాన్ని సమున్నత స్థానంలో నిలపవచ్చు. ఆ దిశగా త్వరలో ఎన్నిక కాబోయే ప్రజాప్రతినిధులు అడుగులేయాలని ఆశిస్తూ....**

*అంతర్జాతీయ చట్ట సూత్రాలను రక్షించడం, సామూహిక విధ్వంసక ఆయుధాలను నిర్మూలించడం, ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడం, మానవ హక్కులను రక్షించడం, అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో న్యాయం సాధించడం, ప్రపంచ దేశాల మధ్య ప్రజాస్వామి కరణను పెంచుకోవడం లక్ష్యాలుగా భారత్ ముందుకు పోతుందని, విశ్వగురు పాత్రకు ఇదే అసలు సిసలైన సమయమని, భారత్ మాత్రమే ప్రపంచ శాంతి దూత పాత్ర పోషించగదు ప్రపంచంలో ఆధిపత్య పోరుకు నడుంబిగించిన రెండు అగ్ర రాజ్యాల క్రీడలో ఇరాన్ మరియు ఇజ్రాయిల్ నలిగిపోతున్నామన్నది నిజం. , అమెరికా దాడుల అనంతరం ఇరాన్ అధ్యక్షుడితో ఫోన్లో మాట్లాడిన భారత ప్రధాని మోదీ యుద్ధ విరమణకు ఒప్పించే ప్రయత్నాలు చేశారన్న దీ అక్షర సత్యం. భారత్ ఏదో ఒకవైపు నిలబడి మద్దతు ఇచ్చే ప్రసక్తి లేదని ప్రపంచానికి తేలిపోయింది., ఇరువైపులా శాంతిస్థాపన భారతదేశ లక్ష్యమని ప్రపంచానికి స్పష్టమైంది. భారత్ కు ప్రపంచ శాంతి దూతగా గుర్తింపు లభించింది. ఇందుకు అనుగుణంగా భారత్ గతం లో కూడా అనేక ప్రయత్నాలు చేసింది. ప్రపంచ శాంతి తన ఏకైక లక్ష్యంగా అనేక విశ్వ వేదికలపై భారతీయ జెండాను రెపరెపలాడించిందన్నదీ వాస్తవం . విశ్వ శాంతి కోరుకుంటున్న భారతావని స్వతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా రూపకల్పన, దానిని ఎగరు వేసే విధి విధానాలు, పాటించాల్సిన నియమాల గురించి ఓ సారి ఆకళింపు చేసుకుంటే....*

### జాతీయ పతాకం నియమాలు :

జాతీయ పతాక విషయంలో ఎవరికి తోచినటుల వారు ఉపయోగించకుండా కొన్ని నియమ నిబం ధనలు ఉన్నాయి. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ వారు ఈ నియమ నిబంధనలు తు.చ. తప్ప క పాటించాలని సూచించారు. జాతీయ జెండా కొలతలు 21x4, 12x8, 6 x4 3 x2 9x6 సైజులో మాత్రమే ఉండాలని పేర్కొన్నారు. మూడు రంగుల జెండా మధ్య భాగంలో ధర్మచక్రం నేవీ బ్లూ రంగులో మాత్రమే ఉండాలని, ధర్మచక్రంలో 24 గీతలు ఉండాలని సూచించారు. జాతీయ జెండాను అలంకరణ కోసం వాడరాదనీ, అలాగే జెండా ఎగుర వేసేటప్పుడు ఎట్టి పరిస్థితుల్లో నేలను తాకరాదని పేర్కొన్నారు. ఎగుర వేసేటప్పుడు వేగంగాను, అవనతం చేసేటప్పుడు మెల్లగా దించాలి. కాషాయ రంగు అగ్ర భాగాన ఉండాలి. సూర్యోదయానంతరం మాత్రమే పతాకం ఎగురవేయాలి. అలాగే సూర్యాస్త మ యం కాగానే జెండాను దించివేయాలి. ప్రముఖ నాయకులు, పెద్దలు, మరణించిన సందర్భాల్లో సం తాప సూచకంగా జాతీయ పతాకాన్ని అవనతం చేయాలి. జాతీయ పతాకం వాడుకలో ఈ నియ మాలన్నీ ప్రతి భారతీయ కాంగ్రెస్ మహాసభలో పింగిళి వెంకయ్య రూపొందించిన జాతీయ జెండాను ఎగురవేశారు.



### మూడు గంటల వ్యవధిలో రూపకల్పన

1921 మార్చి 31న విజయవాడలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశాల్లో పింగిళి, కేవలం మూడు గంటల వ్యవధిలో ఎరుపు, తెలుపు, ఆకుపచ్చరంగులతో జెండాను రూపొందించి, గాంధీకి అందజేశారు. ఈ జెండాకు ఎంతో ప్రాచారం లభించింది. ప్రజలు ఎంతో భకిత భావంతో జెండా లను ఎగురవేసుకొని, బ్రిటిషు వారి ఆగ్రహావేశాలకు గురై ఎన్నో కష్టాలు, నిర్బంద కారాగార శిక్షలు, లాఠీచార్జీలకు గురయ్యారు. 'ఝుండా ఊంఛా రహే హమారా' అని నినాదాలు చేస్తూ బ్రిటిషు నిషేధాజ్ఞలను సైతం లెక్క చేయక, జెండా సత్యగ్రహ ఉద్యమాలు ఆనాడు భారతీయులు నిర్వహించారు.

### వాగ్వివాదాలు :

కొద్ది రోజుల అనంతరం, జెండా రంగులకు సంబంధించి కొన్ని వాగ్వివాదాలు చెలరేగాయి. ఎరుపు, తెలుపు, ఆకుపచ్చ రంగులు, ముస్లిం, హిందూ, క్రైస్తవ మతాల ప్రతీకలుగా భావిం చడంతో, నలుపు రంగు సిక్కు మతస్థులకు కావాలని ఆందోళన కొనసాగింది. అయితే, కేసరి, తెలుపు, ఆకుపచ్చరంగులతో జెండాను ప్రతిపాదించడంతో ఈ సమస్య తొలిగిపోయింది. శౌర్యాలకు ప్రతీకలుగా పేర్కొన్నారు. జెండా మధ్య తెలుపు రంగులో 'రాట్నం' వెలిసింది. ఆ రకంగా పింగళి రూపొందించిన జెండా స్వాతంత్రోద్యమ కాలంలో ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంది. అలాగే, అందరి ప్రశంసలు అందుకుంది. అయితే, స్వాతంత్ర్యానంతరం, రాజ్యాంగ సభలో జాతీయ జెండా ప్రవేశ పెట్టినపుడు త్రివర్ణ పతాకంలోని రాట్నం గుర్తుకు బదులుగా, సారనాథ్ స్థూపంలోని అశోకుని ధర్మచక్రం ఉండాలని సూచించారు. అశోక చక్రధారివై భాసిల్లు.

### ధర్మచక్రంలో 24 గీతలు – ఒక్కో గీత ఒక్కో విలువ :

1.ప్రేమ–నిత్యం ప్రేమక జీవిగా మాత్రమే ఉండాలి. పదవీ ప్రమాణం చేయగానే రాగద్వేషాలకు అతీతంగా సమభావనతో సుపరిపాలన చేయాలి, శత్రుభావనతో వరినీ గెలవలేమని చెపుతుంది.

2.భగవంతునిపై భక్తి–ఆత్మనే భగవంతుడిగా భావించాలి, చేసే పని ఏదైనా తొలుత ఆత్మ సంతృప్తి చెందాలి, ప్రజాభీష్టానికి అనుగుణంగా అందరినీ సంతృప్తి పరచేలా చేసే పనులుంటే మీపై భక్తి భావం పెరుగుతుంది.

3.పాపబీతి–మనం చేసే పనుల తాలూకు ప్రయోజనాలను ప్రజలు గమనిస్తుంటారు. ప్రజా ధనానికి ధర్మకర్తగా, సాక్షిగా పాపభీతితో ప్రజలకు సేవలందించాలి, పాపానికి ఒడిగడితే శిక్ష తప్పదనేది గుర్తించాలి.

4.నైతికత–నైతికత లోపించిన ప్రజాప్రతినిధి తాత్కాలికంగా ప్రయోజనం పొందుతాడేమో కానీ ఓటర్ల విశ్వాసాన్ని మాత్రం కచ్చితంగా కోల్పోతాడు. మహాత్ముడిని ఇప్పటికి మననం చేసుకుంటున్నామంటే కేవలం వారి నైతికత ధారంగానే అన్న సంగతిని నేత మరిచిపోవద్దు.

5.ఈశ్వర జ్ఞానం–మంచి చెడూ అన్న ఈశ్వర సంకల్పమే అని గాంధీ మహాత్ముడు పలు సందర్భాలలో చెప్పారు. ప్రజా ప్రతినిధిగా సమాజ్యోద్దరణలో మన పాత్ర పోషించాలి. మంచి, చెడును భగవంతుడు స్వీకరిస్తున్న మాదిరే నాయకుడు కూడా ఇతరుపై నిందలు మోపకుండా వ్యవహరించాలి.

6.భగవంతుని పట్ల ఎరుక–ప్రజాప్రతినిధికి తొలి భగవంతుడు ఓటరు. భగవంతుడికి ఇష్టమైన పదార్థాలను ఎంత ప్రేమతో సమర్పిస్తామో ప్రజలకు అవసరమైన సేవలను కూడా నాయకుడు సమర్పించాలి.

7.జాలి–ప్రజాప్రతినిధులుగా ఎంపికయ్యాక జాలి వదిలి నిరంకుశంగా పరిపాలన చేస్తే అధోగతే అన్నతి ఈ సూక్తి అంతరార్థం దయనీయ పరిస్థితుల్లో ఉన్న వారిపై జాలి చూపి ఆదరిస్తే అన్ని రకాల సహాయాలకన్న స్వాంతన కలిగిస్తుందని గురెరగాలి.

8.ధర్మాధర్మ విచక్షణ–పరిపాలకులైన వారు తాము చేసే పనులు ధర్మాన్ని పరిరక్షించే విధంగా నిర్ణయాలు తీసుకోవాలి. అప్పుడు పరిపాలకుడు సుపరిపాలకుడిగా పేరొందుతారు.

9.ఆర్ధ్రత–హృదయంలో ఆర్ధ్రత నిండి ఉండాలి. నిండు మనసుతో ప్రజల సమస్యలను గమనిస్తే వాటి తీవ్రత తెలుస్తుంది. ప్రజా ప్రతినిధి సమాజ సమస్యలను అధ్యయనం చేసి బాధితుల దృష్టిలో చూసి పరిష్కారం దిశగా పని చేయాలి.

10.ఆహ్వానం–ఎవరేం చెప్పినా వినాలి. సూచనలు హిత వచనాలను ఆహ్వానించాలి. చెడును విసర్జించాలి. అప్పుడే పరిపాలకుడు సంపూర్ణత్వం ఆపాదించుకుంటారు.

11.దయం– నాయకుడనే వాడు శత్రువుపైనా దయ చూపాలి. దయతో గెలవాలే తప్ప, కక్ష సాధించి గెలవడం నాయకత్వ లక్షణం కాదని గమనించాలి.

12.న్యాయం–లక్షలాది మంది ప్రతినిధిగా తను చేస్తున్న పని న్యాయబద్ధంగా ఉండాలి. నేత కళ్లు మూసుకొని పని చేసినా లక్షలాది ప్రజల కళ్ల కప్పలేరని గమనించాలి.

13.కచ్చితత్వం–పాలనలో ప్రజలకు మరింత సౌకర్యాలను ఆపాదించే క్రమంలో మంచీ చెడు విచక్షణ కోల్పోకుండా కచిచతత్వంతో వ్యవహరించాలి.

14.నిజాయితీ–తన సొంత ప్రయోజనాలకులోను కాకుండాప్రజల ప్రయోజనాల కోసం నిజాయతీగా వ్యవహరించాలి. స్వార్థం కోసం నిజాయితీని గట్టున పెట్టకుండా ప్రజలకు జవాబుదారినని గమనించాలి.

15.త్యాగనిరతి–ఉన్నత స్థానం కల్పించిన ప్రజల కోసం తమ పదవీ కాలాన్ని సత్కార్యాలకే ఖర్చు చేస్తూ త్యాగనిరతితో వ్యవహరించాలి. అప్పుడే జనం హారతులు పడతారు. నెత్తికెత్తుకుని ఊరేగుతారు.

16.లాభాపేక్ష రహితం–ప్రజలు ఇచ్చిన అత్యున్నత జీవనంలో లాభాపేక్ష లేకుండా పదవీ కాలం అనుభవించాలి. పనిలో లాభం ఆశించకూడదు. నేను చేసే పనిలో నా ప్రజలు, నా రాష్ట్రం, నాదేశం బాగుపడుతుంది. అదే నాకు కొండంత లాభం అని భావించాలి.

17.సంయమనం–నాయకుడికి ఉండాల్సిన మరో లక్షణం సంయమనంతో పాలించడం. మంచీ చెడులను సమదృష్టితో చూడడం, సమయభావన ప్రదర్శించడం. విచక్షణ కోల్పోకుండా వ్యవహరిస్తే ఉత్తమ పాలకుడిగా ప్రశంసలు అందుకుంటారు.

18.హుందాతనం–లక్షల మంది ప్రజలకు ప్రతినిధిగా ఎన్నికయ్యాక ఇతరులను తకుకవ చేస్తే హుందాతనం అనిపించుకోదు. ఇతరులపై విమర్శలను చేస్తే హుందాగా ఉండాలి. మనపై వచ్చే విమర్శలను హుందాగా స్వీకరించాలి.

19.విశ్వాసం–పాలకుడు ప్రజల విశ్వాసం పొందే పనులు చేయాలి. వారి మనోభావాలకు అనుగుణంగా నడుచుకుంటూ అందరి విశ్వాసం పొందే ప్రయత్నం చేయాలి. అప్పుడు ఆయనకు జీవితంలో రాజకీయంగా ఎంతో మంచి పేరు వస్తుంది.

20.మంచితనం–వైద్యుడి దగ్గరకు వెళ్తే ఆయన చేసే చికిత్స కన్నా చెప్పే మంచి మాటలతో సగం రోగం తగ్గుతుందని నానుడి చట్టసభకు ఎన్నికయ్యాక తను ప్రజలందరిని మంచి తనంతో చూసి పలరిస్తుంటే, నిజమైన పాలనాదక్షుడిగా పేరు పొందుతాడు.

21.కరుణ–ప్రతి మానవుడికి ఉండాల్సిన ప్రధానమైన లక్షణాలలో మొదటిది కరుణ. నాయకుడి కోపం పనికి రాదు ప్రతి వ్యక్తిపై సమభావనతో వ్యవహరించాలి తప్ప తమ వర్గం వారిపైనే కరుణ చూపి ఇతరులపై వివక్ష చూపడమనేది నాయకత్వ లఓణం కాదు.

22.శాంతి–తెల్ల దొరలను శాంతి మంత్రంతో గాంధీ మహాత్ముడు తరిమేసి దేశానికి స్వాతంత్రం సాధించి పెట్టారు. ప్రజాప్రతినిధి నిరంతరం శాంతి సౌభ్రాతృత్వాలను పెంచి పోషించాలే తప్ప ప్రజలలో అశాంతి, హింస రేపకూడదు.

23.సహనం–పాలనలో తీసుకునే నిర్ణయాలు ఒక్కోసారి అందరి అంగీకారం పొందలేక పోవచ్చు. వీటిపై ప్రజలు ఆవేశాలకు లోనుకావచ్చు. కొన్ని అశాంతి రేపొచ్చు. ఈ సందర్భంలో ప్రజలను శాంతింపజేసేలా సహనంతో వ్యవహరించాలి తప్ప కఠిన నిర్ణయాలతో మరింత రెచ్చగొట్టకూడదు.

24.ధైర్యం–నాయకుడికి ధైర్యం ఉండాలి. పాలనలో తప్పు చేసే వారిని తొలగించి మంచి చేయాలన్నప్పుడు కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకోవడంలో ధైర్యం అవసరం ప్రజలకు తీరని కష్టం కలిగినపుడు కూడా వారికి దన్నుగా ఉండి ధైర్యం చెప్పాలే తప్ప బేలతనం ప్రదర్శించకూడదు. అప్పుడే తమ ప్రతినిధి పట్ల ప్రజలకు విశ్వాసం ఏర్పడుతుంది.

కొలనుపాక కుమారస్వామి, 9963720669

### తెలుగు సంతకం



కృష్ణాజిల్లా దివితాలుకా మర్రు గ్రామంలో జన్మించారు తండ్రి హనుమంత రాయుడు ఆయన ఎర్లగడ్డ గ్రామ కారణంగా ఉ ండేవారు. కృష్ణాజిల్లాలో ప్రాథమిక ఉన్నంత విద్యలు పూర్తయ్యాక సైన్యంలో చేరాలన్న కోరికతో 19 సంవత్సరాల వయసులో దక్షిణాఫ్రికా వెళ్లారు అక్కడే పింగళి గాంధీతో పరిచయం అయింది కొద్ది కాలానికి స్వదేశం తిరిగి వచ్చి. మద్రాస్ లో ప్లేగు వ్యాధి నిరోధక ఇన్స్పెక్టర్ శిక్షణ పొంది. బళ్లారి లో ప్లేగు వ్యాధి నిరోధక అధికారిగా ఉద్యోగంలో చేరారు తర్వాత ఉన్నత చదువుల చదవాలన్న దృష్టితో రాజకీయ అర్థశాస్త్ర అధ్యయనం కోసం కొలంబో విశ్వవిద్యాలయానికి వెళ్లారు. ఆ పిదప జపనీస్ సంస్కృతం ఉర్దూ భాషలు చేర్చారు అనర్గళంగా ఈ భాషలు మాట్లాడగల దిట్టగా పేరు సంపాదించారాయన. పింగళి తన ఉపన్యాస పటిమతో సభకుల్ని ఆశ్చర్య చత్రుల్ని చేసేవారు. వ్యవసాయ రంగంలో విశేష పరిశోధనలు చేశారు ముఖ్యంగా సన్నని నువ్వులు అందించే కొత్త ప్రతి వంగడాలను ఆయన రూపొందించారు వ్యవసాయ రంగంపై తన అనుభవంతో పుస్తకాలు రచన కూడా చేశారు పింగళి మరెన్నో కొత్త వంగడాలను రూపొందించారు అందు గుర్తింపుగా లండన్లోని రాయల్ అగ్రికల్చరల్ సొసైటీ ఆయనకు సభ్యత్వం ఇచ్చి గౌరవించింది. 1911–1912 మధ్యకాలంలో మచిలీపట్నం ఆంధ్ర జాతీయ కళాశాలలో వ్యవసాయ శాఖ అధ్యాపకుడిగా పనిచేస్తూ కళాశాల ఆవరణంలోని ఒక వ్యవసాయ సూచిత్రంగా తీర్చిదిద్దారు. అంతేకాదు పింగళి కన్య శాస్త్రంలో కూడా అపారమైన విజ్ఞానాన్ని సంపాదించాడు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఏ ప్రాంతంలోనూ ఎటువంటి కానిజం లభిస్తుందన్న విషయంలో ఆయన విశేష పరిశోధనలు జరిపారు. జాతీయ జెండా రూపకర్తగా వ్యవసాయ ఖనిజా శాస్త్రవేత్తగా బహుముఖ ప్రతిజ్ఞశాలిగా బహుభాషా గోవిందులుగా అన్నిటిని మించి జాతీయవాదిగా ప్రఖ్యాతి చెందిన వెంకయ్య తనకంటూ ఏమి మిగిల్చుకోలేదు కడపటి రోజుల్లో దుర్భర దరిద్రాన్ని అనుభవించే అనుభవించారాయన ఆయనకు ఇద్దరు కుమారులకు కుమార్తె ఏనాడు తనకోసం తాపత్రయపడని పింగళి కోసం 1963లో జనవరిలో ఆయన అభిమానులు కేఎల్ రావు జిఎస్ రాజు తదితర ప్రముఖులు ఒక నిధిని ఏర్పాటు చేశారు అయితే అది అప్పటికే ఆలస్యమైందని చెప్పవచ్చు పింగళి 1363 జులై నాలుగు శాశ్వతంగా కన్నుమూశారు. స్వతంత్ర ఉద్యమంలో చాలా కాలం మన నాయకులు బ్రిటిష్ దేశపు "యూనియన్ జాక్ "నే ఎగరవేసేవారు. ఇది ఏ మాత్రం సహితుకం కాదని వాదిస్తూ మన దేశానికి అంటూ ప్రత్యేకంగా జాతీయ జెండా ఉండాలని వాదించి గాంధీజీ కోరిక మేరకు త్రివర్ణ ప్రతాకాన్ని రూపొందించిన.పింగళి వెంకయ్య మన తెలుగువాడు కావడం తెలుగు వారందరికీ ఎంతో గర్వకారణం.

# ప్రపంచ చాంపియన్షిప్‌లో సత్తా చాటిన హైదరాబాద్ సెయిలర్లు వినోద్, బద్రీనాథ్



హైదరాబాద్ : హైదరాబాద్కు చెందిన 14 ఏళ్ల యువ సెయిలర్లు వినోద్ దండు, బద్రీనాథ్ నిరుడు ప్రపంచ వేదికపై సత్తా చాటారు. చెక్ రిపబ్లిక్లోని లేక్ లిప్నోలో జరిగిన ప్రపంచ చాంపియన్షిప్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. ఏడు యూరోపియన్ దేశాలు, ఆస్ట్రేలియా, భారత్ నుంచి వచ్చిన 104 బోట్లతో కూడిన అంతర్జాతీయ బృందాలను వినోద్, బద్రీనాథ్ వాడ్ కోచ్ సుహీమ్ షేక్, మాజీ జాతీయ చాంపియన్ అయ్యాజ్ షేక్ పర్యవేక్షణలో కేవలం రెండు నెలల కఠిన శిక్షణతోనే క్యాడెట్ క్లాస్లో ప్రపంచ చాంపియన్షిప్కు అర్హత సాధించడం విశేషం.అండర్ 17 క్యాడెట్ క్లాస్లో ఆశ్చర్యపరిచారు. మొత్తం 12 రేసుల్లో రెండు సింగిల్-డిజిట్ స్థానాలను, అందులో ఒక రేసులో రెండో స్థానాన్ని కూడా సాధించారు. ఓవరాల్గా 14వ స్థానంలో నిలిచి ప్రశంసలు అందుకున్నారు. వాడ్ కోచ్ సుహీమ్ షేక్ కూడా ఇది మొదటిసారి సెయిలింగ్ చేసేవారికి చాలా ఉత్తమమైన బోట్ అని చెప్పారు.

ప్రపంచ చాంపియన్షిప్లో అద్భుతమైన ప్రదర్శన తర్వాత వినోద్, బద్రీనాథ్ లు ఇప్పుడు తమ తదుపరి లక్ష్యాలపై దృష్టి సారించారు. 2026 జులైలో ఇటలీజరగబోయే సికింద్రాబాద్లోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన ఈ యువకులు యాచ్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో శిక్షణ పొందారు. హెడ్ కోచ్ సుహీమ్ షేక్, మాజీ జాతీయ చాంపియన్ అయ్యాజ్ షేక్ పర్యవేక్షణలో కేవలం రెండు నెలల కఠిన శిక్షణతోనే క్యాడెట్ క్లాస్లో ప్రపంచ చాంపియన్షిప్కు అర్హత సాధించడం విశేషం. 2000వ సంవత్సరం వరకు భారత్లో బాగా ప్రాచుర్యం పొందిన అండర్-17 క్యాడెట్ క్లాస్ సెయిలింగ్ బోట్లు సుహీమ్ కోచ్ చొరవతో ఇటీవల తిరిగి ప్రవేశపెట్టడం ఈ యువకుల విజయానికి ఒక ప్రధాన కారణమైంది. ఇది యువ సెయిలర్లకు డబుల్ హ్యాండర్ విభాగంలో నైపుణ్యాలను మెరుగుపరుచుకునే అవకాశాన్ని కల్పించింది. మాజీ జాతీయ క్యాడెట్ పుష్పరాజన్ ముత్తుఈ బోట్లు అద్భుతమైన ఆవిష్కరణగా అభివర్ణించాడు. హెడ్ కోచ్ సుహీమ్ షేక్ కూడా ఇది మొదటిసారి సెయిలింగ్ చేసేవారికి చాలా ఉత్తమమైన బోట్ అని చెప్పారు. ప్రపంచ చాంపియన్షిప్లో అద్భుతమైన ప్రదర్శన తర్వాత వినోద్, బద్రీనాథ్ లు ఇప్పుడు తమ తదుపరి లక్ష్యాలపై దృష్టి సారించారు. 2026 జులైలో ఇటలీజరగబోయే తదుపరి ప్రపంచ చాంపియన్షిప్లో పతకం అందుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అలాగే, ఆసియా క్రీడల కోసం 29 ఇఆర్, ఇంటర్నేషనల్ 420 వంటి పెద్ద బోట్లలో శిక్షణ పొందేందుకు సన్నద్ధమవుతున్నారు.

# పాక్‌పై జేడన్ సీల్స్ రికార్డు బౌలింగ్ సంచలనం

"టీమిండియా పేస్ దళ నాయకుడు జస్ప్రీత్ బుమ్రా 'పనిభారం' గురించి క్రికెట్ వర్గాల్లో చర్చ జరుగుతుంటే.. మరోవైపు.. వెస్టిండీస్ పేస్ సంచలనం జేడన్ సీల్స్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. వన్డే ఫార్మాట్లో పాకిస్తాన్పై అత్యుత్తమ గణాంకాలు నమోదు చేసిన బౌలర్గా నిలిచాడు. ఈ క్రమంలో సౌతాఫ్రికా దిగ్గజ పేసర్ డేల్ స్టెయిన్ పేరిట ఉన్న ఆల్టైమ్ రికార్డును సీల్స్ బద్దలు కొట్టాడు.

**202 పరుగుల తేడాతో పాక్ చిత్తు**

కాగా వెస్టిండీస్ సొంతగడ్డ మీద మూడు టీ20, మూడు వన్డేల సిరీస్ ఆడింది. తొలుత టీ20 సిరీస్లో పాక్ చేతిలో 2-1తో ఓటమిపాలైనన కరేబియన్లు.. వన్డే సిరీస్ను మాత్రం 2-1తో కైవసం చేసుకున్నారు. ట్రినిడాడ్ వేదికగా మంగళవారం రాత్రి జరిగిన మూడో వన్డేలో పర్యాటక పాక్ను ఏకంగా 202 పరుగుల తేడాతో చిత్తు చేసి ఈ మేర సిరీస్ను గెలుచుకుంది.

**నలుగురిని డకౌట్ చేశాడు**

ఈ విజయంలో జేడన్ సీల్స్ది కీలక పాత్ర. వెస్టిండీస్ విధించిన 295 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన పాకిస్తాన్కు సీల్స్ చుక్కలు చూపించాడు. ఓపెనర్లు సయీమ్ అయుబ్, అబ్దుల్లా షఫీక్లను డకౌట్ చేసిన ఈ రైటార్మ్ మీడియం పేసర్.. బాబర్ ఆజం (9), కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ (0)లను కూడా వెనక్కి పంపాడు.అదే విధంగా.. టెయిలెండర్లు నసీం షా (6), హసన్ అలీ (0) వికెట్లు కూడా తన ఖాతాలో వేసుకున్నాడు. మొత్తంగా 7.2 ఓవర్లు మాత్రమే బౌల్ చేసిన జేడన్ సీల్స్.. కేవలం 18 పరుగులు మాత్రమే ఇచ్చి ఆరు వికెట్లు పడగొట్టాడు. పాక్ బ్యాటింగ్ ఆర్డర్ పతనాన్ని శాసించి విండీస్కు ఏకపక్ష విజయం అందించాడు.

**పాక్తో వన్డేలలో తొలి బౌలర్గా అరుదైన ఘనత :** ఈ క్రమంలోనే డేల్ స్టెయిన్ పేరిట ఉన్న రికార్డును జేడన్ సీల్స్ బద్దలు కొట్టాడు. 2012లో సొంతగడ్డపై పాకిస్తాన్తో వన్డేల్లో స్టెయిన్ 39 పరుగులు ఇచ్చి ఆరు వికెట్లు తీశాడు. సీల్స్ ఇప్పుడు ఆ రికార్డును తిరగరాశాడు.ఇక మ్యాచ్ విషయానికొస్తే.. సీల్స్ ఆరు వికెట్లతో చెలరేగగా.. గుడకేశ్ మోటి రెండు, రోస్టన్ ఛేజ్ ఒక్కో వికెట్ పడగొట్టడంతో.. 29.2 ఓవర్లలో కేవలం 92 పరుగులే చేసి పాకిస్తాన్ ఆలౌట్ అయింది. ఫలితంగా 202 పరుగుల భారీ తేడాతో ఓటమిని చవిచూసింది. కాగా 34 ఏళ్ల తర్వాత విండీస్ చేతిలో పాక్ వన్డే సిరీస్ ఓడిపోవడం ఇదే తొలిసారి.ఇదిలా ఉంటే.. ఇటీవల ఇంగ్లండ్తో జరిగిన ఐదు మ్యాచ్ల టెస్టుల సిరీస్లో భారత ప్రధాన పేసర్ బుమ్రా మూడు మ్యాచ్లు మాత్రమే ఆడాడు. అతడిపై పనిభారాన్ని తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్న మేనేజ్మెంట్పై విమర్శలు వస్తున్నాయి.



ఇక బుమ్రా తదుపరి ఆసియా కప్-2025 బరిలో దిగాల్సి ఉంది. అనంతరం స్వదేశంలో టీమిండియా వెస్టిండీస్తో టెస్టుల్లో తలపడనుంది. సూపర్ ఫామ్లో ఉన్న జేడన్ సీల్స్ ఈ సిరీస్లో విండీస్కు కీలకం కానున్నాడు.

పాకిస్తాన్పై అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలు నమోదు చేసిన బౌలర్లు వీరే..

జేడన్ సీల్స్- వెస్టిండీస్- 6/18
డేల్ స్టెయిన్- సౌతాఫ్రికా- 6/39
తిసారా పెరీరా- శ్రీలంక- 6/44
కార్ల్ రాకెర్మాన్- ఆస్ట్రేలియా- 5/16.

# చరిత్ర సృష్టించిన వెస్టిండీస్

● 34ఏళ్ల తర్వాత పాకిస్థాన్పై తొలిసారి విజయం ● పాకిస్థాన్ను చిత్తు చేసిన విండీస్
● 202 పరుగుల తేడాతో ఘన విజయం




వెస్టిండీస్ క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. తాజాగా పాకిస్థాన్తో జరిగిన మూడో వన్డేలో 202 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన విండీస్ జట్టు నిర్ణీత 50 ఓవర్లకు 294/6 పరుగులు చేసింది. అనంతరం ఛేదనలో పాకిస్థాన్ తేలిపోయింది. 29.2 ఓవర్లలో 92 పరుగులకే ఆలౌటైంది. ఈ విజయంతో విండీస్ 2-1తో మూడు వన్డేల సిరీస్ను దక్కించుకుంది.

**34ఏళ్ల తర్వాత తొలిసారి :** సొంతగడ్డపై జరిగిన ఈ సిరీస్లో విండీస్ సత్తా చాటింది. సిరీస్లో జరిగిన తొలి మ్యాచ్లో ఓడినప్పటికీ, తర్వాత రెండు వన్డేల్లో పుంజుకొని అద్భుత విజయాలు నమోదు చేసింది. దీంతో 34 ఏళ్ల తర్వాత తొలిసారి పాకిస్థాన్పై వెస్టిండీస్ వన్డే సిరీస్ నెగ్గింది. దీంతో విండీస్ ఫ్యాన్స్ ఆనందంలో మునిగిపోయారు. కాగా, వెస్టిండీస్ చివరిసారిగా 1991లో జరిగిన వన్డే సిరీస్లో పాకిస్థాన్ను ఓడించింది.

**పాక్పై ట్రోల్స్ :** కాగా, ఈ మ్యాచ్లో వెస్టిండీస్ కెప్టెన్ షాయ్ హోప్ సూపర్ సెంచరీతో అదరగొట్టాడు. 94 బంతుల్లో 10 ఫోర్లు, 5 సిక్సర్లతో 120 పరుగులు చేశాడు. ఎడాపెడా బౌండరీలతో స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. దీంతో వెస్టిండీస్ మంచి స్కోర్ 294-6 చేసింది. అనంతరం 295 పరుగుల ఛేదనలో దిగిన పాకిస్థాన్ను విండీస్ బౌలర్లు ఆటాడేసుకున్నారు. ఏకంగా ఐదుగురు బౌలర్లు డకౌట్ అయ్యారు.ఇందులో కెప్టెన్ రిజ్వాన్ (0) సున్నాకే ఔట్ అవ్వగా, బాబర్ ఆజమ్ (9) స్వల్ప స్కోరుకే పెవిలియన్ చేరాడు. ఈ మ్యాచ్లో పాక్ 92 పరుగులకే ఆలౌట్ అవ్వడంపై సోషల్ మీడియాలో ఆజట్టుపై ట్రోల్స్ వస్తున్నాయి. వెస్టిండీస్ జట్టులో హోప్ ఒక్కడే 120 రన్స్ చేయగా, పాక్ జట్టు మొత్తం కలిసి 92 పరుగులే చేసిందని పాక్ను నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు. ఈ లెక్కన హోప్ ఒక్కడే పాక్పై 28 రన్స్తో నెగ్గాడంటూ కామెంట్లు చేస్తున్నారు.

**ఒక్కడే 6 వికెట్లు :** విండీస్ బౌలర్ జెయిడెన్ సీల్స్ ఈ మ్యాచ్లో ఆదరగొట్టాడు. ఈ ఒక్కడే 6 వికెట్లు నేలకూల్చి పాక్ పతనాన్ని శాసించాడు. టాప్ 4 వికెట్లు సీల్స్కే పడ్డాయి. ఓపెనర్లు సైమ్ ఆయూబ్ (0), అబ్దుల్లా (0) ఇద్దర్నీ సీల్స్ డకౌట్గా పెవిలియన్ పంపాడు. ఆనంతరం రిజ్వాన్, బాబర్ ను కూడా ఔట్ చేసి విండీస్కు బ్రేక్ ఇచ్చాడు. చివర్లో నసీమ్ షా, హసన్ అలీ వికెట్లు కూడా కూల్చాడు. ఇలా సీమ్స్ ఆరు వికెట్లతో సత్తా చాటగా, గుడాకేశ్ 2, రోస్టన్ చేజ్ 1 వికెట్ దక్కించున్నారు.

**రిజ్వాన్ - బాబర్ ఫెయిల్ :** పాక్ జట్టులోని ఇద్దరు అనుభవజ్ఞులైన బ్యాటర్లు బాబర్ ఆజామ్, మహ్మద్ రిజ్వాన్ ఫెయిల్ అయ్యారు. రిజ్వాన్ డకౌట్ కాగా, బాబర్ 23 బంతుల్లో 9 పరుగులకే పెవిలియన్ చేరాడు. దీంతో ఈ ఇద్దరిపై సోషల్ మీడియాలో ట్రోల్స్ ఎక్కువయ్యాయి

# మయామిలో బార్సా-విల్లారియల్ మ్యాచ్‌పై రియల్ మాడ్రిడ్ తీవ్ర వ్యతిరేకత

లా లిగా మరియు రాయల్ స్పానిష్ ఫుట్బాల్ ఫెడరేషన్ ఇప్పటికే విల్లారియల్ మరియు బార్సిలోనా మధ్య మయామిలో జరగడానికి మ్యాచ్ను ఆమోదించాయి మరియు %ఖజుఖీూా% మరియు %ఖీ×ఖీూా% నుండి అనుమతి కోరుతున్నాయి. యునైటెడ్ స్టేట్స్లో రెగ్యులర్-సీజన్ స్పానిష్ లీగ్ గేమ్ను నిర్వహించడాన్ని "స్థిరంగా తిరస్కరిస్తున్నట్లు" రియల్ మాడ్రిడ్ తెలిపింది మరియు "ఫుట్బాల్ ప్రపంచంలో ఒక మలుపు" గురించి హెచ్చరించింది. దీనికి విరుద్ధంగా, మయామిలో బార్సిలోనాతో జరిగే మ్యాచ్కు లీగ్లో మొదటిది అయిన మ్యాచ్లో విల్లారియల్ ఆమోదం పొందితే సీజన్-టికెట్ హోల్డర్లకు ఉచిత ప్రయాణం మరియు టిక్కెట్లను వాగ్దానం చేస్తోంది. లా లిగాలో 17వ రౌండ్ మ్యాచ్ హార్డ్ రాక్ స్టేడియంలో జరుగుతుంది. వెళ్లకూడదనుకునే లేదా వెళ్లలేని వారికి సీజన్ టిక్కెట్లపై 20% తగ్గింపు లభిస్తుందని అది పేర్కొంది."విదేశాలలో లీగ్ మ్యాచ్ ఆడే మొదటి (స్పానిష్) జట్టు మేము అవుతాము" అని విల్లారియల్ అధ్యక్షుడు ఫెర్నాండో రోయిగ్ ఒక వార్తా సమావేశంలో అన్నారు. "ఇది యునైటెడ్ స్టేట్స్ వంటి కీలక మార్కెట్లో మా బ్రాండ్ను విస్తరించడంలో మాకు చాలా సహాయపడుతుంది.విదేశాలలో మ్యాచ్ నిర్వహించడం చాలా కాలంగా ఇతర దేశాలలో సాకర్ మరియు దాని బ్రాండ్ను ప్రోత్సహించాలనే లీగ్ లక్ష్యంలో భాగంగా ఉంది.ఇది మొదట 2018లో బార్సిలోనా మరియు గిరోనా మధ్య మ్యాచ్తో యుఎస్లో మ్యాచ్ను నిర్వహించడానికి ప్రయత్నించింది, కానీ ఆటగాళ్ళు, అభిమానులు మరియు క్లబ్ల నుండి వచ్చిన విమర్శల తర్వాత ఆ ఆలోచనను తోసిపుచ్చారు. అక్కడ ఆడటానికి తదుపరి ప్రయత్నాలు కూడా విఫలమయ్యాయి.లీగ్ 2018లో గిరోనా అభిమానులకు పరిహార ప్యాకేజీలను అందించింది.ఈసారి క్లబ్ అభిమానుల ప్రయాణ మరియు టిక్కెట్లను విల్లారియల్ చెల్లిస్తుందా లేదా లీగ్ చెల్లిస్తుందా అనేది స్పష్టంగా తెలియలేదు.డిసెంబర్ 20న జరిగే మ్యాచ్ జరగకుండా నిరోధించడానికి చర్యలు తీసుకున్నట్లు మాడ్రిడ్ మంగళవారం తెలిపింది, ఇది "పోటీ యొక్క సమగ్రతను" మరియు "ఫలితాల చట్టబద్ధతను" దెబ్బతీస్తుందని పేర్కొంది."పోటీలో పాల్గొనే క్లబ్ల ముందస్తు సమాచారం లేదా సంప్రదింపులు లేకుండా తీసుకున్న ఈ చర్య, రెండు-అడుగుల లీగ్ పోటీలలో (ఒక మ్యాచ్ స్వదేశంలో మరియు మరొక మ్యాచ్ ప్రత్యర్థి జట్టు స్వదేశంలో) వర్తించే ప్రాదేశిక పరస్పరం యొక్క ముఖ్యమైన సూత్రాన్ని ఉల్లంఘిస్తుంది, ఇది పోటీ సమతుల్యతను దెబ్బతీస్తుంది మరియు దరఖాస్తుదారుల క్లబ్కు అనవసరమైన క్రీడా ప్రయోజనాన్ని ఇస్తుంది" అని మాడ్రిడ్ తెలిపింది.ఈ మ్యాచ్ "క్రీడాయేతర ఆసక్తుల ఆధారంగా మినహాయింపులకు తలుపులు తెరిచే ఆమోదయోగ్యం కాని ఉదాహరణను సృష్టిస్తుంది, ఇది క్రీడా సమగ్రతను స్పష్టంగా ప్రభావితం చేస్తుంది మరియు పోటీ యొక్క కల్తీకి ప్రమాదం కలిగిస్తుంది" అని క్లబ్ పేర్కొంది."ఈ ప్రతిపాదన అమలు చేయబడితే, దాని పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయి, ఇది ఫుట్బాల్ ప్రపంచంలో ఒక మలుపు అవుతుంది" అని మాడ్రిడ్ తెలిపింది.%ఖూ%లో ఆటకు అనుమతి ఇవ్వవద్దని %ఖీ×ఖీూా, ఖజుఖీూా% మరియు స్పెయిన్ యొక్క అగ్ర క్రీడా సంస్థను కోరినట్లు క్లబ్ తెలిపింది. ఈ మ్యాచ్ను మయామిలో ఆడాలనే అభ్యర్థనను స్పానిష్ సాకర్ సమాఖ్య సోమవారం ఆమోదించింది. దీనిని అధికారికంగా ప్రకటించే ముందు %ఖజుఖీూా% మరియు %ఖీ×ఖీూా% ఇప్పుడు అభ్యర్థనను ఆమోదించాలి."ఈ రకమైన ఏదైనా మార్పుకు, పోటీలో పాల్గొనే అన్ని క్లబ్ల స్పష్టమైన మరియు ఏకగ్రీవ ఒప్పందం ఉండాలి, అలాగే అధికారిక పోటీల నిర్వహణను నియంత్రించే జాతీయ మరియు అంతర్జాతీయ నియమాలను ఖచ్చితంగా గౌరవించాలి" అని మాడ్రిడ్ అన్నారు.మాడ్రిడ్ మరియు స్పానిష్ లీగ్ అధ్యక్షుడు జేవియర్ టెబాస్ తరచుగా వివిధ అంశాలపై విభేదిస్తున్నారు."2018లో స్థాపించబడిన ప్రమాణం ప్రకారం, దేశీయ పోటీలలో అధికారిక మ్యాచ్లు జాతీయ భూభాగం వెలుపల ఆడకుండా నిరోధించబడతాయి, ఇక్కడ లేని తగిన సమర్థనీయమైన అసాధారణ పరిస్థితులలో తప్ప", విదేశాలలో ఆట ఆడాలనే అభ్యర్థనను తిరస్కరించాలని క్లబ్ పేర్కొంది."అటువంటి ఏకగ్రీవ అనుమతి లేకుండా అవసరమైన పరిపాలనా అధికారాన్ని మంజూరు చేయవద్దని" దేశంలోని ఉన్నత క్రీడా మండలిని కోరినట్లు మాడ్రిడ్ తెలిపింది."రియల్ మాడ్రిడ్ అధికారిక పోటీల యొక్క న్యాయమైన మరియు సరైన పనితీరును హామీ ఇచ్చే జాతీయ మరియు అంతర్జాతీయ నియమాలను గౌరవించాలనే దాని నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది మరియు అన్ని సమర్థ సంస్థల ముందు వాటితో దాని సమ్మతిని సమర్థిస్తుంది" అని క్లబ్ తెలిపింది.విల్లారియల్ మంగళవారం ముందుగా దాని సీజన్ టిక్కెట్-హోల్డర్లు ఉచితంగా ప్రయాణించవచ్చని మరియు మ్యాచ్ కోసం ఉచిత టిక్కెట్లను పొందవచ్చని తెలిపింది. వెళ్లకూడదనుకునే లేదా వెళ్లలేని వారికి సీజన్ టిక్కెట్లపై 20% తగ్గింపు లభిస్తుందని అది పేర్కొంది."విదేశాలలో లీగ్ మ్యాచ్ ఆడే మొదటి (స్పానిష్) జట్టు మేము అవుతాము" అని విల్లారియల్ అధ్యక్షుడు ఫెర్నాండో రోయిగ్ ఒక వార్తా సమావేశంలో అన్నారు. "ఇది యునైటెడ్ స్టేట్స్ వంటి కీలక మార్కెట్లో మా బ్రాండ్ను విస్తరించడంలో మాకు చాలా సహాయపడుతుంది.విదేశాలలో మ్యాచ్ నిర్వహించడం చాలా కాలంగా ఇతర దేశాలలో సాకర్ మరియు



దాని బ్రాండ్ను ప్రోత్సహించాలనే లీగ్ లక్ష్యంలో భాగంగా ఉంది.ఇది మొదట 2018లో బార్సిలోనా మరియు గిరోనా మధ్య మ్యాచ్తో యుఎస్లో మ్యాచ్ను నిర్వహించడానికి ప్రయత్నించింది, కానీ ఆటగాళ్ళు, అభిమానులు మరియు క్లబ్ల నుండి వచ్చిన విమర్శల తర్వాత ఆ ఆలోచనను తోసిపుచ్చారు. అక్కడ ఆడటానికి తదుపరి ప్రయత్నాలు కూడా విఫలమయ్యాయి.దీనికి విరుద్ధంగా, మయామిలో బార్సిలోనాతో జరిగే మ్యాచ్కు లీగ్లో మొదటిది అయిన మ్యాచ్లో విల్లారియల్ ఆమోదం పొందితే సీజన్-టికెట్ హోల్డర్లకు ఉచిత ప్రయాణం మరియు టిక్కెట్లను వాగ్దానం చేస్తోంది. లా లిగాలో 17వ రౌండ్ మ్యాచ్ హార్డ్ రాక్ స్టేడియంలో జరుగుతుంది. వెళ్లకూడదనుకునే లేదా వెళ్లలేని వారికి సీజన్ టిక్కెట్లపై 20% తగ్గింపు లభిస్తుందని అది పేర్కొంది."విదేశాలలో లీగ్ మ్యాచ్ ఆడే మొదటి (స్పానిష్) జట్టు మేము అవుతాము" అని విల్లారియల్ అధ్యక్షుడు ఫెర్నాండో రోయిగ్ ఒక వార్తా సమావేశంలో అన్నారు. "ఇది యునైటెడ్ స్టేట్స్ వంటి కీలక మార్కెట్లో మా బ్రాండ్ను విస్తరించడంలో మాకు చాలా సహాయపడుతుంది.విదేశాలలో మ్యాచ్ నిర్వహించడం చాలా కాలంగా ఇతర దేశాలలో సాకర్ మరియు దాని బ్రాండ్ను ప్రోత్సహించాలనే లీగ్ లక్ష్యంలో భాగంగా ఉంది.ఇది మొదట 2018లో బార్సిలోనా మరియు గిరోనా మధ్య మ్యాచ్తో యుఎస్లో మ్యాచ్ను నిర్వహించడానికి ప్రయత్నించింది, కానీ ఆటగాళ్ళు, అభిమానులు మరియు క్లబ్ల నుండి వచ్చిన విమర్శల తర్వాత ఆ ఆలోచనను తోసిపుచ్చారు. అక్కడ ఆడటానికి తదుపరి ప్రయత్నాలు కూడా విఫలమయ్యాయి.లీగ్ 2018లో గిరోనా అభిమానులకు పరిహార ప్యాకేజీలను అందించింది.ఈసారి క్లబ్ అభిమానుల ప్రయాణ మరియు టిక్కెట్లను విల్లారియల్ చెల్లిస్తుందా లేదా లీగ్ చెల్లిస్తుందా అనేది స్పష్టంగా తెలియలేదు.డిసెంబర్ 20న జరిగే మ్యాచ్ జరగకుండా నిరోధించడానికి చర్యలు తీసుకున్నట్లు మాడ్రిడ్ మంగళవారం తెలిపింది, ఇది "పోటీ యొక్క సమగ్రతను" మరియు "ఫలితాల చట్టబద్ధతను" దెబ్బతీస్తుందని పేర్కొంది.లీగ్ 2018లో గిరోనా అభిమానులకు పరిహార ప్యాకేజీలను అందించింది.ఈసారి క్లబ్ అభిమానుల ప్రయాణ మరియు టిక్కెట్లను విల్లారియల్ చెల్లిస్తుందా లేదా లీగ్ చెల్లిస్తుందా అనేది స్పష్టంగా తెలియలేదు.స్టీఫెన్ రాస్ యొక్క హార్డ్ రాక్ స్టేడియం, మయామి డాల్ఫిన్స్, ఫార్ములా వన్ యొక్క మయామి గ్రాండ్ ప్రిక్స్ మరియు మయామి ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ వంటి కంపెనీల పోర్ట్ఫోలియోలో భాగమైన స్పోర్ట్స్ మరియు ఎంటర్టైన్మెంట్ గ్రూప్ రిలెవెంట్ స్పోర్ట్స్ లీగ్ యొక్క దీర్ఘకాలిక భాగస్వామ్యంలో భాగంగా %ఖూ%లో ఆడటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.ఈ సంవత్సరం ప్రారంభంలో, న్యూయార్క్కు చెందిన రిలెవెంట్ స్పోర్ట్స్ 2027-2033 కాలానికి %ఖజుఖీూా% పురుషుల క్లబ్ పోటీలకు ప్రపంచ వాణిజ్య హక్కులపై ప్రత్యేకమైన చర్చల హక్కులను కలిగి ఉందని ప్రకటించారు.గత సంవత్సరం ఇతర దేశాలలో దేశీయ లీగ్ ఆటలను నిరోధించే దాని విధానాన్ని సమీక్షించాలని ఆదేశించడం ద్వారా దశాబ్దాల సాకర్ సంప్రదాయాన్ని ముగించే దిశగా అడుగులు వేసింది.స్పెయిన్లోని కొన్ని అభిమానుల సంఘాలు మరియు ఆ దేశ ఆటగాళ్ల సంఘం సోమవారం మ్యాచ్ను వేల కిలోమీటర్ల దూరం తరలించే ప్రణాళికను తిరస్కరించాయి.అయితే, %ఖూ% ప్రో స్పోర్ట్స్ లీగ్లు తమ బ్రాండ్లు మరియు అభిమానుల స్థావరాలను నిర్మించడంలో సహాయపడే యూరప్, ఆసియా మరియు దక్షిణ అమెరికాలో ఆటలను నిర్వహించడం నిత్యకృత్యంగా మారింది.

# ఆడకున్నా అదరగొట్టిన రోహిత్ శర్మ




అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) తాజాగా విడుదల చేసిన వన్డే ర్యాంకింగ్స్లో భారత ఆటగాళ్లు దుమ్మురేపారు. 784 రేటింగ్ పాయింట్లతో యువ ఆటగాడు శుభ్మన్ గిల్ అగ్ర స్థానంలో నిలిచాడు. ఇటీవలి కాలంలో పెద్దగా వన్డే మ్యాచ్లు ఆడని సీనియర్ ప్లేయర్ రోహిత్ శర్మ రెండో స్థానంలో నిలిచాడు. హిట్మ్యాన్ ఖాతాలో 756 రేటింగ్ పాయింట్స్ ఉన్నాయి. వెస్టిండీస్తో జరుగుతున్న సిరీస్లో విఫమయిన పాకిస్థాన్ క్రికెటర్ బాబర్ అజామ్ (751 పాయింట్స్) మూడో స్థానానికి పడిపోయాడు. మొన్నటి వరకు బాబర్ రెండో స్థానంలో ఉండగా.. రోహిత్ మూడో స్థానంలో ఉన్నాడు.తాజా వన్డే ర్యాంకింగ్స్లో టీమిండియా స్టార్ విరాట్ కోహ్లీ నాలుగో స్థానంలో ఉన్నాడు. కింగ్ ఖాతాలో 736 పాయింట్స్ ఉన్నాయి. శ్రేయస్ అయ్యర్ (708 పాయింట్స్) ఎనిమిదో స్థానంలో ఉండగా.. కేఎల్ రాహుల్ (638 పాయింట్స్) 15వ స్థానంలో ఉన్నాడు. టాప్-10లో నలుగురు భారత ఆటగాళ్లు ఉన్నారు. డారిల్ మిచెల్ (720 పాయింట్లు), చరిత్ అసలంక (719 పాయింట్లు), హ్యారీ టెక్టర్ (708 పాయింట్లు), ఇబ్రహీం జద్రాన్ (676 పాయింట్లు), కుశాల్ మెండిస్ (669 పాయింట్లు) టాప్-10లో ఉన్నారు.

రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు టీ20, టెస్ట్ ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ ఇద్దరు వన్డే క్రికెట్ మీదే దృష్టి సారించారు. అక్టోబర్ 19 నుంచి 25 వరకు భారత్, ఆస్ట్రేలియా మధ్య మూడు వన్డేల సిరీస్ జరగనుంది. ఈ సిరీస్ కోసం ప్రస్తుతం సన్నద్ధమవుతున్నారు. రోహిత్, కోహ్లీలు వన్డేల్లో చివరిసారిగా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడారు. 2023 నుంచి వన్డేల్లో హిట్మ్యాన్ 61.47 సగటుతో ఆడుతున్నాడు. 117 స్ట్రైక్ రేట్తో 1702 రన్స్ చేశాడు.1 ఎ క్స్ బె ట్ ఇల్లీగల్ యాప్స్ అని మీ కు తెలియదా..?

# 1 ఎక్స్ బెట్ ఇల్లీగల్ యాప్స్ అని మీకు తెలియదా..?

**రైనాను విచారించిన ఈడీ**



ఆన్లైన్ బెట్టింగ్ యాప్ల ప్రమోషన్కు సంబంధించి సినీ, క్రీడా ప్రముఖులను ఈడీ విచారిస్తోంది. అందులో భాగంగా మాజీ క్రికెటర్ సురేశ్ రైనాను కూడా విచారించింది. ఈ సందర్భంగా పలు ప్రశ్నలను అతడి ముందు ఉంచినట్లు జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. 1 ఎక్స్ బెట్ ఆన్లైన్ బెట్టింగ్ యాప్నకు రైనా బ్రాండ్ అంబాసిడర్గా ఉన్నట్లు తెలుస్తోంది. మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, హర్భజన్ సింగ్ను కూడా ఇప్పటికే ఈడీ విచారించింది. ఇవాళ సురేశ్ రైనా విచారణ ముగిసింది.
బెట్టింగ్ యాప్ ప్రమోషన్లో మీ పాత్ర ఏంటి? 1ఎక్స్ బెట్ మాత్రమే కాకుండా ఇంకేమైనా ప్రమోట్ చేశారా?
మీకు ఈ ప్లాట్ఫామ్లతో ఏదైనా ఒప్పందం లేదా లావాదేవీలకు సంబంధించి రికార్డులు ఉన్నాయా? మీకు ఏ కంపెనీ ద్వారా, ఎలా

ఆన్లైన్ బెట్టింగ్ యాప్ల ప్రమోషన్కు సంబంధించి సినీ, క్రీడా ప్రముఖులను ఈడీ విచారిస్తోంది. అందులో భాగంగా మాజీ క్రికెటర్ సురేశ్ రైనాను కూడా విచారించింది. ఈ సందర్భంగా పలు ప్రశ్నలను అతడి ముందు ఉంచినట్లు జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. 1 ఎక్స్ బెట్ ఆన్లైన్ బెట్టింగ్ యాప్నకు రైనా బ్రాండ్ అంబాసిడర్గా ఉన్నట్లు తెలుస్తోంది. మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, హర్భజన్ సింగ్ను కూడా ఇప్పటికే ఈడీ విచారించింది. ఇవాళ సురేశ్ రైనా విచారణ ముగిసింది.
బెట్టింగ్ యాప్ ప్రమోషన్లో మీ పాత్ర ఏంటి? 1ఎక్స్ బెట్ మాత్రమే కాకుండా ఇంకేమైనా ప్రమోట్ చేశారా?
మీకు ఈ ప్లాట్ఫామ్లతో ఏదైనా ఒప్పందం లేదా లావాదేవీలకు సంబంధించి రికార్డులు ఉన్నాయా? మీకు ఏ కంపెనీ ద్వారా, ఎలా
చెల్లింపులు జరిగాయి?
మీరు లేదా మీ తరఫున ఎవరైనా సరే ఈ బెట్టింగ్ యాప్లకు సంబంధించి లీగల్ స్థితిని చెక్ చేశారా?
మీకు ఎప్పుడైనా గ్యాంబ్లింగ్, అన్స్కిల్ బేస్డ్ గేమ్స్ అనిపించలేదా? వారి ఆల్గారిథమ్ గురించి ఏమైనా అవగాహన ఉందా?
భారత చట్టాల ప్రకారం ఇలాంటి యాప్స్ ఇల్లీగల్ అని మీకు తెలియదా?
1 ఎక్స్నిర్వాహకులతో మీరు ఎప్పుడైనా నేరుగా లేదా పరోక్షంగా కాంటాక్ట్ అయ్యారా?
ఆన్లైన్ బెట్టింగ్ పూర్తిగా నిషేధం ఉన్న రాష్ట్రాల్లోనూ మీరు ఈ ప్లాట్ఫామ్ గురించి ప్రమోట్ చేశారా?

# 2030 కామన్వెల్త్ క్రీడలకు సిద్ధమవుతున్న భారత్

**బిడ్‌ను ఆమోదించిన భారత ఒలింపిక్ సంఘం**




ఒలింపిక్ తర్వాత అత్యంత ఆదరణ ఉన్న, ఎక్కువ దేశాలు బరిలో నిలిచే కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చేందుకు భారత్ సిద్ధమవుతోంది. 2030 క్రీడలను గుజరాత్లో నిర్వహించేందుకు బిడ్ దాఖలు ఇప్పటికే వార్తలు వచ్చాయి. కామన్వెల్త్ క్రీడలకు 2010లో తొలిసారి భారత్ ఆతిథ్యం ఇచ్చింది. మరోసారి నిర్వహించాలనే ఆలోచనలో ఉన్న కేంద్ర ప్రభుత్వం, 2030లో జరిగే పోటీల కోసం ముమ్మర కసరత్తు చేస్తోంది. 2036 ఒలింపిక్ క్రీడల నిర్వహణకు ఆసక్తి కనబరుస్తున్న కేంద్రం, వాటిని కూడా గుజరాత్లోని అహ్మదాబాద్లోనే నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించింది. 2030 కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వడానికి భారత ఒలింపిక్ సంఘం బిడ్కు ఆమోదం తెలిపింది. ఆగస్టు 31 గడువుకు ముందే ప్రతిపాదనలను సమర్పించాలని ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో నిర్ణయించింది.కామన్వెల్త్ క్రీడలకు 2010లో తొలిసారి భారత్ ఆతిథ్యం ఇచ్చింది. మరోసారి నిర్వహించాలనే ఆలోచనలో ఉన్న కేంద్ర ప్రభుత్వం, 2030లో జరిగే పోటీల కోసం ముమ్మర కసరత్తు చేస్తోంది. 2036 ఒలింపిక్ క్రీడల నిర్వహణకు ఆసక్తి కనబరుస్తున్న కేంద్రం, వాటిని కూడా గుజరాత్లోని అహ్మదాబాద్లోనే నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించింది. అంతకుముందే కామన్వెల్త్ క్రీడల సమర్థ నిర్వహణ ద్వారా దేశ శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పాలని యత్నిస్తోందని నిపుణులు అంటున్నారు.

సూర్య
suryachitramagazine@gmail.com
విజయవాడ
గురువారం
14 ఆగస్ట్ 2025



# సూర్య సినిమా

# పవన్ 2025 స్పెషల్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ 30 ఏళ్ల కెరీర్ లో చేసింది 30 సినిమాలే. అంటే ఏడాదికో సినిమా చొప్పున చేసు కుని వచ్చినట్లు అందులో చిరంజీవి - సాయి ధరమ్ తేజ్ సినిమాలను తీసేస్తే ఆ నెంబర్ కూడా ఉండదు. ఏడాది చొప్పున డివైడ్ చేసుకుంటే? అందులో మళ్లీ వ్యత్యాసం



కనిపిస్తుంది. మరి పవన్ ఒకే ఏడాది రెండు సినిమాలు రిలీజ్ చేసిన సందర్భాలున్నాయా? అంటే ఓ ఐదు సందర్భాలు కనిపిస్తున్నాయి. తొలి ప్రయత్నం అలా: 1998 లో సుస్వాగతం, తొలి ప్రేమ చిత్రాలు రిలీజ్ అయ్యాయి. నటుడిగా పవన్ కెరీర్ మొదలైన తర్వాత ఒకే ఏడాది రెండు సినిమాలు రిలీజ్ చేయడం అన్నది అదే తొలిసారి.

ఆ రెండు చిత్రాలు పవన్ కి ఎనలేని గుర్తింపును తీసుకొచ్చాయి. అతడి స్టార్ డమ్‌ని రెట్టింపు చేసిన చిత్రాలవి. అటుపై మళ్లీ రెండు సినిమాలు రిలీజ్ చేయడానికి ఎనిమిదేళ్లు పట్టింది. 2006 లో మళ్లీ బంగారం, అన్నవరం చిత్రాలు రిలీజ్ అయ్యాయి. ఈ రెండు యావరేజ్‌గా ఆడాయి. ఆ తర్వాత ఐదేళ్ల తర్వాత 2011లో తీన్ మార్, పంజా చిత్రాలు ఒకే ఏడాదిలో రిలీజ్ అయ్యాయి. గబ్బర్ సింగ్‌తో లెక్క సరి: ఈ రెండు భారీ బడ్జెట్‌తో భారీ అంచనాల మధ్య రిలీజ్ అయ్యాయి. కానీ వాటిని అందుకోవడంలో విఫల మయ్యాయి. ఈ రెండు చిత్రాలు ఇండస్ట్రీ రికార్డులు తిరగరాస్తాయని ట్రేడ్ అంచనా వేసింది. కానీ సాధ్యం కాలేదు. దీంతో పవన్ కూడా ఈ ఫ్లాప్ లను అంతే సీరియస్‌గా తీసుకున్నారు. ఈనేపథ్యంలో ఏమాత్రం గ్యాప్ తీసుకోకుండా మరుసటి ఏడాది 2012లో నే రెండు సినిమాలు రిలీజ్ చేసారు. అవే గబ్బర్ సింగ్, కెమెరా మ్యాన్ గంగతో రాంబాబు. వీటిలో గబ్బర్ సింగ్ బ్లాక్ బస్టర్ అవ్వగా రాంబాబు మాత్రం తడాఖా చూపించలేకపోయాడు. కలిసి రాని తొలి పాన్ ఇండియా: కానీ గబ్బర్ సింగ్ సక్సెస్‌తో అన్ని ఫ్లాప్‌లు పటా పంచల్ అయ్యాయి. గబ్బర్ సింగ్ విజయంతో పవన్ రేంజ్ మళ్లీ తారా స్థాయికి చేరింది. మార్కెట్ కూడా రెట్టింపు అయింది. ఆ తర్వాత మళ్లీ చాలా కాలం పాటు ఒకే ఏడాది రెండు రిలీజ్‌ల జోలికి వెళ్లలేదు. మళ్లీ 13 ఏళ్ల తర్వాత 2025లో హరిహరవీరమల్లుతో ప్రేక్ష కుల ముందుకొచ్చారు. పవన్ కెరీర్‌లో ఇదే తొలి పాన్ ఇండియా సినిమా. భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన ఈ సినిమా ఎలాంటి ఫలితాలు సాధించిందో తెలిసిందే. ఓజీపైనే ఆశలన్నీ: జులైలో రిలీజ్ అయిన సినిమా అంచనాలు అందుకోవడంలో విఫలమైంది. ఇప్పుడా లెక్క సరి చేయడానికి ఇదే ఏడాది సెప్టెంబర్‌లో ఓజీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. గ్యాంగ్ స్టర్ బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కిన సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. రిలీజ్ అయిన ప్రచార చిత్రాలతో అంచనాలు ఆకాశా న్నంటుతున్నాయి. పవన్ అభిమానులు కాలరెగరేసే సినిమాగా ఓజీని భావిస్తున్నారు. మరో సినిమా ఉస్తాద్ భగత్ సింగ్ కూడా శర వేగంగా చిత్రీకరణ పూర్తి చేసుకుంటుంది. అన్ని అనుకున్నట్లు జరిగితే డిసెంబర్ లో డేట్ ఇచ్చినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. ఆ రకంగా 2025 పవన్ కెరీర్‌లో మరో స్పెషల్‌గా చెప్పొచ్చు.

# వార్2 వర్సెస్ కూలీ ఓపెనింగ్స్





నేచురల్ స్టార్ నాని మోస్ట్ ఎవైటెడ్ గ్లోబల్ యాక్షనర్ 'ది ప్యారడైజ్' లో ఇంతకు ముందు ఎన్నడూ చేయని ఇంటెన్స్ క్యారెక్టర్ చేస్తున్నారు. దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో, సినిమాస్ బ్యానర్ పై నిర్మాత సుధాకర్ చెరుకూరి అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ నిర్మిస్తున్నారు. రా స్టేట్మెంట్, రెండు పవర్ ఫుల్ ఫస్ట్-లుక్ పోస్టర్లతో ఈ చిత్రం ఇప్పటికే సంచలనం సృష్టించింది. తాజాగా బిహైండ్ ది సీన్స్ 'స్పార్క్ ఆఫ్ ప్యారడైజ్' గ్లింప్స్ ని రిలీజ్ చేశారు మేకర్స్. జైల్ బ్యాక్ డ్రాప్‌లో సాగే స్పార్క్ ఆఫ్ ప్యారడైజ్ వీడియోలో, రామోజీ ఫిలిం సిటీలో 15 రోజుల పాటు షూట్ చేసిన పవర్‌ఫుల్ యాక్షన్ సీక్వెన్స్ కి ఎక్సైటింగ్ గ్లింప్స్ కనిపించాయి. కత్తులు పట్టుకున్న ఖైదీలు చుట్టుముట్టినప్పటికీ, నాని పాత్ర ఒంటరిగా, చేతిలో ఆయుధం లేకుండా, ఏమాత్రం భయపడకుండా, సీట్లో కూర్చొని ధైర్యంగా వారిని సవాలు చేస్తూ కనిపించడం అదిరిపోయింది. రెండు జడలు, ముఖం మీద గాట్లు, రఫ్ %@% టఫ్ లుక్‌తో నాని పవర్ ఫుల్ గా కనిపించారు. చుట్టూ గందరగోళం జరుగుతున్నా, సీట్లో కూర్చొని, కత్తులు పట్టుకున్న గుంపుని కూల్ గా గమనించడం ఫెరోషియస్ గా వుంది. దర్శకుడు శ్రీకాంత్ ఒదెల బోల్డ్ విజన్ ని ఈ వీడియో ప్రజెంట్ చేస్తోంది. క్యారెక్టర్ డిజైన్ నుంచి ప్రతి ఫ్రేమ్ వరకూ తన బ్రిలియన్స్ ని చూపించారు. సుధాకర్ చెరుకూరి ప్రొడక్షన్ వ్యాల్యూస్ అద్భుతంగా వున్నాయి. సినిమాకి రా, రియలిస్టిక్ టోన్‌ని రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్తుంది. ప్రతి ఫ్రేమ్‌కి థ్రిల్‌ని జోడించి, పుల్స్ పెంచే మ్యూజిక్ అందించారు. రాఘవ్ జుయల్ కీలక పాత్రలో టాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్నారు. బలమైన క్యారెక్టర్స్‌తో కూడిన కథ ప్రేక్షకులకు విజువల్ స్పెక్టకిల్‌తో పాటు స్ట్రాంగ్ కంటెంట్ అందించడానికి రెడీ అవుతోంది. ది ప్యారడైజ్ 2026 మార్చి 26న థియేటర్లలోకి రానుంది. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్ మొత్తం ఎనిమిది భాషల్లో రిలీజ్ అవుతూ ఇండియన్ సినిమాలో మోస్ట్ అవైటెడ్ యాక్షన్ డ్రామాలలో ఒకటిగా నిలుస్తోంది.

# సెప్టెంబర్ 19న 'భద్రకాళి'



తెలుగు ప్రేక్షకులను అలరించిన 'మార్గన్' విజయం తర్వాత విజయ్ ఆంటోనీ మరో పవర్ ఫుల్ ప్రాజెక్ట్‌తో 'భద్రకాళి' వస్తున్నారు. విజయ్ ఆంటోనికి ల్యాండ్‌మార్క్ మూవీగా నిలిచే ఈ చిత్రానికి అరుణ్ ప్రభు దర్శకత్వం వహించగా, సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్‌పై రామాంజనేయులు జవ్వాజీ నిర్మించారు. ఈ ప్రాజెక్ట్‌ను విజయ్ ఆంటోనీ ఫిల్మ్ కార్పొరేషన్, మీరా విజయ్ ఆంటోనీ సమర్పిస్తున్నారు. రగ్గడ్ పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రం సెప్టెంబర్ 19న రిలీజ్ కానుందని మేకర్స్ అనౌన్స్ చేశారు. తెలుగులో మార్గన్ సినిమాను విజయం దిశగా నడిపించిన ఏషియన్ సురేష్ ఎంటర్టైన్మెంట్స్ ఈ సినిమాను కూడా తెలుగులో రిలీజ్ చేస్తుంది. రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా సపోర్ట్ కూడా ఉండడంతో ప్రాజెక్ట్‌పై మంచి బజ్ ఉంది. ఇప్పటికే విడుదలైన టీజర్ కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో వాగై చంద్రశేఖర్, సునీల్ కృపలానీ, సెల్ మురుగన్, తృప్తి రవీంద్ర, కిరణ్, రినీ బాట్, రియా జితు, మాస్టర్ కేశవ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. టాప్ టెక్నికల్ టీం ఈ సినిమాకి పని చేస్తున్నారు. షెల్లీ కాలిస్ట్ డీవోపీ, విజయ్ ఆంటోనీ స్వయంగా మ్యూజిక్ అందిస్తున్నారు. రేమండ్ డెరిక్ ఎడిటర్. రాజశేఖర్ ఫైట్ మాస్టర్. శ్రీరామన్ ఆర్ట్ డైరెక్టర్. తెలుగులో డైలాగ్స్‌ని రాజశేఖర్ రెడ్డి రాశారు.

# 'మోతెవరి లవ్ స్టోరీ'

## బ్లాక్ బస్టర్

భారత దేశపు అతిపెద్ద ఓటీటీ ప్లాట్ ఫాం అయిన జీ5 తెలుగు గ్రామీణ తెలంగాణ ప్రాంతంలోని మూలాల్ని ప్రతిబింబించేలా 'మోతెవరి లవ్ స్టోరీ'ని ఆడియెన్స్ ముందుకు తీసుకు వచ్చింది. అనిల్



గీలా, వర్షిణి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సిరీస్ ఆగస్టు 8న ప్రీమియర్ అయిన సంచలనాత్మక స్పందనను దక్కించుకుంది. శివ కృష్ణ బుర్రా రచన, దర్శకత్వం వహించిన ఈ సిరీస్‌లో మురళీధర్, సదన్న, విజయ లక్ష్మి, సుజాత ఇతరులు కీలక పాత్రల్లో నటించారు. మధుర ఎంటర్‌టైన్ మెంట్, మై విలేజ్ షో బ్యానర్లపై మధుర శ్రీధర్, శ్రీరామ్ శ్రీకాంత్ 'మోతెవరి లవ్ స్టోరీ'ని నిర్మించిన సిరీస్ ప్రస్తుతం సక్సెస్ ఫుల్‌గా దూసుకుపోతోంది. ఈ క్రమంలో మంగళవారం బ్లాక్ బస్టర్ సక్సెస్ మీట్‌ను నిర్వహించారు. దర్శకుడు శివ కృష్ణ బుర్రా మాట్లాడుతూ .. "మోతెవరి లవ్ స్టోరీ' మా నాన్నకి అంకితం చేస్తున్నాను. మావి గల్ఫ్ బతుకులు.. గల్ఫ్ మెతుకులు. ఇందులోని ఫ్లాష్ బ్యాక్‌లో క్యాసెట్ సీన్‌ను నా జీవితంలో చూశాను. నాకంటే మా నాన్నకే సినిమాలంటే ఎక్కువగా ఇష్టం. సిరీస్ కోసం మా టీం అంతా చాలా కష్టపడింది. శ్రీకాంత్ అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు. ఆయన సపోర్ట్ లేకపోయి ఉంటే ఈ సిరీస్ ఇంత గొప్పగా వచ్చేది కాదు. అనిల్ ఈ ప్రాజెక్ట్ కోసం చాలా కష్టపడ్డాడు. త్వరలో మరింత పెద్ద హీరో అవుతాడు. వర్షిణి, మాస్ అందరూ అద్భుతంగా నటించారు. ఆడియెన్స్ చూపిస్తున్న ప్రేమకు నేను ఎప్పుడూ దాసోహమే' అన్నారు.

# స్టార్ దూకుడు



సౌత్‌లో ఉన్న టాలెంటెడ్ వర్సటైల్ యాక్టర్లలో మలయాళ నుంచి వచ్చిన ఫహద్ ఫాజిల్ ఒకరు. బలమైన పాత్ర ఎలాంటిదైనా సరే అతనికి ఇస్తే మాత్రం అదరగొట్టేస్తాడు. మలయాళంలో ఆల్రెడీ సోలో సినిమాలు చేస్తూ సత్తా చాటుతున్న ఫహద్ ఫాజిల్ మిగతా భాషల్లో సపోర్టింగ్ రోల్స్ చేస్తూ వస్తున్నాడు. ముఖ్యంగా తమిళ్ లో ఫహద్ ఫాజిల్ విలన్‌గా చేసి మెప్పిస్తున్నాడు. విక్రం, మామన్నన్ ఇలా సినిమాలు అలరించాయి. ఐతే తెలుగులో పుష్ప 1, 2 సినిమాలు చేశాడు ఫహద్. ఐతే ఆ సినిమాలో తన పాత్ర కామెడీ అవ్వడంతో సినిమా చేయకుండా ఉండాల్సిందని తర్వాత ఫీల్ అయ్యాడు. హిట్ సినిమాపై అసంతృప్తి.. ఈమధ్యనే ఒక ఇంట ర్వ్యూలో పేరు చెప్పకుండా ఒక సూపర్ హిట్ సినిమాపై తన అసంతృప్తి వ్యక్తం చేశాడు ఫహద్. అది తప్పకుండా పుష్ప గురించే అని అందరికీ తెలుసు. తెలుగులో ఫహద్ ఎంట్రీ సినిమా హిట్టే కానీ అతనికి సంతృప్తి ఇవ్వలేదు. మరో తెలుగు సినిమా ఆఫర్ వచ్చినా చేస్తాడా లేదా అన్నది కూడా తెలియదు. ఐతే ప్రస్తుతం ఫహద్ మలయాళంలోనే సోలో సినిమాలు చేస్తే బెటర్ అని భావిస్తున్నాడు. ఆవేశం సినిమాతో సొంత భాషలో సూపర్ హిట్ కొట్టాడు ఫహద్. అదే తరహాలో సినిమాలు చేస్తే భాగుంటుందని అనుకుంటున్నాడు. ఈ క్రమంలో ఫహద్ ఫాజిల్ నటించిన మరో సినిమా ఒడుమ్ కుతిరా చాడుమ్ కుతిరా ఈ నెల రిలీజ్ అవుతుంది. ఆగస్టు 29న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు వస్తుంది. ఈ సినిమా హిట్ ఐతే ఇక మలయాళంలోనే హీరోగా సినిమాలు చేయాలని అనుకుంటున్నాడు ఫహద్. ఒడుమ్ కుతిరా చాడుమ్ కుతిరాలో ఫహద్ ఫాజిల్.. ఒడుమ్ కుతిరా చాడుమ్ కుతిరా సినిమాలో ఫహద్ ఫాజిల్‌తో పాటుగా కళ్యాణి ప్రియదర్శన్ హీరోయిన్‌గా నటించింది. ఆవేశం తర్వాత ఫహద్ చేస్తున్న సినిమా కాబట్టి సినిమాపై మంచి అంచనాలు ఉన్నాయి. ఆవేశం సినిమాపై తెలుగు ఆడియన్స్ చాలా ఆసక్తి చూపించారు. ఆ సినిమా తెలుగులో రీమేక్ చేయాలని అనుకున్నారు. రీమేక్ రైట్స్ కూడా కొన్నారు. కానీ సినిమా మాత్రం ఇప్పటివరకు మొదలు పెట్టలేదు. ఇంతకీ తెలుగులో ఆవేశం స్టార్ ఎవరన్నది కూడా ఇంకా క్లారిటీ రాలేదు. ఫహద్ ఫాజిల్ మాత్రం ఇక మీదట ఎలాంటి మొహమాటాలకు పోకుండా తనకు నచ్చిన సినిమాలనే చేయాలని ఫిక్స్ అయ్యాడు. మలయాళంలో ఐతే తను సోలోగా దూసుకెళ్లే ఛాన్స్ ఉంది. ఐతే ఫహద్ ఇక మీదట కంటెంట్ ఉన్న సినిమాలే చేస్తా అని ఫిక్స్ అవ్వడం ఆయన ఫ్యాన్స్ ని ఖుషి చేస్తుంది. ఎందుకంటే తమ అభిమాన నటుడు బలమైన పాత్రల్లో మాదాలని వారు కోరుకుంటారు. సో ఫహద్ ఇక మీద తన ఇమేజ్ కి తగిన రోల్స్ లో మాత్రమే కనిపిస్తారని చెప్పొచ్చు.

# 'త్రిబాణధారి బార్బరిక్' ట్రైలర్

స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పణలో వానర సెల్యూలాయిడ్ బ్యానర్ మీద విజయ్ పాల్ రెడ్డి అడిదెల నిర్మించిన చిత్రం 'త్రిబాణధారి బార్బరిక్'. ఈ మూవీకి మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహించారు. పాన్ ఇండియన్ యాక్టర్ సత్య రాజ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన ఈ చిత్రంలో వశిష్ట ఎన్ సింహా, సత్యం రాజేష్, ఉదయభాను, క్రాంతి కిరణ్, సాంచీ రాయ్ వంటి వారు ప్రధాన పాత్రల్లో పోషించారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పాటలు, టీజర్ ఇలా అన్నీ అందరినీ ఆకట్టుకున్నాయి. ఆగస్ట్ 22న విడుదల కాబోతోన్న ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్‌ను కాసేపటి క్రితమే రిలీజ్ చేశారు.

'చూడు బార్బరికా.. ఈ యుద్ధం నీది.. ధర్మ ధ్వజం రెపరెపలాడాలంటే అధర్మం చేసే వారికి దండన లభించాలి'.. 'అనగనగా అందమైన తోట.. ఆ తోటలో తోటమాలి అందంగా పెంచుకుంటున్న ఓ గులాబి మొక్క.. నేను చెప్పిన ఆ కథలో తోటమాలి సామాన్యుడు అనుకుంటే పొరపాటే'.. అంటూ ట్రైలర్‌ను కట్ చేసిన తీరు, లవ్ స్టోరీ, తాత మనవరాలి ట్రాక్ ఇలా అన్నీ పర్ఫెక్ట్‌గా చూపించారు.

'పాలల్లో నీళ్లే కలుపుత.. విషం కలుప' అంటూ ఉదయభాను మీద పవర్ ఫుల్ సీన్లను చిత్రీకరించినట్టుగా కనిపిస్తోంది. మిస్సింగ్ కేసు, మర్డర్ కేసు చుట్టూ ఈ 'బార్బరిక్' కథ తిరుగుతున్నట్టుగా అనిపిస్తోంది. ఇక విజువల్స్, మ్యూజిక్, ఆర్ఆర్ ఇలా అన్నీ కూడా అద్భుతంగా ఉన్నాయని అర్థం అవుతోంది. ఈ చిత్రం టెక్నికల్‌గా హై స్టాండర్డ్స్‌లో ఉందని ట్రైలర్ చూస్తేనే తెలుస్తోంది. ఇక ఇందులో సత్య రాజ్‌ని చూస్తుంటే ఓ యోధుడిలా, ఓ సాధారణ వ్యక్తిలా కనిపిస్తున్నారు. ఇక మోహన్ శ్రీ వత్స తన మేకింగ్‌తో అందరినీ ఆశ్చర్యపరిచారు. ఓ పురాణ కథకి, ప్రస్తుతం జరుగుతున్న సామాజిక సమస్యల్ని లింక్ చేస్తూ కథను అద్భుతంగా తెరకెక్కించినట్టుగా అనిపిస్తోంది.



# చిత్రపురిలో 300 కోట్ల స్కాం



అధ్యక్షుడు వల్లభనేని అనిల్‌ను అరెస్ట్ చేయాలంటూ ఎఫ్‌డిసి వద్ద సినీ కార్మికుల మహాధర్నా చిత్రపురి హౌసింగ్ సొసైటీలో సుమారు 300 కోట్ల రూపాయల మేర భారీ కుంభకోణం జరిగిందని, సొసైటీ అధ్యక్షుడు వల్లభనేని అనిల్ కుమార్ ఆధ్వర్యంలో అవినీతి పెరిగిపోతోందని ఆరో పిస్తూ పలువురు సినీ కార్మికులు, నాయకులు ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొ రేషన్ ఎఫ్‌డిసి కార్యాలయం ముందు బుధవారం మహాధర్నా చేపట్టారు. నిజమైన సినిమా కార్మికులకు ఇళ్లు దక్కకుండా అన్యాయం చేస్తున్నారని, ప్లాట్లను బ్లాక్ మార్కెట్‌లో కోట్లకు అమ్ముకుంటున్నారని ఆరోపిస్తూ, వల్లభనేని అనిల్ కుమార్‌ను తక్షణమే అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చిత్రపురి పోరాట సమితి, సీబీటీయూ నాయకులు మాట్లాడుతూ, కార్మికుల కోసం కేటాయించిన స్థలంలో వారిని మోసం చేసే కుట్ర జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. "చిత్రపురిలో మిగిలిన 2.5 ఎకరాలలో, కార్మికులు అడుగుతున్న సింగిల్, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కాదని, 1200 నుండి 4400 చదరపు అడుగుల విస్తీర్ణంలో భారీ నిర్మాణాలు చేపట్టి, వాటిని బయటి వ్యక్తులకు అమ్ముకోవడానికి కమిటీ ప్లాన్ చేసింది. ఇందుకు హెచ్‌ఎమ్‌డిఏ, సీఎమ్ఓ కార్యాలయ అధికా రులతో కుమ్మక్కై అక్రమాలకు పాల్పడుతున్నారు," అని వారు ఆరోపించారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044